


www.voodayam.com Estd.1999

# వుదయం




గుంటూరు | సోమవారం, డిసెంబర్ 8, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 288 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal www.voodayam.com Follow us on Social Media : /voodayam

# ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్

- మాకు అండగా నిలిచిన అందరిని గుండెల్లో పెట్టుకుంటాం
- స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆంధ్రప్రదేశ్
- కూటమి ప్రభుత్వం మరో పదిహేనేళ్లు అధికారంలో ఉంటుంది
- డాలస్‌లో మంత్రి లోకేశ్





**వుదయం, అమరావతి ప్రతినిధి**

తెలుగువాళ్లు దశాబ్దాల క్రితమే అమెరికాకు వచ్చారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. డాలస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "అమెరికాలో తెలుగువాళ్లు సత్తా చాటారు. మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం. కష్టకాలంలో మీరంతా మా కుటుంబానికి అండగా నిలిచారు. స్పీడ్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు వై నాట్ 175 అన్నారు.. ప్రజలు మాత్రం వై నాట్ 11 అన్నారు. ప్రవాసాంధ్రులకు ఏ కష్టం వచ్చినా ఏపీఎన్ఆర్టీ అండగా ఉంటుంది.

విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు లేకుండా ఎన్డీయే కూటమి మరో 15 ఏళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చంద్రబాబుని 53 రోజులు పాటు అక్రమంగా జైలులో ఉంచినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో అందరికీ తెలుసు. అందుకే సిద్ధం సిద్ధం అని బయలుదేరిన పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయింది. రాబోయే రోజుల్లో రికార్డులు కూడా తిరగరాస్తాం. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉంటే.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. రాష్ట్రంలో మరో పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం" అని లోకేశ్ అన్నారు.

# మా పెళ్లి రద్దయింది..

- వేర్వేరుగా ప్రకటించిన స్మృతి, పలాశ్
- ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వెల్లడించిన భారత స్టార్ మహిళా క్రికెటర్

**వుదయం, స్పోర్ట్స్ బ్యూరో :**



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వివాహంపై కీలక ప్రకటన చేశారు. తన పెళ్లి రద్దయినట్లు ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో నవంబర్ 23న జరగాల్సిన పెళ్లి.. అనుకోని కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే పెళ్లి పూర్తిగా రద్దయినట్లు ఇప్పుడు ఆమె తెలిపారు. మరోవైపు ఆమెను వివాహం చేసుకోవాలనుకున్న పలాశ్ మచ్చల్ కూడా పెళ్లి రద్దు గురించి ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. కాగా ఎంగేజ్‌మెంట్, పెళ్లికి సంబంధించిన వీడియోలు స్మృతి తన సోషల్ మీడియా ఖాతాల్లోంచి తొలగించడంతో పెళ్లి రద్దు అనే వార్తలకు బలం చేకూరింది. స్మృతి స్నేహితురాళ్లు శ్రేయాంక, జెమీమా కూడా వేడుకలకు సంబంధించి వీడియోలు తొలగించారు. తాజాగా చాలా రోజులుగా జరుగుతోన్న ప్రచారంపై స్మృతి స్పందించింది.



# సింహాద్రి అప్పన్న సేవలో విరాట్

- యంగ్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్ కూడా
- కోహ్లీకి ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు
- కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని ప్రత్యేక పూజలు
- దర్శనానంతరం వారికి అర్చకులు వేదాశీర్వచనం

**వుదయం, విశాఖ :**

సింహాద్రి వరాహ లక్ష్మీనరసింహ స్వామిని టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ దర్శించుకున్నారు. ఆయనతో పాటు యంగ్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఉన్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు కోహ్లీకి, సుందర్ కు స్వాగతం పలికారు. వారికి అప్పన్న స్వామిని దర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. విరాట్ కోహ్లీ ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశాడు. గర్భగుడిలోని అప్పన్న స్వామిని దర్శించుకొని పూజలో పాల్గొన్నాడు. దర్శనానంతరం వారికి అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలను విరాట్, సుందర్‌లకు అధికారులు అందజేశారు. ఇక భారత క్రికెటర్ల కోహ్లీ, వాషింగ్టన్ సుందర్ రాకతో అప్పన్న ఆలయంలో కాసేపు సందడి నెలకొంది. క్యూలైన్లలో ఉన్న భక్తులు కోహ్లీని చూసి.. తెగ సంబరపడ్డారు. కొందరు దూరం నుంచి సెల్ఫీలు సైతం తీసుకున్నారు.




# అన్ని క్రీడలు ప్రోత్సహించేలా శాప్, ఏసీఏ కృషి

విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు చిన్ని

- విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని
- 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్ ఆవిష్కరణ

**వుదయం, అమరావతి ప్రతినిధి**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరపున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్‌తోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి ఆవిష్కరించారు.

అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్ మరెన్నో జరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో నలుమూలల క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. ఏసీఏ తరపున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. బ్యాడ్మింటన్ అంటే తెలుగు వారు అనే గుర్తింపు రావటానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగుతుందని శాప్ చైర్మన్ రవినాయుడు వివరించారు.

# పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ టైఫస్ కేసులు

- విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు
- అప్రమత్తమైన డాక్టర్లు.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

ఈ కీటకంతో జాగ్రత్తగా ఉండాల్సిందే..

**వుదయం, అమరావతి ప్రతినిధి**

మూడేళ్ల కిందట ఢిల్లీ, తమిళనాడును షేక్ చేసిన స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఏపీని వణికిస్తోంది. ఇప్పటికే.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసులు బయటపడ్డాయి. విశాఖలో రెండు నెలల్లో 43 పాజిటివ్ కేసులు రికార్డ్ అయ్యాయి. దీనికి సంబంధించి విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో..కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలో కొత్త కేసులు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాదు.. మరణాలు సంభవిస్తుండటం తెగ టెన్షన్ పెడుతోంది.

మొన్ననే పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్‌తో ఇంటర్ విద్యార్థిని జ్యోతి మరణించగా... లేటెస్ట్‌గా మరొకరు మృతిచెందారు. గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైఫస్ చికిత్స పొందుతూ ధనమ్మ అనే వృద్ధురాలు మరణించింది. తీవ్ర జ్వరం, విరేచనాలతో గత నెల 18న ఆస్పత్రిలో చేరిన ధనమ్మకు అప్పట్నుంచి చికిత్స అందిస్తూనే ఉన్నారు. ఆమె ప్రాణాలు నిలబెట్టేందుకు డాక్టర్లు ఎంతో ప్రయత్నించారు. చివరకు ఆ ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. విజయనగరంలోనూ మూడు రోజుల క్రితం మరో మహిళ ప్రాణాలు కోల్పోయింది.

ఇక లేటెస్ట్‌గా కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలో రెండు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. అనారోగ్యంతో ఇందిరా కాలనీకి చెందిన అమరేశ్వరి ఆస్పత్రిలో చేరింది. ఇటు పామర్రులోని కోరముక్కువారిపాలెంకు చెందిన మానస అనే మరో మహిళ కూడా జ్వరంతో బాధపడుతోంది. గుడ్లవల్లేరులో రక్త పరీక్షలు చేయగా స్క్రబ్ టైఫస్ అని నిర్ధారించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అలాగే ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ అని తేలింది. దీంతో జిల్లాలో మొత్తం బాధితుల సంఖ్య నాలుగు అయ్యింది. ఫలితంగా డాక్టర్లు అప్రమత్తం అయ్యారు. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఎలా ఉంటాయంటే..**

ఇప్పటికే దోమలు తెగ కుట్టేస్తున్నాయ్. సందట్లో సడేమియాల్లా ఇలాంటి స్క్రబ్ వైరస్‌లు వచ్చేస్తున్నాయ్. సో.. మరో రెండు మూడు నెలలు జాగ్రత్తగా ఉండాల్సిందే.

నల్లిని పోలిన కీటకం కుట్టడంతో స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకుతందని డాక్టర్లు పేర్కొంటున్నారు. కుట్టిన చోట దద్దుర్లు, నల్లటి మచ్చలు ఏర్పడం, జ్వరం, వాంతులు,తల, ఒంటి నొప్పులు, పొడి దగ్గు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది..

మరీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల ప్రజలు ఈ కీటకాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కీటకం చిన్నదే కావచ్చు.. కానీ దాని ప్రభావం ఒక్కోసారి ప్రాణాలమీదికి తెస్తుంది. అలాగని జ్వరం రాగానే అదేనేమో అని భయపడాల్సిన పన్లేదు. అదే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగానూ ఉండొద్దు. ఎందుకంటే ఇది ఫీవర్ సీజన్. బీఅలర్ట్.





# ఫార్మా, ఐటీకి హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- పవర్ హౌస్‌గా రాయలసీమ అభివృద్ధి
- బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- 11 న ధర్మవరంలో వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమం
- కార్యక్రమాల వార్ రూమ్ ప్రారంభం

**వుదయం, విజయవాడ :**

ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో పీవీఎన్ మాధవ్ మాట్లాడారు. వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయి ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయి ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయి అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# హిందూ మతంపై కుట్రలు సహించేది లేదు

- మతం మార్చాలని ప్రయత్నిస్తే.. బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దాం
- హిందువులలోని అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలి

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

**వుదయం, అమరావతి ప్రతినిధి**

డబ్బులిచ్చి హిందువుల్ని వేరే మతంలోకి లాగుతున్నారనే మాటను ప్రస్తావిస్తూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్‌లో ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హిందూ మతంపై జరిగే కుట్రలు సహించేది లేదన్న ఆయన.. డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దామని పిలుపునిచ్చారు. గత రెండు దశాబ్దాలుAగా జరిగిన మతమార్పిడులపై కమిటీ వేసి ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేశం కోసం ధర్మం కోసం హిందువులలో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని, అదే భారతదేశానికి రక్ష... శ్రీరామ రక్ష అంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. గతానికి భిన్నంగా చేసిన ఈ పోస్టే ఇప్పుడు చాలా ఇంట్రస్టింగ్‌గా మారింది. ఆయన ప్రస్తావించిన అంశాలు కూడా చర్చనీయాంశంగా ఉన్నాయి.

కాగా దాదాపు ఏడాదిగా విజయసాయిరెడ్డి వైసీపీకి దూరంగా ఉంటున్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని, వ్యవసాయం చేసుకుంటానని తెలిపారు. పాలిటిక్స్‌కి గుడ్‌బై చెప్పినా.. తాజా రాజకీయ అంశాలపై తనదైన శైలిలో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే ఇప్పుడు మత మార్పిడులకు ఆయన వ్యతిరేకంగా గళమెత్తడం ఆ స క్తిక ర ంగా మారింది. దీంతో ఇదిప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.



అయితే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం గతంలో జరగ్గా.. ఆయన ఖండించారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో ఆయనకు స్నేహ సంబంధాలు ఉండటంతో జనసేనలో చేరతారనే ఊహాగానాలు కూడా వినిపించాయి. కానీ విజయసాయిరెడ్డి తాజా ట్వీట్‌తో ఆయన పొలిటికల్ రీఎంట్రీపై మళ్లీ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదైనా జాతీయ పార్టీలో విజయసాయిరెడ్డి చేరుతారా? ఆ ఉద్దేశంతోనే ఈ ట్వీట్ చేసి ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి విజయసాయిరెడ్డి ట్వీట్ రాజకీయ వర్గాల్లో ఎలాంటి దుమారం రేపుతుంది అనేది చూడాలి.

# 650 ఫ్లైట్స్ రద్దు..

- డిసెంబర్ 10 నాటికి పరిస్థితులు అదుపులోకి వస్తాయి
- ప్రయాణికులకు టికెట్ డబ్బులు తిరిగి ఇచ్చేందుకే తొలి ప్రాధాన్యత
- ఇండిగో కీలక ప్రకటన




**న్యూఢిల్లీ :** ఇండిగో 650 ఫ్లైట్‌లను రద్దు చేసినట్టు ఆదివారం ఆ సంస్థ ప్రకటించింది. దీంతో, విమానాశ్రయాల్లో అనేక మంది పడిగాపులు పడుతున్నారు. గత ఐదు రోజులుగా ఇండిగో విమానాలు రద్దవుతున్న విషయం తెలిసిందే. ఇక ఆదివారాలు సాధారణంగా సంస్థ సగటున 2,300 విమానలను నడుపుతుంది. అయితే, నేడు మాత్రం 1,650 విమాన సర్వీసులు నడుపుతామని తెలిపింది. డిసెంబర్ 10 నాటికి పరిస్థితులు అదుపులోకి వస్తాయని కూడా పేర్కొంది. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై విమానాశ్రయాల్లో ఇండిగో ఫ్లైట్‌లు ఎక్కువగా రద్దయ్యాయి

ఇదిలా ఉంటే, ప్రయాణికులకు టిక్కెట్ డబ్బుల రీఫండ్‌పై కూడా సంస్థ కీలక ప్రకటన చేసింది. డబ్బులు తిరిగి ఇచ్చేందుకే తమ తొలి ప్రాధాన్యత అని పేర్కొంది. ఇక సమస్య పరిష్కారం కోసం సంస్థ సీఈఓ, బోర్డు సభ్యులతో ఓ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూపును కూడా ఏర్పాటు చేసింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ, సంక్షోభ నివారణపై ఈ గ్రూప్ దృష్టిపెట్టనుంది. ఇక ప్రయాణికులకు ఆదివారం సాయంత్రం 8 గంటల లోపు రిఫండ్‌లను జారీ చేయాలని డీజీసీఏ శనివారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. విమానాల రద్దుతో సతమతమవుతున్న ప్రయాణికుల సహాయార్థం ఇప్పటికే భారత రైల్వే ప్రత్యేక రైళ్లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే అదనపు రైళ్లను ప్రవేశపెట్టింది. దిబ్రూగఢ్-న్యూఢిల్లీ, గువాహటి-హౌరా మధ్య సోమవారం ఈ రైలు సర్వీసులు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. వీటికి తోడుగా ఇప్పటికే అందుబాటులో ఉన్న 18 రైళ్లకు 20 అదనపు కోచ్‌లను జోడించామని తెలిపింది.



# ఉదయం సంపాదకీయం


## వెనుజువెలా ధ్వంసమే

♦ **అమెరికా ధ్యేయం**




వెనుకబడిన, బలహీనమైన చిన్న దేశాలను, ఆ దేశాల ప్రభుత్వాలను ఆయుధ బలంతో తన చెప్పుచేతుల్లో పెట్టుకోవడం, తన మాటవినని ప్రభుత్వాలు కూలిపోయేలా చేయడం, అది సాధ్యంకాకపోతే దురాక్రమణ, యుద్ధం ద్వారా తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, తద్వారా ఆ దేశాల సహజ వనరులను తరలించుకు పోవడం అమెరికా సామ్రాజ్యవాదం అవలంబిస్తున్న విధానంగా ఉంది. నేడు వెనిజువెలాపై దాని యుద్ధ సన్నాహాలు ఆ విధానంలో భాగమే. దక్షిణ అమెరికా దేశమైన వెనిజువెలాపై దాడి చేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కరేబియన్ దీవులకు 8 వార్ షిప్‌లతో పాటు అతిపెద్ద విమాన వాహక నౌకను, క్షిపణులు మొదలైన ఆయుధ సామాగ్రితోపాటు 10 వేలమంది సైనికులతో కరేబియన్ సముద్రంలోకి ట్రంప్ పంపాడు. వీరిలో 22వ మెరైన్ యూనిట్ కమాండోలు 2,200 మంది ఉన్నారు. ఇది ఇలా ఉండగా 2920 25న వెనిజువెలా నుంచి పోతున్న పడవలపై అమెరికా దాడి చేసి 11మంది ప్రాణాలు తీసింది. ఈ దాడికి కారణం పడవల్లో వెనిజువెలా మారకద్రవ్యాల రవాణా చేస్తున్నదని సాకులు చెబుతున్నది. మారకద్రవ్యాలకు నిలయంగా ఉన్న వెనిజువెలా అమెరికా వినాశనానికి కంకణం కట్టుకున్నదని, అందుకే దానిపై దాడి చేస్తామని ట్రంప్ ప్రభుత్వం ప్రచారం చేస్తూ, దాని దోపిడీ విధానాలను, యుద్ధోన్మాదాన్ని మరుగుపరుస్తున్నది. వెనిజువెలా దేశంపై అమెరికా వ్యతిరేకత చాలా కాలంగా కొనసాగుతున్నది. ఆ దేశ భూగర్భంలో చమురు, సహజ వాయువు నిక్షేపాలు, వజ్రాలు, బంగారం మొదలైనవి అపారంగా ఉన్నాయి. తన బహుళజాతి సంస్థల ద్వారా వాటిని తరలించుకుపోతున్న అమెరికాకు 1999 లో తొలిసారి ఆటంకం ఎదురైంది. 1999లో హ్యూగో చావేజ్ వెనిజువెలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాడు. ఒక సంవత్సరం తర్వాత తనను సోషలిస్టు గాను, సామ్రాజ్యవాద వ్యతిరేకిగా ఆయన ప్రకటించుకున్నాడు. అమెరికా దోపిడీకి అడ్డుకట్ట వేశాడు. ప్రభుత్వ సంస్థలను జాతీయం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న పెట్టుబడిదారీ అనుకూల ముఠా చావేజ్ పై తిరుగుబాటు ప్రయత్నాన్ని ఆనాటి జార్జిబుష్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని వెనిజువెలా పేర్కొంది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. బొలీవియా దేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక సమూహాలకు ఒక అమెరికా రాయబారి సహకరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆ దేశానికి మద్దతుగా 2008లో వెనిజువెలా అమెరికా రాయబారిని దేశం నుంచి బహిష్కరించింది. దీని ద్వారా అమెరికా చర్యలను వెనిజువెలా వ్యతిరేకించింది. చావేజ్ మరణం తర్వాత 2013 ఏప్రిల్ లో జరిగిన ప్రత్యేక ఎన్నికల్లో నికోలస్ మదురో విజయం సాధించి వెనిజువెలా అధ్యక్షుడు అయ్యాడు. 2024లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి మూడవ సారి అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు.ఈయన పాలనలో ప్రభుత్వరంగ సంస్థలు, పెట్రోలియం పరిశ్రమల వంటివి ప్రభుత్వ నిర్వహణలో కొనసాగుతున్నాయి. ఇది అమెరికాకు కోపం తెప్పించింది. 2014లో దేశంలో హింసను ప్రోత్సహించిన ముగ్గురు అమెరికా దౌత్యవేత్తలను దేశం నుంచి మదురో ప్రభుత్వం బహిష్కరించింది. 2019లో వెనిజువెలా సంక్షోభ సమయంలో మదురో ప్రభుత్వ వ్యతిరేకి అయిన జువాన్ గైడోనూ తాత్కాలిక అధ్యక్షుడిగా గుర్తిస్తున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత నికోలస్ మదురో ప్రభుత్వం అమెరికాతో సంబంధాలు తెచ్చుకున్నట్లు ప్రకటించింది. 2023లో ప్రతిపక్ష జాతీయ అసెంబ్లీ గైడ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించరాదని ఓటు వేయడంతో ఆ వాదన వెడల అమెరికా మౌనం వహించింది. అమెరికా తమ చమురు నిల్వలను లక్ష్యంగా చేసుకుంటున్నదని వెనిజువెలా వెల్లడించడంతో అమెరికాకు చెందిన డెలా వేర్ న్యాయమూర్తి అప్పులు తీర్చడానికి చమురు అమ్మకం గురించి వెనిజువెలాను ఆదేశించాడు. బిలియన్ల డాలర్ల అప్పు తీర్చడానికి మోసపూరితంగా చమురు కంపెనీ సిట్గోను విక్రయించడానికి అధికారం ఇస్తూ అమెరికా కోర్టు నిర్ణయాన్ని వెనిజువెలా ఉపాధ్యక్షుడు, ఆ దేశ పెట్రోలియం మంత్రి డెల్సీ రోడ్రిగ్జ్ ఖండించి ఆ తీర్పును తిరస్కరించాడు. ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ అయిన వెనిజువెలా పెట్రోలియోస్ డి వెనిజులా (పిడియుఎస్‌వి) హ్యూస్టన్‌కు చెందిన అనుబంధ సంస్థ అయిన సిట్గో, రుణదాతలకు 20 బిలియన్ల అమెరికా డాలర్లకు పైగా బాకీ ఉందనే ప్రచారం జరుగుతున్నది. ఇంతకు ముందు ఇది లాభదాయకంగా ఉన్న చమురు పరిశ్రమ. దీన్ని లక్ష్యంగా చేసుకున్న అమెరికా పెట్టిన అనేక ఆంక్షల వల్ల సంక్షోభంలో ఉండి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. కంపెనీల రుణదారుల్లో కెనడియన్ సంస్థ క్రిస్టలిక్స్ కూడా ఉంది. బంగారం, వజ్రాలు, ఇనుము, ఇతర ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న క్రిస్టినాస్ గనిని 2008లో స్వాధీనం చేసుకుని జాతీయం చేసినందుకు 2019లో వెనిజువెలా ప్రభుత్వం క్రిస్టలెక్స్‌కు 1.2 బిలియన్లు బాకీ ఉందని మరొక అమెరికా కోర్టు పేర్కొంది. సార్వభౌమాధికారం గల ఒక స్వతంత్ర దేశం ఆ దేశానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు, ఆ దేశ ప్రభుత్వం తీసుకునే హక్కు ఉంటుంది. వెనిజువెలా అలాంటి దేశం కాబట్టి పరిశ్రమలను, ఖనిజాల గనులను జాతీయం చేసింది. ఆ దేశ నిర్ణయాలపై అమెరికా కోర్టులు తీర్పులు ఎలా ఇస్తాయి. తీర్పు ఇచ్చే అధికారం కూడా వెనిజువెలా కోర్టులకే ఉంటుంది. అమెరికా ప్రపంచ పోలీసు పాత్ర పోషిస్తూ లేని అధికారాలను తీసుకుంటున్నది. 2023 నాటికి 303 బిలియన్ బ్యారెల్లుగా అంచనాతో ప్రపంచం లోనే అత్యధిక చమురు నిల్వలను వెనిజువెలా కలిగి ఉంది. అయినా ఆ దేశం 2023లో కేవలం 4.05 బిలియన్ల ముడిచమురును మాత్రమే ఎగుమతి చేసింది. ఇది ఇతర చమురు ఉత్పత్తి దేశాల ఎగుమతి కన్నా చాలా తక్కువ. ఇంతకు ముందు ట్రంప్ ప్రభుత్వ పాలనలో ఇతర దేశాలు వెనిజువెలా నుంచి చమురు కొనవద్దని చేసిన హెచ్చరికలే అందుకు కారణంగా ఉంది. ఈ విధంగా వెనిజువెలా దేశాన్ని సైనికంగా బెదిరించడమే కాకుండా దాని ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు అమెరికా చేసింది. వెనిజువెలాపై యుద్ధానికి సిద్ధమై ఆ దేశ గగన స్థలాన్ని మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో దేశం విడిచిపెట్టిపోవాలని, అతని మంత్రి వర్గ ముఖ్య సహచరులను కాపాడుకోమని ట్రంప్ బెదిరించినట్లు హెరాల్ అనే అంతర్జాతీయ పత్రిక పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం ప్రకటనను వెనిజువెలా తీవ్రంగా ఖండించింది. ఇది ఏకపక్ష చర్యను చూపిస్తోందని పేర్కొంది. డ్రగ్ మాఫియాపై పోరాటం పేరుతో అమెరికా హద్దులు దాటుతోందని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించేలా ఉందని మండిపడింది. వెనిజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేయడమే లక్ష్యంగా ట్రంప్ చర్యలు ఉన్నాయని పేర్కొంది. సార్వభౌమాధికారం గల ఒక దేశ గగన స్థలాన్ని మరొక దేశం మూసివేస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ ఒడంబడికలకు విరుద్ధమైనది. అమెరికా ఎప్పుడు అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించకుండా ఉల్లంగిస్తూనే ఉంది. వాస్తవంలేని సాకులతో ఇరాక్ దాడి చేసింది. కొద్ది నెలల క్రితం ఇరాన్‌పై దాడి చేసింది. ఒక స్వతంత్ర దేశమైన వెనిజులా అధ్యక్షుణ్ణి పట్టి అప్పగించమని అమెరికా కోరడం, నికోలస్ మదురో సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ల డాలర్లు (430 కోట్ల రూపాయలు) బహుమతి ప్రకటించడం దాని హంతక మనస్తత్వానికి నిదర్శనం. ఇలాంటి బెదిరింపుల ద్వారా వెనుకబడిన దేశాలన్నీ తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలన్నదే అమెరికా విధానం. వెనిజువెలాపై సైనిక చర్యను 70% మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారని సిబిఎస్ సర్వే వెల్లడించింది. సైనిక జోక్యాలతో ఇప్పటికే అమెరికా ఆర్థిక వ్యవస్థ గుల్ల అయ్యిందని, వెనిజువెలాపై సైనిక జోక్యం చేసుకోవద్దని అమెరికన్లు కోరుతున్నారు. వెనిజువెలాపై అమెరికా ఆంక్షలను, దాడి చేసే ప్రయత్నాలను తక్షణమే విడనాడాలని, ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోరాదని, వెనుకబడిన దేశాలను బెదిరించే విధానాలను మానుకోవాలని ప్రపంచ ప్రజలు అమెరికాకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

# విద్యతోనే తెలంగాణ భవిష్యత్!




తెలంగాణలో విద్యారంగం రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే అతిపెద్ద సామాజిక బలం. కానీ దశాబ్దం గడిచినా, విద్యారంగం ఇంకా బలోపేత దశకు చేరకపోవడం ఆందోళన కలిగించే విషయం. ప్రపంచం విద్యలో పెట్టుబడిని భవిష్యత్తుపై పెట్టుబడిగా చూస్తుంటే, మనం మాత్రం దానిని ఖర్చుగా భావించడం తీవ్రమైన వ్యూహపరమైన తప్పిదం..బడ్జెట్ కేటాయింపుల లోటు, ఖాళీ పోస్టుల భర్తీ ఆలస్యం, మౌలిక వసతుల దుర్వస్థితి, ఉపాధ్యాయుల ఆర్థిక ఒత్తిడి. ఇవన్నీ రాష్ట్ర అభివృద్ధి పునాదులను బలహీనపరుస్తున్నాయి. విద్యారంగం మీద రాష్ట్రంలో 3.3 నుండి 3.5 లక్షల కుటుంబాలు నేరుగా జీవనాధారాన్ని పొందుతున్నాయి. ఇంత పెద్దదైన, సమాజ నిర్మాణానికి వెన్నెముకలాంటిది అయిన విద్యారంగాన్ని బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం భారంగా భావించకుండా, రాష్ట్ర భవిష్యత్తును రక్షించడానికి చేయవలసిన బాధ్యతగా భావించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటింది. ఈ కాలంలో ప్రభుత్వాలు మారాయి, విధానాలు మారాయి, అభివృద్ధి లక్ష్యాలు ముందుకు సాగుతున్నాయి. అయితే, ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే అత్యంత కీలక రంగం అయిన విద్య మాత్రం ఇంకా బలోపేతం దశకు చేరలేదు. ఇంకా బలపర్చాల్సిన అవసరాన్ని గట్టిగా సూచిస్తోంది. జ్ఞానం, విజ్ఞానం, నైపుణ్యం.. ఇవి సమాజ పురోగతికి ప్రధాన ఆస్తులు.. ఇవి బలపడాలంటే విద్యారంగం బలంగా, స్థిరంగా ఉండాలి. కానీ ప్రస్తుతం తెలంగాణలో విద్యారంగం అనేక స్థాయిలలో సవాళ్లు ఎదుర్కొంటోంది. విద్య అనేది కేవలం పాఠశాలలు, గురువులు, తరగతి గదులు, పుస్తకాలు, పరీక్షలు మాత్రమే కాదు. ఇది ఒక రాష్ట్ర ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు పునాది. జ్ఞానం ఉన్న సమాజం అభివృద్ధి చెందుతుంది, జ్ఞానం లేని సమాజం వెనుకబడిపోతుందనే సత్యాన్ని ప్రపంచంలోని అన్ని అభివృద్ధి చెందిన దేశాలు గుర్తించి విద్యారంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతూ ఉపాధ్యాయ వృత్తిని అత్యున్నత స్థానంలో ఉంచుతున్నాయి. అయితే మన రాష్ట్రంలో విద్యకు ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఇప్పటికీ పూర్తిగా ప్రతిఫలించలేదనే చెప్పాలి. యునెస్కో, జాతీయ విద్యా విధానం ప్రకారం ఏ రాష్ట్రం అయినా తమ మొత్తం బడ్జెట్‌లో కనీసం 18 నుంచి 20 శాతం విద్యారంగానికి కేటాయించాలి. కానీ తెలంగాణలో ప్రస్తుతం విద్యారంగానికి కేటాయిస్తున్న మొత్తం బడ్జెట్ కేవలం 6 నుంచి 7 శాతం మాత్రమే ఉండటం తీవ్రమైన ఆందోళనకర విషయం. 202425 రాష్ట్ర మొత్తం బడ్జెట్ ?2.65 లక్షల కోట్లు కాగా, విద్యారంగానికి కనీసం ?53,000 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం సుమారు ?21,000 కోట్లకు లోపే కేటాయిస్తున్నారు. అంటే సంవత్సరానికి విద్యారంగంలో సుమారు? 30,000 కోట్ల వరకు భారీ లోటు కొనసాగుతోంది. ఈ లోటు.. బోధన నాణ్యత, పాఠశాల మౌలిక సదు పాయాలు, ఆధునిక సాంకేతిక విద్య, గ్రామీణ ప్రాంతాల్లో విద్య అవకాశాలపై నేరుగా దుష్ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఉపాధ్యాయుల జీతభత్యాల విషయంలో కూడా తీవ్రమైన లోటు ఉంది. విద్యా బడ్జెట్‌లో కనీసం 60 నుంచి 70 శాతం ఉపాధ్యాయుల జీతాలు, పెన్షన్‌లు, ఇతర అల వెన్సులకు కేటాయించాలి. అంత ప్రామాణికంగా లెక్కిస్తే ఉపాధ్యాయుల జీతభత్యాల బడ్జెట్ సుమారు ?30,000 కోట్లు ఉండాలి. కానీ ప్రస్తుతం ?14,000 కోట్లకు లోపే కేటాయిస్తున్నారు. అంటే సంవత్సరానికి ?16,000 కోట్లకు సమానమైన లోటు వుంది. ఈ లోటు కారణంగా ఉపాధ్యాయులు ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల నియామకం ఆలస్యంగా చేపట్టడం, పదోన్నతులు ఆలస్యమౌతుండటం, ఒకే గురువు ఎన్నో తరగ తులు చూసే పరిస్థితి, యువత ఉపాధ్యాయ వృత్తిని దూరంగా చూడటం లాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. విద్యలో పెట్టుబడి తగ్గిపోతే రాష్ట్ర భవిష్యత్తుపై నేరుగా దెబ్బ. ఒక రూపాయి విద్యలో పెట్టుబడి పెడితే పది రూపాయల ఆర్థిక లాభం వస్తుందని ప్రపంచ బ్యాంకు సూచిస్తోంది. అంటే విద్యపై ఖర్చు ఖర్చు కాదు.. రాష్ట్ర అభివృద్ధిపై పెట్టుబడి. ప్రభుత్వ స్కూళ్ల నాణ్యత పడిపోతే, ప్రభుత్వ విద్య బలహీనపడితే, ఎక్కువగా ప్రభావం పేద, గ్రామీణ, వెనుకబడిన వర్గాల పిల్లలపైనే పడుతుంది. ఇది కేవలం విద్యారంగ సమస్య కాదు. ఇది సమాజ సమానత్వం, సమాజ న్యాయం, భవిష్యత్తు అవకాశాలపై పెద్ద ప్రమాదం. అందువల్ల తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేయడా నికి ప్రభుత్వం అత్యవసరంగా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం కేటాయించాలి. ఉపాధ్యాయుల జీత భత్యాల బడ్జెట్‌ను ?30,000 కోట్లకు పెంచాలి. రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పాఠశాలల మౌలిక వసతుల పున రుద్ధరణకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలి. విద్య బలపడితేనే తెలంగాణ బలపడుతుంది. భవిష్యత్ తరాన్ని జ్ఞానంతో తీర్చిదిద్దడం ప్రభుత్వ అత్యున్నత బాధ్యత. విద్యలో పెట్టుబడి పెట్టకపోవటం అంటే రాష్ట్ర భవిష్యత్తునే ప్రమాదంలో పెట్టడం. విద్య ఒక ఖర్చు కాదు. అది భవిష్యత్ తరాలకు చేసే పెట్టుబడి. గురువులను గౌరవించే రాష్ట్రం ఎదుగుతుంది. విద్యకు న్యాయం జరిగితేనే సమాజానికి న్యాయం జరుగుతుంది. అందుకే విద్యారంగం, ఉపాధ్యాయుల జీవనోపాధి, పాఠశాలలు బలపడటం.. ఇవి ఏ ప్రభుత్వానికైనా కర్తవ్యాలు, దానం కాదు.


## గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన వేళ



క్రీ.పూ. 623లో రాణి మాయాదేవిశుద్ధోదనుడు దంపతులకు నేపాల్‌లోని లుంబినీలో సిద్ధార్థ గౌతముడు జన్మించాడు బుద్ధుడు. లుంబినిలో బుద్ధుడి జననానికి రుజువుగా మాయా దేవి ఆలయం, దాని పరిసర తోటలు, నాటి అశోక స్తంభం నిలుస్తున్నాయి. బుద్ధుడి జన్మదినం విషయంలో చాంద్రసౌర/ బౌద్ధ క్యాలండర్ల ప్రకారం పలు వాదనలు, తేదీలు ఉన్నప్పటికీ బుద్ధ పూర్ణిమ రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. బుద్ధుడి జననంతో పాటు బుద్ధుడి జ్ఞానోదయం, మహాపరా నిర్మాణాలను కూడా ఈ రోజు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నాయి. బుద్ధుడి జన్మదినం తేదీలోనే ఆయన 80వ ఏట మహానిర్యాణం బీహార్‌లోకి ఖుషీనగర్‌లో జరిగినట్లు చరిత్ర చెబుతోంది. బుద్ధుడి జననం నేపాల్‌లోని లుంబినిలో జరిగిందని, నేటి బీహార్‌లోని బోధ్ గయలో బోధి వృక్షం కింద 08 డిసెంబర్ రోజు మోక్ష జ్ఞానోదయం జరిగిందని నమ్ముతారు. గౌతమ బుద్ధుడిని విష్ణు భగవానుడి 9వ అవతారంగా (8వ అవతారంగా బలరాముడు) కూడా నమ్ముతారు. 'బోధి' అనగా 'జ్ఞానోదయమైన వివేకవంతుడు' అని అర్థం. గౌతమ బుద్ధుడు తనను తాను ''తథాగతుడు''గా అభివర్ణించుకున్నాడు. అథాగతుడు అనగా ''అలా వెళ్లిన వాడు'', ''సత్యాన్ని కనుగొన్న వాడు'' లేదా ''పరిపూర్ణత పొందిన వాడు'' అని అర్థం. 'శఖ్యముని(రుషి)'గా కూడా బుద్ధుడిని పిలవడం జరుగుతున్నది. భగవాన్ గౌతమ బుద్ధుడికి లోకవీదు(జ్ఞాని), సుగటొ(సుభాషి), సమ్మ సంబుద్ధో(జ్ఞానోదయం అయిన వాడు), భగవతి(దీవెనలు పొందిన వాడు), అనుత్తరో పురుషదమ్మసారథి (మహా శిక్షకుడు), సత్తదేవమనుస్సనమ్(మానవ సురుల బోధకుడు), అరహమ్(అపార గౌరవమైనా వ్యక్తి), విజ్జకాకర్బనసంపనొ (సత్ప్రవర్తన/ఆదర్శ ప్రవర్తన కలిగిన వాడు) అను పలు నామాలు ఉన్నాయి. 'సిద్ధార్థుడు' అనగా ''లక్ష్య సాధకుడు'' అని అర్థం. వైశాఖ మాసంలో వచ్చే పవిత్ర బుద్ధ పౌర్ణమి, 08 డిసెంబర్ రోజు బోధి దినంగా ప్రపంచ మానవాళి భగవాన్ బుద్ధుడి బోధనలను మరోసారి గుర్తు చేస్తున్నది. బౌద్ధమతస్థుల్లో బుద్ధుడి జననం, జ్ఞానోదయం, మరణం అనే మూడు ముఖ్య అంశాలను ఒకే రోజు జరుపుకోవడం విశేషం. భగవాన్ గౌతమ బుద్ధుడు శాంతికి ప్రతిరూపం. పేదల పట్ల కరుణ, దయ కుమ్మరించే ఆపన్నహస్తం. ఎనిమిది చువ్వలతో కూడిన ధర్మచక్రం ఆధారంగా చక్కటి చూపు, చక్కటి మాట, ఉత్తమ వ్యక్తిత్వ ప్రవర్తన, జీవనోపాధి హక్కు, అవసర ప్రయత్నం, బుద్ధిపూర్వక సన్మార్గం, ఉత్తమ పరిష్కార గుణం, పరమాత్మమ సమాధి అను ఎనిమిది భగవాన్ బుద్ధుడి బోధనలు మానవాళికి అందించారు. సిద్ధార్థ గౌతముడిగా జన్మ ప్రారంభించిన ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్తగా ప్రపంచ శాంతి, అహింస, దయాగుణం, ప్రేమ, సత్యధర్మాలు లాంటి మానవీయ విలువలను బోధించి మానవాళికి దారినదీపంగా నిలిచారు. రాజవంశంలో పుట్టి విలాసాల మధ్య ఎదిగాడు సిద్ధార్థ గౌతముడు. తన జీవితంలోని 29వ ఏట ప్రపంచ మానవాళి కష్టనష్టాలను తెలుసుకోవడానికి, విలాసాలు/రాజ్యపాలన వదిలి బయటి ప్రపంచంలోకి అడుగిడినాడు. ఈ పర్యటనలో వృద్ధులు, రోగులు, శవాలను చూసి చలించి పోయారు. ఈ లోక సంచార యాత్ర చివరలో ఒక మానవతామూర్తి అయిన రుషి బోధనలు విని ప్రభావితం అయ్యారు. వీటన్నింటినీ జీర్ణించుకున్న సిద్ధార్థుడు తన రాజ విలాసాలను వదిలి సంచార సన్యాసిగా మారిపోయారు. వీటితో సంతృప్తి చెందక ఏండ్ల పాటు ధ్యానం చేసి జ్ఞానోదయం కోసం పరితపించి తుదకు కృతకృత్యులయ్యారు. తినడానికి అన్నం ఉన్నవాడు ధనవంతుడైతే ఆ తిండి గింజలను పండించే వాడు అత్యంత ధనగుణవంతుడు అని బోధించాడు గౌతముడు. ఇండియా, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మియాన్మార్ దేశాల్లో బోధి దినం ఒక పవిత్ర పండుగగా నిర్వహించుతుంటారు. ఈ రోజున బుద్ధుడి కేంద్రాల సందర్శనలు, ప్రత్యేక పూజలు, పూలు/దీపాలు/సుగంధ ద్రవ్యాలతో ప్రార్థనలు, ధ్యానయోగాలు, పేదలకు చేయూత ఇవ్వడం, పశుపక్షాదుల స్వేచ్ఛ పట్ల ప్రచారాలు నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. అజ్ఞాన అంధకారంలో మునిగి చీకటి బతుకులు బతుకుతున్న విశ్వ మానవాళిని జాగృతం చేయడానికి రాజభోగాలను త్యాగం చేసిన భగవాన్ గౌతమ బుద్ధుడి బోధనలను మన జీవిత సన్మార్గ ప్రయాణానికి వినియోగించుకుందాం, జ్ఞానోదయం పొందే ప్రయత్నాలు చేద్దాం.

## నిజాంపై బాంబు విసిరిన తెలంగాణ విప్లవ వీరుడు

**నారాయణరావు పవార్ వర్ధంతి**



ఆయన ఒక పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. ప్రాణాలను పణంగా పెట్టి, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ త్యాగధనుడు. రాచరికంలో బందీ అయిన తెలంగాణ ప్రజల స్వేచ్ఛాకాంక్షను ప్రపంచానికి చాటడానికి, నిజాం ప్రభువు హత్యకై ఆయనపై బాంబును విసిరిన సాహసవంతుడు. ఆయనే పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ నారాయణ పవార్. బాంబు గురి తప్పినా, ఆయన బందీ అయినా, ఆయన త్యాగ నిరతి, స్ఫూర్తిదాయకం అయింది. పవార్ బాంబు వేసిన సంఘటనను పార్లమెంట్‌లో భగత్‌సింగ్ చేసిన సాహసంతో నాటి ప్రజలు పోల్చుకునే వారు. అయితే ఆ సాహస వీరునికి ప్రాధాన్యత దక్కలేదు. తానే స్వయంగా నిరాహార దీక్ష చేస్తే గానీ రాజకీయ ఖైదిగా గుర్తించలేదు. నాటి తరానికి పవార్ ఆదర్శవంతుడే అయినా, చరిత్ర ఆయన కు తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగా, నాటి తరానికీ స్ఫూర్తి ప్రదాత అయిన పవార్ పేరు కూడా నేటి తరానికీ తెలియని దుస్థితి శోచనీయం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో మగ్గక తప్పలేదు. సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై బడి దోపిడి చేయడం, ఇండ్లు తగల బెట్టడం నానా అరాచకాలు సృష్టించగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు.1926 అక్టోబర్ 3న వరంగల్‌లో జన్మించిన నారాయణరావు పవార్. బాల్యం నుంచే స్వేచ్ఛ భావాలు కలిగి అణచివేత ఏ రూపంలో ఉన్నా సహించేవాడు కాదు. 8వ తరగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు. అప్పుడే నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నాడు. కొంత మంది యువకులతో కలిసి ''ఆర్య యువక్రాంతి దళ్'' ఏర్పాటు చేశాడు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుడుగా ఆర్థిక సహాయం చేశాడు. సమకాలీన రాజకీయాల పై నిరంతరం చర్చించేవారు. ''మారు వేశాలలతో వెళ్ళి హైదరాబాద్లో. జిన్నా ''రెచ్చగొట్టే ఉపన్యాసం విన్నాడు.తెమార్గ మధ్యలో షోలాపూర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కనబడ్డాడు. విషయం చెప్పారు. ఆరు వందల రూపాయ లిచ్చి జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు. బొంబాయి వెళ్లి రెండు బాంబులు, రెండు రివాల్వర్లను తీసుకున్నారు. బాంబులు ఫెయిల్ అయితే రివాల్వర్, అదీ ఫెయిల్ అయితే శత్రువుకు మాత్రం చిక్కకూడదు, పథకం ఎక్కడ పొక్క కూడదు. ఇది పథకం. హైదరాబాద్‌కు వచ్చిన పవార్ నిజాంను ఎందుకు చంపాలనుకున్నది వివరంగా ఒక ఉత్తరం రాసారు. పవార్, జగదీష్, గండయ్యలు దానిపై రక్తంతో సంతకం చేసి నారాయణ స్వామికి ఇచ్చారు. బాంబులు వేసిన తర్వాత విజయవాడకు వెళ్లి ఆ పత్రాన్ని పత్రికలకు, రేడియో సంబంధీకులకు, నారాయణ స్వామి ఇవ్వాలన్నది వారి పథకం. అనుకున్న విధంగావారు సంసిద్ద మైన క్రమంలో, 1947 డిసెంబర్ 4న సాయంత్రం సుమారు 4 గంటల సమయాన, కింగ్‌కోఠి రోడ్డు నుండి తల్లి సమాధి దగ్గరకు వెళ్లే సమయంలో నిజాం ఇంటి ముందే గండయ్య, జగదీష్‌తో కలిసి పవార్ మాటు వేశాడు. పవార్ అందరికంటే ముందు ఉన్నాడు. ఒకవేళ అతని చేతిలో తప్పించుకుంటే రెండోవాడు, అక్కడా తప్పితే మూడో వ్యక్తి పూర్తి చేయాలని రెడీ అయ్యారు. నిజాం కారు పవార్ దగ్గరకు రాంగనే కారుపై బాంబు విసిరాడు. అది గురి తప్పింది. కానీ ఆ బాంబు పేలుడుకు ఒక ఆడ మనిషి చనిపోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నిజాంపై రివాల్వర్‌తో కాల్చాలను కున్నాడు. ఈలోపే పోలీసులు పట్టుకున్నారు. బాంబు శబ్దం విన్న జగదీష్, గండయ్య పథకం విజయవంతమైందని అనుకొని వెళ్లిపోయారు. లేకుంటే నిజాంకు అదే ఆఖరి రోజు అయ్యేది. సైకిల్ ఆధారంగా గండయ్యను కూడా అరెస్టు చేశారు. ఐదు రోజులు నారాయణ పవార్‌ను పోలీసులు నానా చిత్ర హింసలు పెట్టారు. తన కేసును వాదించడానికి కోవడానికి వకీల్‌ను నియమించు కోక, స్వయంగా తానే తన వాదనలను వినిపించు కున్నాడు. ఎందుకు చంపాలను కున్నాడో విచారణలో వివరించాడు. చివరికి కోర్టు పవార్‌కు ఉరిశిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 18న అది అమలు కావాల్సి ఉండగా, ఒక్క రోజు ముందు సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత్ లో విలీనం అయిపోయింది. సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి, ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశాడు.అతనితోపాటు గండయ్య కూడా విడుదలయ్యాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు నేదునూరి

♦ **నేదునూరి కృష్ణమూర్తి వర్ధంతి**



నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపాడు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురించాడు. కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తుండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నారు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చారు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దారు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు.బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగాలు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పారావు వద్ద వర్ణాలు; కల్లూరి వేణు గోపాల రావు వద్ద అష్ట పదులు, తరంగాలు నేర్చు కున్నారు. అప్పల నరసింహం సహకారంతో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరారు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుధ్యార్థి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు.నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించారు.

# పెట్టుబడుల కొత్త పథం..అభివృద్ధి కొత్త అధ్యాయం

♦ **తెలంగాణ గ్లోబల్ సమ్మిట్**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 తెలంగాణ రాష్ట్రానికే కాదు, భారత దేశానికీ ఒక కొత్త ఆర్థిక దిశను చూపించే విశిష్ట వేదికగా రూపుదిద్దుకుంటోంది. ఈ సమ్మిట్ కేవలం పెట్టుబడి దారుల సందర్శన లేదా వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదు; ప్రపంచ ఆర్థిక పటంలో తెలంగాణను ఒక శక్తివంతమైన కేంద్రంగా నిలబెట్టే సంకల్పానికి ప్రతీక. వేరు రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటి నుండి తెలంగాణ చేపట్టిన పారదర్శక విధానాలు, వేగవంతమైన పారిశ్రామీకరణ, ఐటీ రంగంలో సాధించిన అద్భుత పురోగతి, మౌలిక వసతుల విస్తరణలో ఇప్పటికే తెలంగాణ ప్రత్యేక గుర్తింపు పొందినప్పటికీ, ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపునిస్తూ, భవిష్యత్ దశాబ్దాలను ప్రభావితం చేసే విధంగా ఈ సమ్మిట్ రాష్ట్ర ఆత్మ విశ్వాసాన్ని ప్రపంచానికి తెలియ జేస్తోంది.హైదరాబాదు ఇప్పటికే భారత దేశంలోని అత్యంత చురుకైన ఆవిష్కరణ కేంద్రాలలో ఒకటిగా ఎదిగి, TSiPASS విధానంతో పెట్టుబడి అనుమతుల్లో దేశంలోనే వేగవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఫార్మా సిటీ, జీనోమ్ వ్యాలీ, THub, TWorks వంటి సంస్థలతో ప్రపంచ స్థాయి మౌలిక వసతులను సృష్టించింది. ఈ బలం పైనే నిలబడి సమ్మిట్‌లో తెలంగాణ తన సంపూర్ణ సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత కంపెనీలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, వెంచర్ క్యాపిటల్ నిధులు, పరిశ్రమల నిపుణులు, సాంకేతిక దిగ్గజాలు అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా సమ్మిట్ ఒక ఆర్థిక ప్రయోగశాలలా మారబోతోంది. ఈ వేదికపై జరుగబోయే చర్చలు, ఒప్పందాలు, పెట్టుబడి ప్రతిజ్ఞలు, భవిష్యత్ మౌలిక సదుపాయాల రూపకల్పన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాల దిశానిర్దేశం చేస్తాయి.సెమీ కండక్టర్ తయారీ, ఎలక్ట్రానిక్స్ మేన్యుఫ్యాక్చరింగ్, కృత్రిమ మేధస్సు, బయోటెక్నాలజీ, లైఫ్‌సైన్స్ రీసెర్చ్ వంటి కీలక రంగాలకు తెలంగాణ ప్రత్యేకంగా దృష్టి సారించడం రాష్ట్ర భవిష్యత్తు దిశను మరింత స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాలు ఇంధన సంక్షోభం, వాతావరణ మార్పులు, గ్రీన్ ఎనర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో, తెలంగాణ రిన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రజన్, విద్యుత్ వాహనాలు, స్మార్ట్ ఫ్యాక్టరీలు వంటి రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా కొత్త తరపు పరిశ్రమల గమ్య స్థానంగా అవతరించ బోతోంది. పెట్టుబడి దారులకు అవసరమైన పారిశ్రామిక పార్కులు, రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్స్ హబ్‌లు, అనుమతుల సౌలభ్యం వంటి అంశాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో ప్రముఖ స్థానంలో ఉండడం ఈ సమ్మిట్‌కు మరింత బలం చేకూరుస్తోంది.స్టార్టప్‌లకు తెలంగాణ ఇప్పటికే ఇచ్చిన ప్రోత్సాహం అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు పొందింది. ప్రపంచ స్థాయి యాక్సిలేటర్లతో భాగస్వామ్యాలు, ఇన్నోవేషన్ పోర్ట్‌ల నిర్మాణం, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు——ఇవి అన్నీ ఈ సమ్మిట్ ద్వారా మరింత విస్తరించబోతున్నాయి. విదేశీ ఇన్నోవేషన్ సంస్థలు, వెంచర్ నిధులు సమ్మిట్‌లో పాల్గొనడం వల్ల తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి పరిశోధన అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు పెరగడం ఖాయం. హైదరాబాదు గ్లోబల్ స్టార్టప్ మైదానంగా మారడానికి ఈ సమ్మిట్ మరొక దృఢమైన మెట్టు అవుతుంది.సమ్మిట్ రాష్ట్ర సామాజిక-ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. పరిశ్రమల విస్తరణతో ఉద్యోగావకాశాలు పెరగడం, గ్రామీణ ప్రాంతాలకు అనుబంధ పరిశ్రమల రూపంలో లాభాలు చేరడం, నిర్మాణ రంగ చైతన్యం, సేవా రంగాలు మరింత ప్రోత్సహం పొందడం—— ఇవన్నీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తాయి. పెట్టుబడి దారులతో జరగబోయే చర్చలు తెలంగాణ యొక్క అభివృద్ధి మోడల్‌ను మరింత బలోపేతం చేస్తాయి. పాలన వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన నిర్ణయాలు, ప్రజల అవసరాలను అర్థం చేసుకుని రూపొందించిన విధానాలు తెలంగాణను వ్యాపారాలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా నిలబెట్టాయి. ఈ విశ్వాసాన్ని అంతర్జాతీయ వేదికపై మరింత బలపరిచే అవకాశం ఈ సమ్మిట్‌తో లభిస్తోంది.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

# హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, (వుదయం జిల్లా ప్రతినిధి):**
హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత, రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డుకు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం




- ప్రశంసా పత్రం అందుకున్న హోంగార్డ్ రాంబాబు.

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను 63 వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం హోంగార్డు రాంబాబుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని హోంగార్డ్ రమేష్ తెలిపారు. సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న హోంగార్డును స్థానిక ఎస్ఐ రఘుపతి, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న హోంగార్డుకు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మృతి చెందిన గీత కార్మికుని కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం



- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**
మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన నారగోని సతీష్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవలె మృతి చెందగా మృతుని చిత్రపటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నారాగోని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు చిర్ర క్రాంతికుమార్ గౌడ్, కారోబార్ మమ్మూరి మహేష్ గౌడ్, గౌడ కులస్తులు సోమ నర్సయ్యగౌడ్, వళ్ళందాసు తిరుపతిగౌడ్, పెద్దిమల్ల సుధాకర్ గౌడ్, రేసు పెద్ద వెంకన్నగౌడ్, నారాగోని రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, నారాగోని శ్రీనివాస్ గౌడ్, నారాగోని వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ



- దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో.

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**
మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన నారాగని సతీష్ ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి 75 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని యూత్ సభ్యులు నెలకొండ నాగన్నచారి, దేశగాని సతీష్, పసునూరి ప్రశాంత్, ఎనిగతల శ్రావణ్, అల్లాడి అజయ్, లింగిడి సాయిరాం, నారగాని నవీన్, చీమల వంశీ, గుండు శ్రీకాంత్, సోమ వంశీ, ఎర్రబెల్లి అనిల్, గడ్డం శ్రీ సాయి, ఆకుల హేమంత్, పల్స వంశీ, కార్తీక్, కొమ్ము వేణు, మామిడిచెట్టు సుమన్, పసునూరి ముఖేష్, తడిశెట్టి జగదీష్, ముఖేష్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే అభివృద్ధి సంక్షేమం

- 10 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం..
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల ఓట్లు వేయండి..
- సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో
- ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి..



**రాయపర్తి,(వుదయం ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజాపాలనలోనే సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడాల రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోనికోలనపల్లి,ఆరెగూడెం, కేశవపురం, ఎర్రకుంట తండా, జింకురాం తండ, కొండూరు, గన్నారం, తీర్మాలయపల్లి, తేట్టేకుంటతండ, జేతురాంతండ, రాగన్న గూడెం గణేష్ కుంట తండా, మహబూబ్ నగర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ వార్డ్ సభ్యులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. అధికారంలోకి వచ్చిక సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.గృహజ్యోతి పథకంలో ఇంటికి 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుతు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఉచిత సన్న బియ్యం ఇస్తున్నట్లుతెలిపారు.అంతేకాకుండా అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభ్యర్థులు వంగాల ఎల్లమ్మ, రాజేశ్వరరావు, గుజ సుధాకర్, గూగులోత్ సునీత,జి సునీత,రాయిని యాకన్న, జనగం జ్యోత్స్న, బానోత్ నవీన్, వశపాక ఎల్లయ్య , గూగులోతు స్వప్న, ఆకుల శోభ, మునావత్ రఘు, పెండ్లి మహేందర్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, దేవదాస్ శాఖ చైర్మన్ కృష్ణమాచార్యులు,బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఆశీర్వదించండి




**జయశంకర్ భూపాలపల్లి,(వుదయం జిల్లా ప్రతినిధి):**
గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి అంటూ అన్నారం గ్రామ మాజీ సర్పంచ్, ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య ఆదివారం అన్నారం గ్రామంలో ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న దుర్గయ్య తమ అమూల్యమైన ఓటు వేస అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులు తనకు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వారు నన్ను ఆశీర్వదిస్తారని తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు గ్రామ ప్రజల విశ్వాసంతో గ్రామస్తుల నమ్మకంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడానికి గ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్లు దుర్గయ్య తెలుపుతూ ఈ నెల 17 వతేదిన మన గ్రామంలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలందరూ కలిసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళే విధంగా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలందరిని కోరుతున్నట్లు అభ్యర్థించారు గత 18 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి, సేవలందిస్తున్నానని గ్రామంలో అని వర్గాలకు చెందిన ప్రజాల ఆదరణ ఉందని కాంగ్రెస్ పార్టీ విధేయతతో ఉన్న అని అధికారం లేకపోయినా పార్టీ కోసం పని చేసిన అని కాంగ్రెస్ పార్టీ కష్టనష్టాల్లో ఉన్నప్పటికీ పార్టీలో కొనసాగిస్తూ గతంలో అధికార పార్టీకి చెందిన వారు డబ్బులు పదవుల ఆశలు చూపిన కాంగ్రెస్ పార్టీని వీడలేదని అదేకకా తాజా మాజీ ఎంపీపీ పదవి కోసం వేరే పార్టీ వారు ఎంపీపీ పదవి కోసం సహకరించాలని పలు రకాల ఆశలు చూపిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి ఉన్నానని మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా తనకే అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడుతా

- ఎలాంటి పదవిలేని రోజులలో ఎంతో అభివృద్ధి చేశా.

**భూపాలపల్లి, (వుదయం ప్రతినిధి):**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న అభ్యర్థి దూబల రాజయ్య కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలను కోరారు. గుర్తులు కేటాయించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకు వెళ్తానని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి దూబల రాజయ్య గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచి పదవి రిజర్వేషన్లో భాగంగా జనరల్ గా కేటాయించడంతో సొంత పార్టీ నుంచి టికెట్ రాకపోవడంతో గ్రామ ప్రజల మనోభావాలకు అనుగుణంగా గ్రామ ప్రజల విశ్వాసంతో గ్రామస్తుల నమ్మకంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడానికి గ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి దూబల రాజయ్య తెలుపుతూ ఈ నెల 14న మన గ్రామంలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలందరూ కలిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళే విధంగా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలందరిని కోరుతున్నట్లు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి దూబల రాజయ్య తెలిపారు. ఎలాంటి పదవి లేకపోయినా గ్రామ ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందించానని మరియు ఎన్నో ఆపత్ కార్యాల నుండి ఆదుకున్నానని అన్నారు. పదవిలో ఉన్న అభ్యర్థులు చేయలేకపోయిన పనిని అలాంటిది నేను ఏ పదవి ఆశించకుండా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేశారని తెలియజేశారు.

# విధులు నిర్వహిస్తూ మృతి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ విగ్రహావిష్కరణ



- నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**
చతీష్ గాడ్ బార్డర్ లో విధులు నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్ గుగులోత్ రమేష్ నాయక్ గుండెపోటుతో మృతిచెందగా మృతి చెందిన జవాన్ విగ్రహాన్ని స్వగ్రామం మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిపల్లితండాలో సిఆర్పిఎఫ్ జవాన్ విగ్రహావిష్కరణను నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జవాన్ కుటుంబ సభ్యులతో కలిసి జవాన్ విగ్రహాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ సొసైటీ పిఐసి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ జెడ్పిటిసి గూగులోతు బాలునాయక్, సీనియర్ నాయకుడు భూక్య వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డినాయక్, నాయకులు శంకర్, విజయ్, హరిసింగ్, జీవన్, బద్దు, శ్రీను, బాలాజీ, దేవ్ సింగ్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల జోరు అతి వేగంతో నిత్యం యథేచ్ఛగా రవాణా

**జయశంకర్ భూపాలపల్లి, (వుదయం జిల్లా ప్రతినిధి):**




మహాదేవపూర్ లో ఇసుక ట్రాక్టర్ల జోరు అతి వేగంతో నిత్యం యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు ఇందిరమ్మ నూతన గృహాల నిర్మాణం పేరుతో కొందరు అక్రమార్కులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇందిరమ్మ గృహాలు నిర్మాణాలు కొనసాగడంతో కొందరు అక్రమార్కులకు ఫ్రీ లైసెన్సుగా మారింది. అందినకాడికి దోచుకోవాలన్న తాపత్రయం కారణంగా మహాదేవపూర్ మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై తోపాటు గల్లీలలో ఇసుక ట్రాక్టర్లను అతి వేగంగా పరుగులు పెట్టిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదాలు జరుగుతాయో అని స్థానికులు ప్రయాణీకులు ఇసుక ట్రాక్టర్లు రవాణా జరిగే సమయంలో బెంబేలెత్తి పోతున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక రవాణా చేసేందుకు అధికారులు ఏ ప్రాంతం నుండి ఇసుక తీసేందుకు అనుమతులు ఇచ్చారో లబ్ధిదారులకు సంబంధించి ప్రతీ ఇంటికి ఎన్ని ట్రాక్టర్ల ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చారా లేదా అనే చర్చలు జరుగుతున్నాయి అక్రమార్కులు మాత్రం ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుకను తరలిస్తూ అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు తెలిసింది మండలంలో కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు చేపట్టే స్థలాల వద్ద ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నట్లు తెలిసింది వ్యవసాయానికి ఉపయోగించే టాక్టర్లను సైతం ఇసుక రవాణా చేయడంలో ఉపయోగిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఓ శాఖకు చెందిన అధికారి జిల్లా నుండి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో ఇసుక ట్రాక్టర్ వెళ్తుంటే ఆ ట్రాక్టర్ ని ఆపి కొంత సమయం తర్వాత వదిలేసినట్లు స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి.? ఈ విషయం పై వుదయం ప్రతినిధి మహాదేవపూర్ తాసిల్దార్ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

- ప్రచారంలో ఇంటింటి పాల్గొన్నబీజేపీ రాష్ట్ర ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

**ఊర్కొండ ,వుదయం ప్రతినిధి;**



నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం. మండలంలోని వివిధ గ్రామాల బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను బరిలో తన గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్న అభ్యర్థులు. ప్రచారంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు .గ్రామ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తెలిపారు

# ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై ప్రయాణికుల ఇబ్బందులు





**జయశంకర్ భూపాలపల్లి , (వుదయం జిల్లా ప్రతినిధి):**
కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నిర్మిస్తున్న కాళేశ్వరం ఆర్చి గేట్ నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు. ఆర్చి గేట్ పిల్లర్లకు సంబంధించి నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో నిర్మాణ పనులు ఉపయోగించిన సిమెంట్ బస్తాల ఖాళీ సంచులు నిర్లక్ష్యంతో జాతీయ రహదారిపై పడేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారిపై చిందరవందరగా పడి ఉన్న సిమెంట్ ఖాళీ సంచుల తోపాటు రహదారిపై కంకర కుప్ప ఇసుక ఉండడంవల్ల జాతీయ రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలతోపాటు కాళేశ్వరం దేవస్థానానికి దర్శనానికి వెళ్లే భక్తులు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు అదే కాక వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము,ధూళితో పాటు సిమెంట్ సంచులు గాలిలో ఎగరడంతో ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఆర్చిగేటు నిర్మాణ పనులు ప్రారంభం నుండి నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణంలో అధికారులు,కాంట్రాక్టర్ పర్యవేక్షణ లేక నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.దేవాలయానికి సంబంధించిన పనుల్లో ఇంత నిర్లక్ష్యం తగునా అంటూ రకరకాల చర్చలు సాగుతున్న నేపథ్యంలో పిల్లర్లకు వాటర్ క్యూరింగ్ లేక ఎంతకాలం నిలుస్తాయి అని ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంత నిర్లక్ష్యంగా వహించే కాంట్రాక్టర్ కు సమాజం పై పట్టింపు ఉందా లేదా అనే చర్చలు జరుగుతున్నాయి.? ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు ప్రజలు కోరుతున్నారు.?

# స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఊర్కొండ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి

**ఊర్కొండ న్యూస్ ,వుదయం ప్రతినిధి;**




ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ. గ్రామంలో శాంతి-భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలని urkonda పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతి ఓటరు – ప్రజలకు సూచనలు

1. ఎన్నికలు శాంతియుతంగా జరగాలి. ఎవ్వరూ గొడవలకు పాల్పడరాదు.
2. ఓటు కొనడం-అమ్మడం చట్టపరంగా పెద్ద నేరం. ఎక్కడైనా ఇటువంటి ప్రయత్నాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.
3. రాత్రివేళ గుంపులుగా తిరగడం, మద్యం సేవించి గొడవలు చేయడం పూర్తిగా నిషేధం.
4. రాజకీయ ఒత్తిడి, బెదిరింపులు, బలవంతపు చర్యలు ఎవరూ చేయరాదు. జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి.
5. సోషల్ మీడియాలో పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు వార్తలు-వీడియోలు పంచితే చట్టపరంగా చర్యలు తప్పవు.
6. పోలీసులు చేసే పహారా మీ భద్రత కోసం. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే 100 లేదా 8712657754 కు సమాచారం ఇవ్వాలి.
7. యువత శాంతి-భద్రత పరిరక్షణలో ముందుండాలి. ప్రలోభాలు, రెచ్చగొట్టే సందేశాలు చూసి ఆవేశానికి లోనుకాకండి.
8. కూడళ్ల వద్ద గుంపులుగా నిలబడడం, గొడవలకు దిగడం నేరం. కేసులు పడితే భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రభావం ఉంటుంది.
9. బైండ్ ఓవర్ పడినవారికి భవిష్యత్తులో చిన్నగొడవ జరిగినా పెద్ద కేసుగా మారే అవకాశం ఉంటుంది - జాగ్రత్తగా ఉండాలి.

మహిళల భద్రతకు ప్రత్యేక సూచనలు

10. మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ పహారాలు ఏర్పాటు చేశారు.
11. అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపులు ఏవైనా జరిగితే వెంటనే She Team - కు ఫిర్యాదు చేయాలి.
12. పోలింగ్ కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక సహాయక బృందాలు ఉంటాయి. ఎలాంటి సంకోచం లేకుండా సహాయం కోరండి.

అభ్యర్థులు & ప్రచార కార్యకర్తల కోసం సూచనలు


13. ఎన్నికల ప్రచారం, సమావేశాలు, ర్యాలీలు అనుమతుల్లో పేర్కొన్న పరిమితులలో మాత్రమే చేయాలి.
14. కులం, మతం, వర్గాల ఆధారంగా ప్రచారం చేయడం, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం నిషేధం.
15. రాత్రి అర్ధరాత్రి తర్వాత సౌండ్‌తో ప్రచారం చేయరాదు. మీటింగ్‌లకు ముందుగా అనుమతి తప్పనిసరి.
16. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం పెద్ద నేరం - అభ్యర్థిత్వం రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.
17. ప్రచార వాహనాలు, సౌండ్ బాక్స్‌లను అనుమతులకు అనుగుణంగా తనిఖీకి సిద్ధంగా ఉంచాలి.
18. ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలు పూర్తిగా నిషేధం.
19. ఇళ్లకు వెళ్లి ఓటర్లను బెదిరించడం, ఒత్తిడి చేయడం, మానసిక ఒత్తిడి పెట్టడం చట్టపరంగా నేరం.
20. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఏర్పరచి వాతావరణాన్ని దెబ్బతీయరాదు.
21. ఓటర్లను తరలించడం, నియంత్రించడం, వారి ఓటు స్వేచ్ఛపై ప్రభావం చూపడం నేరం.
22. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అభ్యర్థులపై విచారణ, కేసులు, అభ్యర్థిత్వ రద్దు వంటి చర్యలు జరుగుతాయి.
23. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే వీడియోలు పెడితే ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు.

అత్యవసర సూచన – నగదు రవాణా

24. ఎవరైనా 50,000 రూపాయలకు మించి నగదు తీసుకెళుతున్నప్పుడు తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు వెంట పెట్టుకోవాలి. లేకపోతే ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.

ఎన్నికలు ప్రజల కోసం శాంతిని కాపాడండి, నిబంధనలు పాటించండి, తప్పు చేసిన వారిని భయపడకుండా పోలీసులకు తెలియజేయండి.కృష్ణదేవ
సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
Urkonda పోలీస్ స్టేషన్

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బి. ఆర్. ఎస్ కార్యకర్తలు



**మక్తల్ డి,( వుదయం ప్రతినిధి);**
మక్తల్ మండలం గోలపల్లి గ్రామం నుండి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గాన్ని మంత్రి శ్రీహరి అభివృద్ధి చేస్తున్నారని, ఈ అభివృద్ధిలో తాము పాలుపంచుకోవడానికి వాకిటి శ్రీహరికి అండగా నిలబడడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. మక్తల్ మంత్రి నివాసం క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల నాయకుడు సూర్య కుమార్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగినట్లు మంత్రి వర్గీయులు తెలిపారు.



# ఆదరించండి సేవకుడిలా పని చేస్తా

- అల్లం తోట బావి సర్పంచ్ అభ్యర్థి అరుణ్ నాయక్

**వెల్దండ ,(వు దయం ప్రతినిధి);**
మండల పరిధిలోని అల్లం తోట బావి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి అరుణ్ నాయక్ గ్రామంలో ప్రచారం ముమ్మరంగా చేపడుతున్నారు ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఆదరించండి ఒకసారి అవకాశం కల్పించండి సేవకుడిలా పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ప్రజలను వేడుకుంటున్నారు అధికార పార్టీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంది కావున సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్నారు ఆపదలో ఉన్న వారిని అండగా నిలుస్తున్న అరుణ్ నాయక్ కు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు

## బిజెపి మద్దతుదారులను
# గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి

♦ **బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**

**నారాయణపేట ,( వుదయం ప్రతినిధి);**



పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి మద్దతు దారులను ప్రతి ఒక్కరినీ గెలిపించే బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలు తీసుకోవాలని నారాయణ పేట జిల్లా బిజెపి అద్యక్షుడు కొండా సత్య యాదవ్ ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్త లు ప్రజా ప్రతినిధు లు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుంద ని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త పోటీ చేసిన స్థానాల్లో సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో గెలిపించి వారిని ప్రజా ప్రతినిధులను చేయాలని అన్నారు. బీజేపీ కార్య కర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతా లను, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనే నని రాష్ట్రం ఒక్క రూపాయి ఇవ్వలేదని వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం అని ప్రతి ఒక్కరు అప్రమ త్తంగా ఉండి బీజేపీ బలపరి చిన అభ్యర్థులను గెలిపించా లని కోరారు.



# శిశు మందిర్ లో జిల్లా స్థాయి ఖేల్ కుద్ పోటీలు

**నారాయణపేట ,( వుదయం ప్రతినిధి);**

నారాయణపేట మండలం కోటకొండ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి ఖేల్ కూద్ పోటీలను నిర్వహించారు.పోటీలను పాఠశాల అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సరస్వతి శిశు మందిరాలు సంస్కృతితో కూడిన విద్య అందిస్తూ విద్యార్థుల దేహ దారుఢ్యం,మానసిక వికాసం కోసం ఖేల్ ఖూద్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ పోటీల్లో గెలిచిన విద్యార్థులు కల్వకుర్తి లో ఈ నెల 26,27 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి కెంచె శ్రీనివాసులు, విభాగ్ కార్యదర్శి కుంటి ఎల్లప్ప వివిధ పాఠశాలల ప్రధాన చార్యులు, జిల్లా పరిషత్ హై స్కూల్ పి. ఇ. టి రమణ , 50 మంది ఆచార్య మాతాజీలు 486 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవే నా రాజకీయానికి పునాది

♦ **నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిని కాగితాల మీద కాదు**

♦ **ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా**

♦ **గుడివాడ గ్రామ బి ఆర్ స్ పార్టీ అభ్యర్థి రాచకొండ సుమలత జానకిరాములు**

**కేతేపల్లి,(వుదయం ప్రతినిధి ):**



గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని గుడివాడ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాచకొండ సుమలత జానకిరాములు స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారాని కి ప్రాధాన్యం, ప్రతి కుటుంబం అభివృద్ధే అసలు ధ్యేయ మనీ రాచకొండ సుమలత జానకిరాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా అని ,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు. యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు ఉపాధినైపుణ్య శిక్షణలు అందచేయనున్న సుమలత జానకిరాములు యువతకు ఉపాధి అవకా శాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు, రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారని, నమ్మకం "సేవే నా రాజకీయానికి పునాది" అని రాచకొండ సుమలత జా నకిరాములు అన్నారు. తనను ఆశీర్వది స్తే, అభివృద్ధిని కాగితాల మీదకాదు... ప్రతి ఇంటి ముందు కనిపించే లా చేసి చూపుతా" అని రాచకొండ సుమలత జానకి రాములు ప్రజల్ని కోరారు.

# యువతకు స్ఫూర్తి సూరజ్ సుతారి

♦ **భక్తుల కోసం బోరు వేయించిన సూరజ్**

**నారాయణపేట ,( వుదయం ప్రతినిధి);**



నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన సూరజ్ సుతారి సమాజ సేవకు నడుంబిగించి యువతకు స్ఫూ ర్తిగా నిలుస్తున్నాడు. శాంతినగర్‌లో ఉన్న శివాల యం ప్రాంగణంలో బోరు వేయించి నీటి సదుపాయం కల్పి స్తున్నాడు. బీజేపీ నాయకుడు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి తనయుడు సూరజ్ సుతారి సేవాభా వంతో ముందుకు వచ్చిన ఆ యువకుని చర్యను స్థానికులు ప్రశంసిస్తున్నారు. మత్తు పదార్థాల కు బానిసల వుతున్న నేటి యువత ఇలాంటి సేవా, భక్తి మార్గంలో నడుస్తే సమాజం మరింత అభివృద్ధి చెందు తుందని అభిప్రాయపదుతున్నారు. దేవాలయ ప్రాంతా నికి త్రాగునీటి అవసరాన్ని గుర్తించి ముందడుగు వేసిన సూరజ్ సమాజ సేవలో తన బాధ్యతను చాటుకున్నాడ ని పేర్కొన్నారు. యువత సమా జానికి ఉపయోగపడే కార్య క్రమాల్లో పాల్గొనాలని ఇదో మంచి సందేశంగా నిలిచిం దని పెద్దలు వాపోతున్నారు. శివాలయం వద్ద ఏర్పడిన నీటి సౌకర్యం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏకగ్రీవ సర్పంచ్ కు ఘన సన్మానం



**నారాయణపేట ,( వుదయం ప్రతినిధి);**

నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో ఏకగ్రీ వంగా ఎన్నికైన భాగ్య జగన్ గౌడ్ ను సీవీఆర్ భవన్ లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లింగంపల్లి గ్రామస్తులు భాగ్య జగన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఆదివారం నారాయణపేట లోని సివిఆర్ భవన్ లో మర్యా దపూర్వకంగా కలిశారు.శివకుమార్ రెడ్డి సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.

# మల్లెపల్లి సర్పంచ్ బరిలో ఎరుకుల తులసి రవి

♦ **గెలుపు ఖాయం అంటున్న గ్రామస్తులు**

**మంథని, ( వుదయం ప్రతినిధి);**



స్థానిక సంస్థ ఎన్నికల్లో మంథని మండలం మల్లెపల్లి సర్పంచ్ బరిలో ఆడబిడ్డ ఎరుకల తులసి రవి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మరోసారి అవకాశం కల్పించాలని ఆమె కోరుతున్నారు. ఎన్నికల సంఘం వారు ఉంగరం గుర్తుకు కేటాయించారు. ఉంగరం గుర్తుకు ఓటెయ్యా లని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ప్రతి ఇంటి ఆడబిడ్డల ప్రజాసేవ చేస్తానని ఆమె తెలిపారు. గతంలో సర్పంచిగా చేసిన కాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదించా లని ఆమె కోరారు. సర్పంచి హయంలో ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రయత్నం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నూతన లైట్లు వేయించడం జరిగిం దని, కొత్త బోరు మోటర్లు, కొత్త పైపులైన్లు ప్రజలకు అందుబాటులో తేవడం జరిగిందని వివరించారు. రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ మరమ్మత్తులు చే యించానని ఆమె గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసినట్లు ఆమె తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటేసి మరోసారి అవకాశం కల్పిస్తే నాణ్యమైన పరిపాలన ప్రజలందరికీ అందిస్తానని ఆమె భరోసా కల్పించారు. ఖచ్చితంగా ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటేసి తులసి రవిని గెలి పించుకుందామని ఆమె తరపున ప్రచారం చేస్తున్నారు.

## టీవీ రిమోట్ కు ఓటెయ్యండి..
# ప్రతిక్షణం మీకోసం పనిచేస్తా..

♦ **ఖానాపూర్ గ్రామ సర్పంచ్ గా సంగెం అరుణ గెలుపు ఖాయం**

♦ **ప్రచారంలో దూసుకు వెళ్తున్న సంగెం దంపతులు**

**మంథని, ( వుదయం ప్రతినిధి);**



మంథని మండలం ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా సంగెం అరుణ గట్టయ్య బరిలో ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీవీ రిమోట్ కు ఓటేయాలని, ప్రతి క్షణం తమ సొంత ఇంటి ఆడబిడ్డల అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ప్రచారంలో దూసుకెళుతున్నారు. దాదాపుగా ఆమె గెలుపు ఖాయమైనట్లుగా ప్రజలంతా విశ్వసిస్తు న్నారు. గతంలో సంగెం దంపతులు నిరుపేద ప్రజల కు సేవలు అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం ఊరికి అందుబా టులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏ సమస్య వచ్చినా సొంత ఇంటి ఆడబిడ్డల సైనికురాలిగా ముందుంటానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. గ్రామస్తులు ఆమ తరుపున ప్రచారం చేయడం విశేషం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె గెలుపు దాదాపు ఖరారు అయినట్లు సంగెం దంపతుల అభి మానులు భావిస్తున్నారు.

## ఇందిరమ్మ కాలనీలో
# బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (వుదయం ప్రతినిధి);**

బి కె అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూ ర్‌పల్లి ఇందిరామ కాలనీలో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిం చడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ అర్ సాధు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, పరశురాం గౌడ్, ధర్మారె డ్డి, రాంబాబు గౌడ్, గోపాల్ రెడ్డి, చారి పలువురు స్థానిక నాయకులు కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా
# డబుల్ బెడ్రూరూమ్ ఇండ్లను అభివృద్ధి పరుస్తాం




♦ **బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7,(వుదయం ప్రతినిధి);**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నూతనంగా నిర్మిం చిన మస్జిద్ ఈ మెహబూబున్నిస బేగం, మెహబూబా అక్తారి మస్జిద్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్నీ వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ప్రార్థన మందిరాలను నిర్మిం చుకునేలా స్థలాన్ని కేటాయింపచేస్తూ అభివృద్ధి పరుస్తా మన్నారు. అనంతరం మస్జిద్ లో ప్రారంభోత్సవ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణా యాదవ్, సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ నయ్యర్ సాబ్, ఎండీ.రాహత్ అలీ, షేక్ గౌస్, మహమ్మద్ చాంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7,(వుదయం ప్రతినిధి);**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమె ట్ల పరధిలోని తత్త్వమసి సేవా సమితి వారు నిర్వహిం చిన 18వ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహో త్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురా రోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అయ్యప్ప స్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సీనియర్ నాయకులు క్రిష్ణ రెడ్డి, శ్రీనివాస్, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, శ్రీహరి రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోరుట్ల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి);**

మహాత్మా విద్యానికేతనం ఎస్ ఎస్ సి 2004 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కోరుట్ల కావేరి గా ర్డెన్స్ లో ఆదివారం అట్టహసహంగా ఆనందంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల శోభ రాజేశ్వరి సునీత నవీన్ మహదేవ్ ప్రవీణ్ నరేందర్ నరసింహ చారి మనోహర్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులు కార్తీక్ రాజార మేష్ నాగరాజు మహేష్ వెంకటేశ్వర్ నవీన్ శైలేందర్ ధీరజ్ మమత స్నేహ అపర్ణ శ్రీవేణి భాగ్య వినుప్రియ నిరుప తదితరులు పాల్గొన్నారు.

# 60 మందికి పైగా విద్యార్థుల ప్రతిభ



**కోరుట్ల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి) ;**

కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్డు లో గల సీఎంఎస్ గార్డెన్ లో ఆదివారం మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్టులో కోరుట్ల పట్టణంలో గల వివిధ పాఠశా లలకి చెందిన 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తైక్వాండో కలర్ బెల్ట్ లు సర్టి ఫికెట్లు సాధించారు ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సె క్రెటరీ జి సంతోష్ కుమార్ వ్యవహరించారు ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు మాస్టర్ విచ్చేసి స్టూడెంట్స్ కి తన చేతుల మీదుగా తైక్వాండో కలర్ బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొని జీవితంలో ఆరోగ్యంగా ఉంటూ ఉన్నత స్థా యిలకు ఎదగాలని ఆకాక్షించారు అనంతరం మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు తైక్వాండో నేషనల్ కోచ్ నావనంది రమేష్ మాట్లాడుతూ కోరుట్ల మెట్పల్లి పట్టణాల్లో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ప్రతి దినం అభివృ ద్ధి బాటలో సాగుతుందని ప్రతి సంవత్సరం కోరుట్ల మెట్పల్లి పట్టణాల నుండి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో తమ అకాడమీ ప్లేయర్స్ పాల్గొంటూ అత్యంత ప్రతిభ కనబరుస్తూ బంగారు వెండి పథకాలు ప్రశంసా పత్రాలు సాధిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ తైక్వాండో ప్లేయర్ రాహుల్ జశ్వంత్ అమిత్య ప్లేయర్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీ అరుణోదయ
# డిగ్రీ కళాశాల కోరుట్లలో వాక్ ఇన్ డ్రైవ్

♦ **10 ప్రైవేట్ కార్పొరేట్ బ్యాంకులలో ఉద్యోగాలు...**

♦ **సంవత్సరానికి 2.25 నుండి 7.2 లక్షల వరకు జీతం...**

**కోరుట్ల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి);**




తేదీ 09 డిసెంబర్ 2025 మంగళవారం శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 16 వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడుతుంది డిగ్రీ లో 55శాతం కలిగి ఉండి 26 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు ప్లేస్మెంట్ డ్రైవ్ రోజున ఉదయం 10 గంటల నుంచి 30 నిమిషాల వరకు మీయొక్క రెస్యూమ్ తీసుకొని కళాశాలకు వి చ్చేయగలరు మీ పేరు రిజిస్ట్రేషన్ కొరకు ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9321825562 డిగ్రీ పూర్తి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి కళాశాల కర స్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడు తూ నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు సమయం వృధా చేయకుండా ఏదైనా ఒక ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగ ఉండాలన్నారు అనంతరం ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లా డుతూ మార్కులు సాధించడం మీ గొప్పతనం కానీ ఉద్యోగాల కొరకు మీ దగ్గరికి మన ఊరికి కంపెనీలను తీసుకురావడం శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల గొప్పతనం అన్నారు ఇప్పటి వరకు 15 క్యాంపస్ డ్రైవ్లు నిర్వహించడం జరిగిందని డిసెంబర్ 9వ తేదీ మంగళవారం 16వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగు తుందన్నారు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం వాళ్లు తమ కళాశాలలో చదివిన విద్యార్థులకే కాకుండా ఇతర కళాశాలలో డిగ్రీ పూర్తి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులంద రికీ ఇట్టి డ్రైవ్ నిర్వహించడాన్ని కోరుట్ల మెట్పల్లి పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అభినందిస్తున్నారు

# సర్వరోగ నివారణ స్వర్ణపాశన

♦ **స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు..**

♦ **చిన్నపిల్లలకు అమృతంలా స్వర్ణప్రాశన పని చేస్తుంది...**

♦ **స్వర్ణప్రాశనను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోండి...**

**డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్**




కోరుట్ల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి); సర్వరోగ నివారణ కి స్వర్ణ ప్రాశన ఎంతగానో ఉపయోగపడు తుందని కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర కోరుట్ల ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున ని ర్వహిస్తుంటామని ఈ స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు విని యోగిస్తున్నారు స్వర్ణప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువత పెంచుతుంది రోగ నిరోధక శక్తిని మొత్తం పెరుగుద లను పెంచుతుంది శరీర కణజాలాలను పునరుజ్జీ వింపజేస్తుంది తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుంది ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 09 12 2025 మంగ ళవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన వినియో గించుకోవడం వల్ల తరచుగా వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అవస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాప కశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు కోరారు

# అదనపు కట్నం కోసం వేధింపులు

♦ **వేధింపులు తాగలేక వ్యవసాయ బావిలో దూకి మృతి చెందిన రచన**

**కోరుట్ల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి);**

కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్టకు చెందిన ఆడెపు రచన @ జోగలహరి (28) ఐదు సంవత్సరాల క్రితం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామా నికి చెందిన జోగా రాజేష్ కు ఇచ్చి వివాహం జరిపించారు వివాహ సమయంలో తులం నార బంగారం లక్ష రూపాయలు వరకట్నంగా ఇచ్చారు వారికి ఒక పాప అక్షర (5) కలదు రచనను ఆమె భర్త రాజేష్ అత్త దేవక్క మామ దు బ్బయ్య ఆడబిడ్డ మమత ఆడబిడ్డ భర్త వాసం రాజు అదనపు కట్నం మూడు లక్షలు తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధించగా ఇంటికి పంపించగా అప్పటినుండి స్థానిక అల్లమయ్య గుట్ట లో గల తన తల్లి ఇంటి వద్ద ఉంటుంది తేదీ 01 12 2025 న రచన చిట్టాపూర్ లోని తన అత్తగారింటికి వెళ్ళగా ఐదుగురు వ్యక్తులు నువ్వు ఎందుకు వచ్చావు నిన్ను అదనంగా మూడు లక్షల రూపాయలు తీసుకువస్తేనే ఇంట్లోకి అనుమతిస్తా మని చెప్పి తిట్టి కొట్టి నుంచి గెంటివేశారు వారి వేధింపులతో మృతురాలు జీవితం పై విరక్తి చెంది తేదీ 6 12 2025 ఉదయం 10 గంటల 30 ని మిషాలకు మిత్రులు ప్రభాకర్ రావు వ్యవసాయ బావిలో దూకి మరణించింది మృతురాలి తండ్రి ఆడే ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు

# సీజనల్ హాస్టల్స్ ఒక వరం.. విద్యాభివృద్ధికి దోహదం

విద్యలో నైపుణ్యం పెంచుకుంటున్న చిన్న బొంపల్లి విద్యార్థిని విద్యార్థులు







**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి:** విద్యాభివృద్ధికి సీజనల్ హాస్టల్ ఒక వరంగా మారుతున్నాయి. కోసిగి మండలం చిన్న బొంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భూలక్ష్మి ప్రోత్సాహంతో వర్షిత రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ నిర్వహించబడుతోంది. ఈ గ్రామంలో దాదాపు 50 మంది విద్యార్థులు దాకా తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లేవారు. అలాంటి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా విద్యార్థిని విద్యార్థులు పాఠశాల నుంచి డ్రాప్ అవుట్ కాకుండా మంచి విద్యను అందించేందుకు మంచి ఆహారం అందించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యాలను సాధించేందుకు వర్షిత రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సీజనల్ ఆస్తులు నిర్వహిస్తోంది. సీజనల్ హాస్టల్ కు దాదాపు 50 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు హాజరవుతున్నారు. వీరికి ఉదయం టిఫిన్, భోజనం ప్రభుత్వ ద్వారా సొసైటీ అందిస్తోంది. అలాగే ఆదివారం సెలవు దినాల్లో సైతం ఆ విద్యార్థిని విద్యార్థులకు మూడు పూటల ఆహారం అందిస్తుంది. విద్యలో మంచి ఫలితాలు సాధించేందుకు ఉదయం ఒక గంట సాయంత్రం రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఒక వాలంటర్, ఒక కేర్ టేకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే సొసైటీ కొత్త మేలుకొలను నేర్పిస్తూ ప్రతి వారం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ ప్రతిభగణపరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతోంది. ఈ ఆదివారం సాంఘిక శాస్త్రం సంబంధించిన క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహం గా నోటుబుక్కు పెన్నుఅందిస్తున్నారు ఇలా ప్రతి ఆదివారం ఒక టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సీజనల్ హాస్టల్ రావడం వల్ల విద్యార్థుల్లో మంచి మార్పు వచ్చిందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్య వాలంటీర్ నరసింహులు మాటల్లో : తాము వర్షిత రూరల్ అండ్ అర్బన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్ లో వాలంటరీగా పనిచేస్తున్నామని నరసింహులు తెలిపారు. పిల్లల్లో మార్పు తీసుకొచ్చేందుకు తల్లిదండ్రులు మార్పు తీసుకొచ్చేందుకు సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తాము సైతం పిల్లల్లో ప్రతిభను వెలికి తీసే పనిలో ప్రత్యేక మేలుకొలను నేర్పిస్తున్నామని అన్నారు. కేర్ టేకర్ రవితేజ మాటల్లో : తాము విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో పోషక విలువలు కలిగిన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే వారికి రక్షణగా ఉంటూ వారిలో ప్రతిభను ఎప్పటికప్పుడు పరీక్షలు ద్వారా పర్యవేక్షిస్తున్నామని కేర్ రవితేజ అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, ఉపాధ్యాయుడు రఘు పాఠశాల బృందం సలహాలు సూచనలతో విద్యార్థుల్లో మేలుకొలు తీసుకొస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## క్రెడిట్ కార్డు మొత్తం పెంపు పేరిట నకిలీ మోసాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఇటీవల క్రెడిట్ కార్డు యజమానులు తమ లిమిట్ పెంచుతామని చెప్పి ఫోన్‌లో ఓటీపీ, కార్డ్ నంబర్, సీవీవీ మరియు ఇతర వ్యక్తిగత వివరాలు అడిగే కాల్స్ వస్తున్నాయని వీటి వల్ల భారీగా నష్టాలు జరుగుతున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం తెలిపారు. వాస్తవికంగా బ్యాంకులు ఎప్పుడు కూడా ఓటీపీ, పాస్‌వర్డ్, సీవీవీ వంటి వివరాలు ఫోన్ లో అడగరని గుర్తుంచుకోవాలి. గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే లిమిట్ పెంపు, కార్డ్ అప్ గ్రేడ్ అంటూ వచ్చే కాల్స్ కి స్పందించకండి. ఎలాంటి లింక్‌లు, అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేయొద్దు. అవి మోసపూరితమైనవి కావచ్చు. ఎవరికి వారి బ్యాంక్ డిటైల్స్, ఓటీపీ, సీవీవీ గురించి చెప్పకండి. అనుమానాస్పదమైన కాల్ వచ్చినట్లయితే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయండి లేదా మీ బ్యాంక్ కస్టమర్ కేర్‌కి సంప్రదించాలి. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి. ఈ తరహా మోసాలను నివారించడానికి , అనుమానాస్పదమైన కాల్స్ వచ్చినప్పుడు వెంటనే కాల్ కట్ చేయండి మరియు అధికారిక మార్గాల్లో మాత్రమే బ్యాంక్ సేవలు ఉపయోగించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు పుట్టినరోజు వేడుకలు

**ఆత్మకూరు డిసెంబర్ 7 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర టిడిపి పార్టీ కార్యదర్శి మరియు సర్వేపల్లి పరిశీలకులు దావా పెంచల రావు పుట్టినరోజ వేడుకలను ఆత్మకూర్ నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు వారి ఇంట్లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు భారీ కేక్ కటింగ్ కార్యక్రమం ఆత్మకూరు వారి స్వగృహం నందు జరిగింది ఈ కార్యక్రమంలో బసవరాజుపాలెం బూత్ కన్వీనర్ రజిని గారు, గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాలకృష్ణ గారు, ఆత్మకూరు 14 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మల్లికార్జున యాదవ్ మరియు టిడిపి నాయకులు పుచ్చలపల్లి వరదారెడ్డి,నాగేంద్ర, నరేష్ మరియు వినయ్, విజయ్, రవి తదితరులు పాల్గొని శాలువాతో పుష్ప మాలలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్క్రబ్ టైఫస్ జబ్బు పై అవగాహన పెంచుకోవాలి

### దువ్వూరు మండల వైద్యాధికారులు



**దువ్వూరు, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** స్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా పంట పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కొట్టాలు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది.ఈ పురుగు కాటు వేసిన చోట నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుంది మరియు తీవ్రమైన జ్వరం వస్తుంది ప్రధాన లక్షణాలు క్రింద తెలిపిన విధంగా ఉంటాయి 5 రోజులకంటే ఎక్కువ జ్వరం, శరీరంపై నల్ల మచ్చ/ఎస్కార్, తలనొప్పి, శరీర నొప్పులు, శ్వాసలో ఇబ్బంది, బలహీనత వంటి లక్షణాలు ఉంటాయి.దీనిని నిర్ధారించడానికి రక్త పరీక్ష అవసరం పడుతుంది, ఈ జబ్బుకు చికిత్స డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజీథ్రోమైసిన్ మందులతో పూర్తిగా నయం అవుతుంది, జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణం వైద్యుని సంప్రదించాలి, ఇళ్ల చుట్టూ శుభ్రత, ఎలుకలను నియంత్రించాలి (ఎలుకలు మైట్‌కు వాహకాలు) స్క్రబ్ టైఫస్ మానవుల మధ్య పాకదు వ్యాధి చిగ్గర్ కాటు ద్వారానే వస్తుందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల మండల ప్రభుత్వ వైద్యాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మాలేపాటి రవీంద్ర నాయుడు



**కావలి, డిసెంబరు 07, వుదయం న్యూస్:** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలెపాటి రవీంద్ర నాయుడు పరామర్శించారు. ఆదివారం ఆయన పెద్దపుత్తేడు పంచాయతీ మాజీ ఎంపీటీసీ బత్తల రవికి కడుపులో ఇన్ఫెక్షన్ చేరి నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది. అలాగే మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడుని మరియు మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు మాలేపాటి లోకేష్ ను దగదర్తిలోని వారి స్వగృహం వద్ద కలిసి పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది. . దగదర్తి మండల పెద్దపుత్తేడు పంచాయతీ మాజీ ఎంపీటీసీ బత్తల రవి అనారోగ్యంతో నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు మాలేపాటి లోకేష్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు.




## రోడ్లు నిర్మాణం, డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలి

### సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** నగరంలోని స్థానిక వీకర్ సెక్షన్ కాలనీ నాలుగు రోడ్ల కూడలిలో సిపిఎం న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నగర నాయకులు ఎస్ శ్యామల, శాఖ కార్యదర్శి రహిమాన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు ఎన్ అలివేలు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ప్రధాన రోడ్డు బళ్లారి రోడ్డులోని ఎల్లమ్మ గుడి నుండి వాసు హోటల్ వరకు ఉన్న ప్రధాన రహదారి పెచ్చులు పెచ్చులు లేచి చీలిపోయి అనేకమంది యాక్సిడెంట్లు అవ్వడానికి కింద పడి దెబ్బలు తగిలించుకోవడానికి కారణమైంది. అలాగే తెల్ల బిల్డింగులు పచ్చ బిల్డింగులు పార్క్ ఏరియా, నేదర్ కాలనీ మట్టి పని కార్మికుల ఏరియాలో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు లేకపోవడం సూర్యనారాయణ నగర్ లో డ్రైనేజీ నిర్మాణం కల్వర్టుల నిర్మాణం, నేతాజీ హౌసింగ్ కాలనీ, డిష్ ఏరియాలో భారీగా వర్షపు నీరు చేరి వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్నాయని అధికార పార్టీ నాయకులు గానీ, అధికారులు కానీ పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో దాదాపు 40000 మంది జీవిస్తున్న కనీసం స్మశాన వాటికకు స్థలం కేటాయించలేదని ఆరోపించారు. వేలాదిమంది సొంత ఇల్లు లేక సంవత్సరాలు తరబడి గుడిసెలలో మగ్గుతున్నారని వారందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను ఇవ్వాలని, సొంత ఇల్లు లేని పేదలందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు సెంట్లు స్థలాన్ని వెంటనే మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి నిధులను శాంక్షన్ చేయాలని, అనేక మంది అర్హులైన పేదలకు వృద్ధాప్య వికలాంగ వితంతు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే డిసెంబర్ 15వ కార్పొరేషన్ ని ముట్టడించవలసి వస్తుందని హెచ్చరించారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి 14వ తేదీ లోపు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జమ్మన్న, సత్యం, అనసూయ జయమ్మ అబ్దుల్లా ఈరన్న తిమ్మన్న మహేష్ సు లోచన మహేశ్వరి గోహార్ పాషా సహదాబి సాలమ్మ కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో మాలేపాటి నరేష్ భేటీ



**కావలి, డిసెంబరు 07, వుదయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ ను ఆదివారం అమెరికాలోని డల్లాస్ నందు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు మాలేపాటి నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కాసేపు సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగిందని తెలియజేశారు.



# త్వరలోనే దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్

- మంత్రి కందుల దుర్గేష్
- దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని భరోసా





**నిడదవోలు డిసెంబర్ 7 ఉదయం ప్రతినిధి** దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని, త్వరలోనే దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 66వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ మాసోత్సవానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పలువురు దివ్యాంగులకు తినిపించారు. ఈ సందర్భంగా అన్ని అవయవాలు బాగుండి ఏమీ చేయలేని వారిని ఉదహరిస్తూ దివ్యాంగుడైన ర్యాలి శివ డాక్టరేట్ సాధించడం పట్ల మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత పత్రాన్ని అందించి ప్రశంసించారు. అనంతరం దివ్యాంగుల కోసం కృషి చేస్తున్న శివ చేస్తున్న కృషిని అభివర్ణిస్తూ ఘనంగా సత్కరించారు. శివ సాధించిన డాక్టరేట్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల కోసం చేసిన సేవలను గుర్తిస్తూ మదర్ థెరిస్సా అవార్డు పొందిన వంగా కృపా వరప్రసాద్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్ కేటాయించలని పలువురు చేసిన విజ్ఞప్తి మేరకు తాను మున్సిపల్ అధికారులతో మాట్లాడాలని, అతి త్వరలోనే మంజూరు అవుతుందని భరోసానిచ్చారు. ఇప్పటికే రెండు మూడు గుర్తించామని, అందులో ఒకటి కేటాయిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. దివ్యాంగుల్లో అపారమైన శక్తి సామర్థ్యం, అంతులేని ఆత్మస్థైర్యం ఉంటుందని, అవకాశాలు ఇస్తే ప్రతి ఒక్కరు అద్భుతాలు సృష్టించగలరని వారిలో ధైర్యం నింపారు. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనబరుస్తూ రాణిస్తున్నారని పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- మంత్రి కందుల దుర్గేష్
- విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంత్రి దుర్గేష్
- కేవీపీఎస్ చర్చ్ పేట యూత్ ఆధ్వర్యంలో 200 మందికి దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి



**నిడదవోలు డిసెంబర్ 7 వుదయం ప్రతినిధి** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోగలిగితే అదే ఆయనకు నిజమైన నివాళి అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని (డిసెంబర్ 6) పురస్కరించుకొని కేవీపీఎస్ చర్చ్ పేట యూత్ పెద్దల ఆధ్వర్యంలో నిడదవోలు చర్చ్ పేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. నిరంతరం నిడదవోలు పరిశుభ్రత కోసం పాటు పడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనిది అని, అంబేద్కర్ విగ్రహం ముందు వారిని సన్మానించడం తనకు సంతృప్తినిచ్చిందని మంత్రి దుర్గేష్ అన్నారు. అనంతరం జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులకు, చర్చ్ పేట ఒంటరి మహిళలకు, వృద్ధులకు శ్రీ బూరుగుపల్లి లక్ష్మి పతి గారి జ్ఞాపకార్థం మరికొంత మంది దాతల సహకారంతో 200మందికి చలి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కేవీపీఎస్ చర్చ్ పేట యూత్ ను అభినందించారు. కార్యక్రమంలో ఏపీ నేషనల్ హెల్త్ మిషన్ నాయకులు, సీఐటీయు నాయకులు కామ్రేడ్ దిద్దే దయామణి, సీఐటీయు నాయకులు కామ్రేడ్ గంటి కృష్ణ జీ డానియల్, జగ్జీవన్ రామ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బైపే రాజేశ్వర రావు, జన విజ్ఞాన వేదిక నాయకులు వై. పైడియ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టీ చిరంజీవి, బి. నాగేశ్వర రావు డి. సుబ్రహ్మణ్యం, పెయింటర్స్ యూనియన్ నాయకులు పి చినబాబు, యు. ప్రభాకర్, టీ ముత్యాల రావు, టీ సుధాకర్, గండి శేఖర్ యూత్ నాయకులు టీ నానీ, టీ నంగాల రాజు, లెనిన్ దాకే కృష్ణ,యు. మోషే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో ఆదివారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి దొంతు మురళీకృష్ణ టీచర్ల ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు, విద్యార్థి అనాధ శరణాలయం లోని అనాధ విద్యార్థిని విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వారి ఆరోగ్యాన్ని కాంక్షించి నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు 30 విద్యార్థి అనాధ శరణాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు 20 దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిటి హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ ట్రెజరర్ దొంతు బాలాజీ రోటరీ ఐ హాస్పిటల్ ట్రెజరర్ టీ బాల సూర్యరావు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు కొవ్వూరు అశోక్ రెడ్డి బీసీ సమాఖ్య సభ్యులు రమేష్ రాజు అమర్నాథ్ మెడికల్స్ అధినేత ఎం గోపాలకృష్ణ నైట్ షెల్టర్ నిర్వాహకులు దేవదాసు సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రాఘవ చంద్రబాబు మణికంఠ కార్తికేయ విద్యార్థి అనాధ శరణాలయం నిర్వాహకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి మేడం ప్రశాంతి నిరుపేదలు మరియు అనాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్నూలు జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడిగా వై నాగేశ్వరరావు ఏకగ్రీవంగా మూడవసారి ఎన్నిక

**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూల్ నగరం సి క్యాంపు సెంటర్ నందుగల ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం భవనంలో ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశం వై నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రమేష్ బాబు ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఖాదర్ బాషా నంద్యాల అధ్యక్షుడు, ఏపీ ఎన్జీవో జిల్లా సెక్రెటరీ జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డ్రైవర్ల అంతా కలిసి ఏకగ్రీవంగా వై నాగేశ్వరరావు మూడవసారి కర్నూలు జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ నాగేశ్వరరావు చాలా చిత్తశుద్ధితో అధ్యక్ష పదవిని గతంలో చేయడం మనమందరం చూశమన్నారు. నాగేశ్వరరావుకు మళ్ళీ అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషకరమన్నారు. ఆయన సారథ్యంలో జిల్లాలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం లో ఉన్న సమస్యలను తీర్చగల నాయకుడు అన్నారు.

ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు మరింత కష్టపడి పని చేస్తానన్నారు.ముఖ్యంగా మాజీ ఎంపీ టిజీ వెంకటేష్, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కు రుణపడి ఉంటామన్నారు ఎందుకంటే ఈ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భవనమును వారు నిర్మించడం జరిగిందన్నారు. అందువలన ఈ భవనంలో పేదవాళ్ల వివాహాలు కూడా జరుగుతాయన్నారు మేము కూడా భవనం ను పెళ్లిళ్లకు అడిగిన వెంటనే ఇస్తామన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉండే ప్రభుత్వ డ్రైవర్ల సంఘం యొక్క సమస్యలు చాలా ఉన్నాయి వాటిలో ముఖ్యంగా ప్రభుత్వం వెహికల్స్ ను కొనాలన్నారు మరియు ఖాళీగా ఉన్న ప్రభుత్వ డ్రైవర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి కచ్చితంగా తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మక్బూల్, లక్ష్మన్న, గౌస్ బాషా, అంజన్ బాషా, దాదాభాష, రమేష్ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల అందరూ పాల్గొని ఈ సమావేశంలో విజయవంతం చేశారు.

## అయ్యప్ప స్వామి ఇరుముళ్ళు కార్యక్రమంలో విక్కుర్తి



**అవనిగడ్డ డిసెంబర్07 (వుదయం ప్రతినిధి):** నాగాయలంక మండల పరిధిలోని నాలి గ్రామంలో అయ్యప్పస్వామి మాలదారుల ఇరుముళ్ళు కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలి గ్రామంలో శ్రీ మణికంఠ శక్తిపీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఇరుముళ్ళు కార్యక్రమం అయ్యప్ప స్వామి నామస్మరణల నడుమ ఘనంగా జరిగింది. ఇరుముళ్ళు కార్యక్రమంలో విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొని భక్తి శ్రద్ధలతో తిలకించి అయ్యప్ప స్వామి మాలదారుల ఆశీస్సులు అందుకున్నారు. ఇరుముళ్ల కార్యక్రమానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాస్ ను ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు అలాగే అయ్యప్ప స్వామి మాలదారులు ఘనంగా సన్మానించి, జ్ఞప్తికను అందించారు. విక్కుర్తి శ్రీనివాస్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు స్వామి మాలదారులు ఆకాంక్షించారు. గ్రామ ప్రముఖులు విశ్వనాథపల్లి రాములు, కొప్పనాతి నాంచారయ్య, విశ్వనాథపల్లి బాబురావు, నాయుడు వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ భూ శంకరరావు, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు , విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీను, హరి కిరణ్, నవీన్, పున్నయ్య చౌదరీ లతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## సేవే మార్గంగా కొత్త ప్రయాణానికి ఆరంభం

### కడప ఆర్డీవో జాన్ఇర్విన్

**కడప, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** నర్సింగ్ అంటే ఉద్యోగం కాదని సేవ ని భావించి,ప్రతి రోగిని ఒక కుటుంబంలాగ భావించి ముందడుగు వేయాలని కడప ఆర్డీవో జాన్ఇర్విన్ స్పష్టం చేశారు. ఆదివారం కడప నగరంలోని సోనియా, విజయ నర్సింగ్ కళాశాలల విద్యార్థుల వీడ్కోలు సమావేశం చైర్మన్ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కడప ఆర్డీవో మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా మీ సేవతో ప్రపంచాన్ని కొంచెం మెరుగ్గా చేయవచ్చన్నారు. రోగుల ముఖాల్లో చిరునవ్వులు, వారి కుటుంబాల్లో మార్పులు వచ్చేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉంటుందన్నారు. జ్ఞానంతో పాటు మానవత్వం నేర్పిన మీ గురువులకు కృతజ్ఞతలు తెలిపేలా మీ విధి నిర్వహణ ఉండాలన్నారు. దేశ విదేశాలలో నర్సింగ్ ఎంతో విలువ ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవడమే నీ లక్ష్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ సంఘ సేవకుడు రాజారత్నం ఇజాక్ మాట్లాడుతూ పవిత్రమైన వృత్తిలోకి అడుగుపెడుతున్న శుభవేళ మీలో మానవత్వం మరింత మెరుగ్గా ఉండాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ నాయక్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు సీఎం రెడ్డి గౌర్ల, అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ చైర్మన్ లోకేష్ తదితరులు మాట్లాడుతూ కళాశాలలో అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి విద్యతోపాటు క్రిమికల్ డ్యూటీలో పేషెంట్ల చిరునవ్వులు ఇవే మీ జీవితానికి దిశ చూపించి ఉంటాయని, ఆ దిశగా మీ సేవలో ప్రపంచానికి అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో జాన్ ఇర్విన్, ఇజాక్, లోకేష్ లను కళాశాల యాజమాన్యం సత్కరించింది ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులకు జ్ఞాపకాలు అందించగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరీ శివప్రసాద్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం ఓబులేష్ యాదవ్ బంజారా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ రాథోడ్, ఉపాధ్యాయులు నరసింహ బాబు, పెట్లు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యలో నిరంతర శోధన అవసరం




మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ



**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** కె.యంసి లో ప్రోస్టేట్ క్యాన్సర్ పై సీఎంఇ..ఏ.డి.యం.ఇ & మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ.. వైద్య విద్యలో నిరంతరం శోధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్,కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ సూచన చేశారు. ఆదివారం స్థానిక మెడికల్ కాలేజీ లోని లెక్చరర్ గ్యాలరీలో యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రోస్టేట్ క్యాన్సర్ పై సీఎంని నిర్వహించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సియం.లో ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా సీఎంలు నిర్వహించడం ద్వారా నాలెడ్జి ని అప్డేట్ చేసుకోవచ్చునని తెలిపారు. ప్రారంభ దశలోనే ప్రోస్టేట్ క్యాన్సర్ ని గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఏ.డి.యం.ఇ, హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రోస్టేట్ క్యాన్సర్ కు ఉత్తమ వైద్యం అందిస్తున్నామని పురుషులు ప్రోస్టేట్ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ముత్యశ్రీ మాట్లాడుతూ 60 సంవత్సరాలు వయసు దాటిన పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ సాధారణంగా మారిందని అయితే సర్జరీ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ యూరో ఆంకాలజిస్ట్ డాక్టర్ సేపూరి బాల రవితేజ మాట్లాడుతూ ప్రోస్టేట్ క్యాన్సర్ లాప్రోస్కోపీ విధానంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాయలసీమ మొత్తంలో ఒక్క కర్నూలు జి. జి. హెచ్ లో జరుగుతున్నాయని పేర్కొంటూ ప్రోస్టేట్ క్యాన్సర్ లో ఉన్న సర్జరీ విధానాల గురించి వివరించారు. అపోలో హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ సంజయ్ అడ్డాల మెటాస్టాటిక్ ప్రోస్టేట్ క్యాన్సర్ పై అవగాహన కలిగించారు. స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, డా. శివ ప్రసాద్ లు ప్రోస్టేట్ క్యాన్సర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వైద్యులు ప్రముఖ యూరాలజిస్టు లు డాక్టర్ ఏవీఎస్ రెడ్డి డాక్టర్ సీతారామయ్య డాక్టర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు విజనరీ-2025 అవార్డు

**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :**విద్యా విభాగంలో అనేక సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందిస్తూ విద్యార్థుల్లో నైతిక, సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి కృషి చేసినందుకు గాను ఆదివారం నాడు నంద్యాల జిల్లా వెలుగోడు నిర్వహించిన కార్యక్రమంలో విజనరీ-2025 అవార్డు ను యు.ఎస్.ఏ అమెజాన్ ప్రాడక్ట్ మేనేజర్ జి.వి. రామమోహన్ రెడ్డి చేతుల మీదుగా కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ అందుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీశైలం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపాల్ ను అభినందించారు.



## రౌడీయిజం చేస్తే ఇక కటకటాల్లోకే ...

### ఎస్సై మహ్మద్ హనీఫ్

**పొదలకూరు డిసెంబర్ 7 (వుదయం ప్రతినిధి)**జిల్లాలో రౌడీయిజం చేసే వారిపై ఉక్కు పాదం మోపేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ అజిత వెజెండ్ల ఇటీవల కాలంలో జిల్లాలో జరుగుతున్న కొన్ని సంఘటనలను ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఉపేక్షించేది లేదని కఠిన చర్యలకు పూనుకున్నారు. రౌడీయిజం,దౌర్జన్యాలు చేస్తే ఇక కటకటాల్లోకి వెళ్లేలా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.రౌడీయిజం, గంజాయి మాఫియాను అరికట్టడంలో ప్రజా ప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందించడంతోపాటు కఠినంగా వ్యవహరించాలని ఇప్పుడికే సూచనలు ఇవ్వడంతో పోలీస్ శాఖ ముందడుగు వేస్తోంది.అందులో భాగంగా పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ హనీఫ్ మండలంలోని రౌడీ షీటర్లకు ఇక ముందు సరియైన పద్ధతిలో నడుచుకోవాలని అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాధ కృష్ణ,కానిస్టేబుళ్ళు మోహన్,శ్రీనువాసులు,సిబ్బంది,పాల్గొన్నారు.




## క్రమశిక్షణ, నిజాయితీకి మారుపేరు క్రిష్ణారెడ్డి

### న్యాయవాదిగా సేవలందించడం గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు కోర్టు నందు సీనియర్ న్యాయవాదిగా సేవలందించిన స్వర్గీయ ఎస్. క్రిష్ణారెడ్డి సేవలకు గుర్తుగా కోర్టు లోని బార్ అసోసియేషన్ లో ఆయన చిత్ర పటం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి నీతిగా నిజాయితీగా 64 సంవత్సరాలు న్యాయవాదిగా సేవలందించడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు.సీనియర్ న్యాయవాది మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు సలహాలు ఇచ్చి వారిని ప్రోత్సహించారని చెప్పారు. అలాగే ఆయన మనవడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చిన్న చిన్న విషయాలలో సైతం సమయ పాలనను ఖచ్చితంగా పాటించేవారని, క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఇతరులకు సహాయం చేయడంలో ముందుండే వారని చెప్పారు. ఆయన నేర్పిన క్రమశిక్షణ వల్ల ఈ రోజు మేము మంచి స్థాయికి రాగలిగామని చెప్పారు.అలాగే చిత్ర పటం ఆవిష్కరణ చేసినందుకు బార్ అసోసియేషన్ కు కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు చెప్పారు. ఇదే కార్యక్రమంలో మరో సీనియర్ న్యాయవాది గంగిరెడ్డి చిత్ర పటం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయ మూర్తులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రామ చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఇ.వి.సుధాకర్ రెడ్డి ,ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలపై 16న సీసీఎల్ఏ ఆఫీస్ దగ్గర మహాధర్నా

- వీఆర్ఏలు భారీగా తరలి రావాలి
- ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య పిలుపు



**కడప, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీ ఆర్ ఏ) లు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న మంగళగిరి లోని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ)ఆఫిస్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన కడపలో మీడియాతో మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రామాలలో 20,000 మంది పైచిలుకు వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. దాదాపు 54 శాఖలకు సంబంధించి విధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నామని, విధులు ఎక్కువ జీతాలు తక్కువ అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని, నామినీ లుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా యువగళం పాదయాత్రలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం కొలువుదీరినప్పుడు నుంచి ఇప్పటివరకు మంత్రులకు, రాష్ట్రస్థాయి అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా వీఆర్ఏల సమస్యల పైన స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16న మంగళగిరిలో సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ముందస్తు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు

ఆకుమల్ల ప్రణయ్ కుమార్






**కడప, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్టమస్.యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తున్నారు భక్త జనులు. డిసెంబరు 25వ తేదీ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా జరుపుకుంటారు. మరి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ సందర్భంగా ఆకుమల్ల ప్రణయ్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- నవంబర్ నెలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు
- 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం
- 9 మందిని అరెస్టు
- జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో పహారా
- వివరాలు వెల్లడించిన ఏస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్
- గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలపాలి




**కడప, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** కడప సూపర్ డెంట్ అఫ్ పోలీస్ కార్యాలయం లో నేడు ఆదివారం జిల్లా ఏస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ మీడియా ప్రకటన లో మాట్లాడుతు..... చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నవంబర్ నెలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడులు గురించి వివరించారు. గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించి 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం చేసుకుని 9 మందిని అరెస్టు చేసిమన్నారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగంపై జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో పహారా....కడప నగరం తో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని పాడుబడ్డ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించేందుకు అవకాశం ఉన్న 180 ప్రదేశాలను ( హాట్ స్పాట్స్) గుర్తించి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ఈగల్, నార్కోటిక్ కంట్రోల్ సెల్, పోలీసు అధికారులు సంయుక్తంగా నిఘా ఉంచుతూ దాడులు చేస్తున్నారు.స్కూల్స్, కళాశాలలో 11 విద్యా సంస్థల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించమన్నారు.నివారణ..నిఘా..నియంత్రణ అనే లక్ష్యంతో చర్యలు చేపట్టమన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు లేదా గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### బెట్టింగ్ కు పాల్పడుతున్న 8 మందిని అరెస్ట్

క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు....జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి రూ.16,84,000 స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జూదమాడుతున్న మొత్తం 222 మందిని అరెస్టు చేసి రూ. 5,93,150 నగదు స్వాధీనం చేసుకున్నమని, అలాగే మట్కా నిర్వాహకులపై దాడులు చేసి మొత్తం 19 మందిని అరెస్టు చేసి రూ. 64,520 నగదు స్వాధీనం చేసుకున్నమని అలాగే కోడిపందేలు ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి రూ. 6,500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లు, చెడు నడత కలవారు, అనుమానితులు, పాత కేసుల్లో ఉన్నవారికి కౌన్సిలింగ్..... చట్టవ్యతిరేక కార్యకలాపాలు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టమన్నారు.

### నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు

జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లలో 580 మందికి కౌన్సిలింగ్ నిర్వహించమన్నారు. మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది మైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్.....జిల్లాలోని 5 సబ్ డివిజన్లలో నవంబర్ నెలలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది పిల్లలు, వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. మరోసారి మైనర్లకు వాహనాలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించమన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు, జరిమానా విధింపు.... హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్నమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు నమోదు చేసి రూ.93,585 జరిమానా విధించడం జరిగిందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లను తీసివేసి అధిక శబ్దాలు చేస్తూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలకు చెందిన 100 కు పైగా సైలెన్సర్లను రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేశమన్నారు. బహిరంగ మద్యపానం పై దాడులు.... బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 354 మందిపై కేసులు నమోదు చేశమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 149 మందిపై కేసులు నమోదు చేశమన్నారు. మోటార్ వాహన చట్టం (ఎం.వి యాక్ట్) ఉల్లంఘించిన వాహనదారులకు 6527 కేసులు నమోదు చేసి రూ.16,16,515 జరిమానా విధించడం జరిగిందన్నారు.జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారమివ్వాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



## ఘనంగా అయ్యప్ప పడి పూజ

**చింతూరు, డిసెంబర్ 07 వుదయం న్యూస్ :** శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో 18 సోపానాల దేవతల అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద అయ్యప్ప మాలధారణ చేసినటువంటి భక్తులు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చింతూరు ప్రాంతంలో అయ్యప్ప మాల ధారణ చేసి శబరిమల వెళ్లే తరుణంలో భాస్కర్ గురు స్వామి ఆధ్వర్యంలో పదునేట్టంబడి పూజా కార్యక్రమం వేద పండితులు రాకేష్ శర్మ వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగింది. చింతూరు మోతుగూడెం కుంట కునవరం నుండి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామీ భక్తులు పాల్గొని అయ్యప్ప పడిపూజ ని ఘనంగా చేశారు. అయ్యప్ప స్వామికి నెయ్యభిషేకాలు, పూలాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు చేసి ఘనంగా పడిపూజ నిర్వహించారు. కూనవరం నుండి శ్రీను స్వామి, సాయి స్వామి అయ్యప్ప గానాలతో అలరించారు. భజన బృందం గానానికి అయ్యప్ప భక్తులు పెడాతుల్లి ఆడి పాడి భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు హిందూ భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా ఎన్ ఎమ్ఎమ్ యస్ పరీక్షలు : డీఈఓ

**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** నేషనల్ మీన్స్ –కం –మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. ఆదివారం నగరంలోని బి. క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించడమైనది. జిల్లాలో 4124 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 3960 మంది హాజరయ్యారు. ఇందులో 164 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షకు 96 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 20 ఏర్పాటు చేయడమైనది. కర్నూల్ లో ఆరు ఆదోని 9 పత్తికొండ లో 9 కేంద్రాలు ఉన్నాయి. అన్ని కేంద్రాలలో పరీక్ష సజావుగా జరిగింది. ఇది జాతీయ ఆదాయ మరియు ప్రతిభ ఆధారిత వేతన పథక పరీక్షగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారత ప్రభుత్వం నిర్వహించే ఈ పరీక్షకు 8వ తరగతి విద్యార్థులు స్కాలర్షిప్ కోసం రాస్తారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి నెలా స్కాలర్‌షిప్ అందుతుంది.

## సోమవారం నగరపాలకలో పిజిఆర్‌యస్

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా https://Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.



## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

- రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**కర్నూలు డిసెంబర్ 7 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ డిసెంబర్07 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ మండలం, పులిగడ్డ గ్రామానికి చెందిన ఇరిగేషన్ ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా మరణించారు.. ఈరోజు ఉదయం వారి నివాసం వద్ద వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు.. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ (లచ్చి), సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.




## మహిళలపై దాడులను ప్రభుత్వం నియంత్రించాలి

### మహిళా సంఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మడివి శ్రీదేవి

**చింతూరు డిసెంబర్ 07 వుదయం న్యూస్;** మహిళల పట్ల జరుగుతున్న హింసాత్మక దాడులు అత్యాచారాలు నియంత్రణ చర్యలను ప్రభుత్వం వేగవంతం చేయాలి. మహిళా సంఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మడివి శ్రీదేవి డిమాండ్ చేశారు. మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మహిళ హింస అంశంపై చింతూరు స్థానిక బాలికల కళాశాల హాస్టల్ విద్యార్థులు మరియు కేజీబీవీ పాఠశాల జరిగిన సెమినార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థినుల సమాజంలో మహిళల పట్ల జరుగుతున్నటువంటి హింసపై అవగాహన ఉండాలని చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతి ప్రదేశంలో హింస కు గురవుతున్నారని నేడు మహిళల పట్ల జరిగే హత్యలు హత్యచారాలకు ప్రధాన కారణం అయినా మద్యాన్ని ఈనాడు ప్రభుత్వాలు ఆదాయం ప్రధాన మార్గంగా విచ్చలవిడిగా మద్యం షాపులకు బార్లకు లైసెన్సులు ఇస్తూ గ్రామీణ ప్రాంతంలో సైతం బెల్ట్ షాపులు ఉండటంతో ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని విస్తృతంగా మధ్యమా అందుబాటులోకి రావడంతో పాటు అనేక నియంత్రించిన మారకద్రవ్యాలు కూడా ప్రజల్లోకి వస్తున్నాయని వీటి ఫలితంగా యువతరం తప్పుదావని నడుస్తుందని ప్రభుత్వం మద్యాన్ని నియంత్రంచడంలో నిర్లక్ష్యం ఫలితంగానే సమాజంలో మహిళల పట్ల అనేక గోరాలు జరుగుతున్నాయని అన్నారు అంతే కాకుండా ఈరోజు వినోదాన్ని పంచే చిత్ర పరిశ్రమ సైతం అశ్లీలతను పెంచి పోషిస్తున్నాయని అనేక రకమైనటువంటి అశ్లీల వెబ్సైట్లు అందుబాటులోకి రావడం నియంత్రణ కోల్పోతున్న పరిస్థితి ఉందని ప్రభుత్వం వీటిని నియంత్రించడం ద్వారానే మహిళలకు రక్షణ ఏర్పడుతుందని అన్నారు, ఈనాడు మహిళలపై జరిగినటువంటి ఘటనలపై ప్రభుత్వం కంటి తుడుపుగా కొన్ని కేసులు మాత్రం పెట్టి ఘటన జరిగినప్పుడు మాత్రమే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కానీ ఆ సమస్యకు మూల కారణమైనటువంటి మద్యాన్ని మత్తు పదార్థాలను నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు అంతేకాకుండా మహిళల పట్ల ఇన్హాత్మకంగా అత్యాచారాలకు వ్యవహరించినటువంటి నిందితులపై శిక్షణ విధించడం కానీ విచారణ నిర్వహించడం గాని చాలా నామమాత్రంగానే ఉంటుందని మహిళలపై జరిగే ఘటనపై ఫాస్ట్ ట్రాక్ విచారణ నిర్వహించి శిక్షలు విధించాలని అంతేకాకుండా ప్రతి పబ్లిక్ ప్రదేశంలో మహిళలకు రక్షణకు పర్యవేక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మరియు రక్షణకు టోల్ ఫ్రీ వేగవంతం చేసి అందుబాటులో ఉంచాలని అన్నారు ఈ సందర్భంలో విద్యార్థులతో మాట్లాడుతూ మహిళ అక్షరాస్యత ఈనాటికీ తక్కువ నే ఉందని నేటి బాలలు రేపటి ఉన్నత విద్యావంతులుగా తయారై ఉన్నత స్థానాల్లో ఎదగాలని పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు గొప్ప పేరుని తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రతి బాలిక ఉన్నత చదువు ద్వారానే సమాజంలో జరిగే హింసపై ఎదుర్కొనటానికి సంపూర్ణ స్వేచ్ఛను సాధించగలుగుతుందని రాబోయే తరానికి మహిళ హింస లేని సమాజాన్ని స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పేసి పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకులు ముర్రం రంగమ్మ చింతూరు మండల కార్యదర్శి బట్ట రాములమ్మ నాయకులు మల్లం సుబ్బమ్మ తాటికొండ జయలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు.

## కొండాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన కమిటీకి మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు

- ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు
- అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం
- ఆలయ అభివృద్ధికి, దేవస్థానం కమిటీకి మంత్రిగా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ


**నిడదవోలు డిసెంబర్ 7 ఉదయం ప్రతినిధి** ఆదివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో కొలువైన శ్రీ కొండాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు ఆలయ నూతన చైర్మన్,ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో శ్రీ కొండాలమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గా బొబ్బిలి దుర్గారావు, డైరెక్టర్లు గా టి. దుర్గాదేవి, టి. ఆంజనేయులు, కే. దొరబాబు, జె. శ్రీను, బి. నాగ త్రివేణి, టి. సీతా రామలక్ష్మి, భావన ధర్మ శేఖర్, పెద్దింటి విజయలక్ష్మి, డివివి రమణ( అర్చక ఎక్స్ అఫీషియో మెంబర్ ) తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందేందుకు దేవస్థాన కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంతో ప్రాశస్త్యమున్న ఈ ఆలయ అభివృద్ధికి, దేవస్థానం కమిటీకి మంత్రిగా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచే తల్లి కొండాలమ్మ తల్లి అన్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఎన్నికలకు ముందు కొండాలమ్మ దర్శనం చేసుకున్న తాను అమ్మ ఆశీర్వాదం, ప్రజల అభిమానంతో ఎమ్మెల్యేనై అనంతరం మంత్రిని అయ్యానన్నారు. సౌమ్యుడు, దాన గుణం ఉన్న వ్యక్తి బొబ్బిలి దుర్గారావు దేవస్థాన కమిటీ చైర్మన్ గా పనిచేసేందుకు నూటికి నూరు శాతం అర్హులని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.

రాబోయే రోజుల్లో కానూరు గ్రామాన్ని, నిడదవోలు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కానూరు– ఉసులుమర్రు రోడ్డు సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని, అదే రోడ్డు పనులను పెరవలి వరకు పొడిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 16 నెలల కాలంలో రూ. 3 కోట్ల పై చిలుకు ముఖ్యమంత్రి సహాయ నిధులు (సీఎంఆర్ఎఫ్ ) నియోజకవర్గ ప్రజలకు అందించామని, మరీ ముఖ్యంగా కానూరు గ్రామానికి అత్యధికంగా అందించినట్లు మంత్రి వెల్లడించారు.

ప్రజా రాజధాని అమరావతిని గత ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని మంత్రి దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వ నేతలు నీరుగార్చారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో తిరిగి రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టామని, పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ వివరించారు. వాటిని పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన మూడు పార్టీల కలయికతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పరుగులు పెడుతోందన్నారు. కూటమిలో అందరూ ఐకమత్యంగా ఉండి రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి కారకులవుదామన్నారు.

నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అడిగిన వెంటనే రాష్ట్రంలోనే తొలిసారి నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 11 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తద్వారా నియోజకవర్గంలో పుంత రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపడతామన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఆర్ అండ్ బి నిధులతో చేపట్టిన చివటం రోడ్డును చూసి స్థానిక ప్రజలు ధన్యవాదాలు చెప్పారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు, అది ప్రజలకు సత్ఫలితాలు అందించినప్పుడే రాజకీయ నాయకుడిగా తమకు సంతృప్తి కలుగుతుందని అన్నారు. నిడదవోలు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా ఇచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు చెబుతూ త్వరలోనే ఆ హోదాలో పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆర్ఓబి నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రిగా పనిచేయడం తనకు దొరికిన అదృష్టమని మంత్రి దుర్గేష్ అన్నారు.





## ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిసైన్ గ్రాండ్ ఓపినింగ్

**విజయవాడ డిసెంబర్ 7 (వుదయం ప్రతినిధి) :** –అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిసైన్ గ్రాండ్ ఓపినింగ్ విజయవాడలోని బెంజ్ సర్కిల్ వద్ద అత్యంత వైభవంగా ఈరోజు ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమం లో అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకే యుగంధర్ ఈ ఇంటర్నేషనల్ స్కూల్ అతి త్వరలోనే మంచి గుర్తింపు పొందాలని బచ్చు వెంకనాథ్ కి శుభాకాంక్షలు తెలిపారు.. వీరితో పాటు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్ఐగా షేక్ మహబూబ్ భాషా



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్ఐ గా షేక్ మహబూబ్ భాషా నియమితులయ్యారు.2020 బ్యాచ్ కు చెందిన ఆయన స్వస్థలం నంద్యాల టౌన్ బీ టెక్ ( ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) చదివారు.పీ ఎస్ఐ గా కర్నూల్ జిల్లాలోని హోలగుండ పోలీస్ స్టేషన్ లో 5 నెలలు పని చేశారు.తర్వాత మొదటి పోస్టింగ్.. కర్నూలు జిల్లాలోని ఆలూరు పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ ఇటీవల కడప వీఆర్ కు బదిలీ అయ్యారు.కడప నుంచి ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.

## ఆట్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగ కీర్తన



**అట్లూరు, డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అట్లూరు ఎస్సైగా నాగ కీర్తన బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా అలా మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, మాదక దవ్యాలకు పాల్పడితే వారిపై ఉక్కు పాదం మోపుతామని ఆమె అన్నారు.

## కానూరు-ఉసులుమర్రు సిసి రోడ్డు పనులు ప్రారంభం

- రూ. 3 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణం
- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం

**నిడదవోలు డిసెంబర్ 7 వుదయం ప్రతినిధి** రూ. 3 కోట్ల వ్యయంతో నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని కానూరు–ఉసులు మర్రు సిసి రోడ్డు పనులను మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ప్రారంభించారు. రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రొక్లెన్ ను నడిపారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లకు సరికొత్త రూపు రానుందని, ఎన్నో ఏళ్లుగా వాహనదారులు పడుతున్న కష్టాలకు చెక్ పడుతుందని మంత్రి అన్నారు.



# శివాలయ నిర్మాణానికి 21116 విరాళం



**కోరుట్ల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి) ;**
కోరుట్ల పట్టణ అయ్యప్ప ఆలయ ఆవరణలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి కోరుట్ల పట్టణానికి చెందిన కన్నె స్వామి అయిండ్ల గణేష్ అనూష దంపతుల కుమారుడు చిరంజీవి రిషి జన్మదిన సందర్భంగా 21116 విరాళంగా సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శివాలయానికి భక్తులు తమకు తోచిన విధంగా సహాయాన్ని అందించాలని కోరారు అలాగే తేదీ 13 12 2025 శనివారం ఉత్తర నక్షత్ర వేడుకల సందర్భంగా అయ్యప్ప గిరి ప్రదక్షిణ నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి తోపాటు అయ్యప్ప దీక్షా స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు




♦ **జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి);**
ప్రజల్లో రేషన్ కార్డు కలిగిన నిరుపేద ప్రజలకు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఉచిత కంటి ఆపరేషన్లు చేశారు జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ సంయుక్తంగా జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 21 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు మందులు పంపిణీ చేశారు ఓవైపు ప్రజా సమస్యల పరిష్కారాలలో నియోజకవర్గ అభివృద్ధి పై నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తనలోని నేత్ర వైద్యుడి సేవలను అందించాలనే తపన తో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తుంటాడని సన్నిహితులు అంటున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ విజయ్ చెట్ పెల్లి సుధాకర్ జంబర్తి శంకర్ రాజేశ్వర్ రెడ్డి ములాసపు మహేష్ కొలగాని సత్యం సురేష్ శరత్ రావు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ఏనుగుల రాజు వంశీ బాబు ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజ లో జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి) ;**
కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిండ్ల గణేష్ నివాసంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు ఇట్టి పడిపూజ కార్యక్రమం లో పాల్గొని అయ్యప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృప కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్య



ప్ప దీక్ష స్వాములు ఆయిండ్ల గణేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించండి



♦ **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు**

**కోరుట్ల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి) ;**
ఈనెల 11వ తేదీన జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను సర్పంచులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు కోరారు ఆదివారం కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముక్కెర నర్సు లింబాద్రి కి మద్దతుగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామాలు మరింత అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించడం వలన అభివృద్ధి సాధ్యమవుతుందని కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇట్టి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో జువ్వాడి కృష్ణారావు తో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రెండవ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ప్రారంభం



♦ **ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి) ;**
జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో పవన్ కరాటే అకాడమీ ఆద్వర్యంలో 2వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్ కి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించగా వారిని సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే శిక్షణ తో ఆత్మ రక్షణ ఏకాగ్రత కలుగుతాయని హర్యానా స్పోర్ట్స్ పాలసీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు ముఖ్యమంత్రి కరాటే రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి కరాటే సమస్యలు చదువులో ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు తదితర అంశాలపై వారి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని పాల్గొనడం చాలా ముఖ్యం అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి ఏడివి రాజిరెడ్డి కుసరి అనిల్ కోటేశ్వర రావు వంశీ బాబు కరాటే మాస్టర్ లు లింగన్న శ్రీనివాస్ అరుముల్ల పవన్ గంగాధర్ పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల

# ప్రచారంలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**కోరుట్ల డిసెంబర్ ,07 (వుదయం ప్రతినిధి) ;**
కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామంలో ఆదివారం నియోజకవర్గంలోని వివిధ హోదాల పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్య విషయాలపై చర్చించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శివరాత్రి గంగవ్వ రాజారెడ్డిని సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించి ప్రజల పక్షాన నిలిచే పరిపాలనకు తమ పూర్తి మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా కార్యకర్తలందరిలో నూతన ఉత్సాహం నింపారు ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థులను గెలిపించండి



♦ **రజాక్**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 7 ,(వుదయం ప్రతినిధి);**
కాంగ్రెస్ పార్టీ బలపరచిన రుద్రంపూర్ అభ్యర్థి బానోత్ కేస్లీ బ్యాట్ గుర్తు, గౌతంపూర్ అభ్యర్థి బానోత్ అనూష బ్యాట్ గుర్తు వీరి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరియు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రా రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీషులతో రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ, గౌతంపూర్ అభ్యర్థి బానోత్ అనూష గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి యూనియన్ శ్రేణులు ఎంతో ఉత్సహం తో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి);**
కాంగ్రెస్ పార్టీ బలపరచిన ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయితీ అభ్యర్థి హలవత్ రుక్మిణి మరియు వార్డు మెంబర్లు గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరియు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఎన్నికల ప్రచారం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రా రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీషులతో ప్రశాంత్ నగర్ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డ్ సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి యూనియన్ శ్రేణులు ఎంతో ఉత్సహం తో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో పాల్గొన్నవారు. సర్పంచ్ అభ్యర్థి హలవత్ రుక్మిణి, కనకరాజు, కె. నాగేశ్వరావు, కృష్ణారావు, ఎం. నాగేశ్వరావు, కె. శివ, సత్యనారాయణ,వంకాడోత్ లక్ష్మి శ్రీరామ్, నర్సింహా, రఘురామ్, రమేష్. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫ్లాగ్ మార్చ్

♦ **సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**

**కోరుట్ల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి);**
ఈనెల 11వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి ఏ రాములు పర్యవేక్షణలో కోరుట్ల మండలం నాగుల పేట సంగెం మోహన్ రావు పేట చిన్న మెట్పల్లి మాదాపూర్ గ్రామాల్లో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం పలు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ ప్రజల్లో భద్రతా విశ్వాసాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి రామచంద్రం నవీన్ శ్రీధర్ రెడ్డి లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసే



దిశగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు గ్రామస్తులకు ఎన్నికల నియమావళి గురించి తెలియజేసి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ లు చిరంజీవి రామచంద్రం కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# జగ్గాసాగర్ ఎన్నికల ప్రచారంలో సురభి నవీన్ కుమార్

♦ **కార్యకర్తల తెలిపే తన గెలుపు అన్న సురభి నవీన్ కుమార్**

**కోరుట్ల డిసెంబర్ 07, (వుదయం ప్రతినిధి) ;**
మేట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ ప్రస్తుత గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోగ గంగాధర్ ని బారి మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ నా కార్యకర్తల గెలుపే నా గెలుపు అంటూ కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాల్లో ప్రచారం చేస్తూన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఇట్టి ప్రచారంలో సురభి నవీన్ కుమార్ తోపాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యల

# పరిష్కారానికి కార్యాచరణ సమావేశం



♦ **టీపీసీఏ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 07,(వుదయం ప్రతినిధి) ;**
పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సమావేశం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు ఆదివారం జిల్లా టిపిసీఏ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందరయ్య కళా భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగే ఇట్టి సమావేశంలో పెన్షనరీ బెనిఫిట్స్ పీఆర్సీ డిఏ బకాయిలు తదితర పెండింగ్ సమస్యల పై 33 జిల్లాల తమ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాల్లో చర్చలు జరిపి కార్యాచరణ నిర్ణయం చేస్తారన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసీ హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ దిండిగాల విఠల్ కట్ట గంగాధర్ అరిగెల విజయలక్ష్మి బొబ్బటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ స్మరణ

# ఆధ్యాత్మిక ద్వారానే శాంతి మానసిక ప్రశాంతత



♦ **ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి) ;**
జగిత్యాల రెడ్డి కన్వెన్షన్ హాల్ లో శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే మహాభారత ప్రవచన మహాయజ్ఞం 2వ రోజు కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవాన్ స్మరణ ఆధ్యాత్మిక ద్వారానే శాంతి మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు బ్రాహ్మణ వాడ లో రామాలయం వద్ద ధ్యాన మందిరం నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందని మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలన్నారు హిందువుగా జన్మించినందుకు గర్విస్తూ మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే విషయంలో తన వంతు బాధ్యత గా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ టివి సూర్యం కుసరి అనిల్ కోటేశ్వర రావు వంశీ బాబు గంగాధర్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు

# సేవా సంఘం నూతన భవన ప్రారంభం



♦ **ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 07 ,(వుదయం ప్రతినిధి) ;**
జగిత్యాల పట్టణ శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సేవా సంఘం నూతన భవనాన్ని (బీరయ్య గుడి హనుమాన్ వాడ) ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పట్టణ నలు వైపుల మార్కెట్ లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు రైతులకు చాలా ఉపయోగంగా మారిందన్నారు పట్టణంలో ప్రతి వార్డులో సిసి రోడ్డు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తనకు పోచమ్మ వాడ హనుమాన్ వాడ ప్రజలు మెజారిటీ అందించారన్నారు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు పట్టణంలో 9 మంది మున్నూరు కాపు సభ్యులకు కౌన్సిలర్ అవకాశం ఇచ్చి గెలిపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్ కూతురు పద్మ (శేఖర్) కూసరి అనిల్ కూతురు రాజేష్ సంఘం అధ్యక్షులు సుధాకర్ ప్రధాన కార్యదర్శి బూసి వెంకట రెడ్డి ఉపాధ్యక్షులు జున్ను సంతోష్ శేఖర్ కోశాధికారి తిరందాస్ లింగా రెడ్డి మధుకర్ మాజీ అధ్యక్షులు తిరందాస్ శంకర్ బూసి శంకర్ జిలకర నారాయణ లింగారెడ్డి శ్రీనివాస్ బుసి విజయ్ మణి కూతురు నరేందర్ అయ్యేరి రాజాం జున్ను రమేష్ నాగరాజు వాసు పురెళ్ల గోపాల్ పాలకుర్తి ప్రభాకర్ శ్రీను రాజు మధు ఏనుగుల కిషన్ రాజు నలువాల గంగారెడ్డి చిగురు మనోజ్ సుతారి సత్తమ్మ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ దిగ్గజం, గ్రాండ్ మాస్టర్

# ఇరిగేసి అర్జున్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి




♦ **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాసరావు**

**హనుమకొండ, డిసెంబర్ 07, (వుదయం జిల్లా ప్రతినిధి) :**
జేరుసలేం మాస్టర్స్ చెస్ చాంపియన్షిప్ టైటిల్ సాధించిన హనుమకొండ వాసి, చెస్ దిగ్గజం, జీఎం ఇరిగేసి అర్జున్ ను నేటీ యువ క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మం డపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 17 బాలబాలికల చెస్ టోర్నీ ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఈవీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హనుమకొండ నగరానికి చెందిన చెస్ దిగ్గజం అర్జున్ అతి చిన్న వయస్సులోనే జీఎం అర్హత సాధించడంతో పాటు అంతర్జాతీయ వేదికల్లో సత్తాచాటి ఓరుగల్లు కీర్తి, ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయడం అభినందనీయమని కొ "నియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిపలుకుతుందన్నారు. నేటి యువత సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా వారి మనస్సును చదువులతో పాటు క్రీడల వైపు మళ్లించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఒక్క రోజు పాటు నిర్వహించిన చెస్ టోర్నీలో 60మంది ఇబాలబాలికల పాల్గొనడం జరిగిందన్నారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల మూడో వారంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలబాలికల బెస్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా అతిథులు, నిర్వహకులు విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్లు డి. ప్రేమ్సాగర్, డి. వైశాలి, రజనీకాంత్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 07(వుదయం జిల్లా ప్రతినిధి) : మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చీరల శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెండు రోజులు నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్. విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు. రిక్రియేషన్ మ్యాథమెటిక్స్ ప్రదర్శనలో ఎస్ నైసీ,వి మధుప్రియ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ ప్రదర్శనలో సిహెచ్ ఆమని కె సాత్విక రెండవ బహుమతి, ఎమర్జింగ్ టెక్నాలజీలో శ్రేయాస్ దేవనాథ్,సి హెచ్ నిషిత్ రెడ్డి మూడో బహుమతి పొందినట్లు తెలిపారు.సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆవిష్కరణలు చేయడంలో సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి డైరెక్టర్ ఆకుతోట రాజ్కుమార్ అభినందనలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నేతవత్ రాజు



రాయపర్తి, డిసెంబర్ 7(వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జితురాం తండ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుగులోత్ సతీష్,వినీత్ కుమార్, గణేష్, రాజేందర్, శ్రీకాంత్, వికాస్, దేవేందర్, మహేష్,ప్రవీణ్, సతీష్, సాయి, శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ స్వప్న విజయ్, గుగులోత్ రవి, నేతావత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందిని కారుని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు



మధిర, డిసెంబర్ 7(వుదయం. ప్రతినిధి): స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల, అధికారులు పోలీసులు వాహనాల తనిఖీ వేగవంతం చేశారు.ఆదివారం మల్లారం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించాలని ప్రచారం చేసేటందుకు మల్లారం వెళ్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని కారును ఎన్నికల అధికారులు ఆపి వాహనాన్ని తనిఖీ చేశారు.

## బీరపల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా రావూరి చిన్న వెంకటేశ్వరరావు



వేంసూర్ డిసెంబర్ 7 (వుదయ ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేగళ్ల ప్రసాద్ రెడ్డి మందపాటి అంభోజమ్మ కార్యకర్తల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రావూరి చిన్న వెంకటేశ్వరరావు వార్డ్ నెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అడసర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ వేశారు. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చేస్తానని తెలిపారు.

## పేట వాసులకు మక్తల్ లో ఘన సన్మానం



మక్తల్ డిసెంబర్7( వుదయం ప్రతినిధి)మక్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన నారాయణపేట వాసులకు ఆలయ కమిటీ ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. బ్రహ్మోత్సవాలలో ఆదివారం నాలుగవ రోజు కావడంతో స్వామిని దర్శించుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మిత్ర బృందం వారి మిత్ర బృందం బాలాజీ గౌడ్,వింజమూర్ జగదీష్, రవీంద్రనాథ్, చెన్నకేశవులు యాదవ్, స్థానిక న్యాయవాది ఆడేం శ్రీనివాసు ఉన్నారు.పడమటి ఆంజనేయ స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేయించి ఆ దేవుని ఆశీర్వాదంతో పాటు పురోహితుల,ట్రస్ట్ సభ్యుల చేత సన్మానాలు అందుకున్నారు.

## సర్పంచ్ అభ్యర్థి హసీనాభానొ అక్బర్ ఖాన్ ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 07(వుదయం జిల్లా ప్రతినిధి ): మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి హసీనా భానొ అక్బర్ ఖాన్ ఆదివారం తన కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో, క్రైస్తవ సోదరులు ప్రార్థన చేసే చర్చ్ లో, బట్టి కొట్టు ప్రాంతంలో ఇసుక క్వారీ వద్ద ప్రజలను కలిసి తమ అమూల్యమైన ఓటును తమకే వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి హసీనా భానొ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని అన్నారు గతంలో మహాదేవపూర్ సర్పంచ్ గా పాలన కొనసాగించిన సమయంలో గ్రామంలో అభివృద్ధికి సంబంధించి చాలా మార్పులు చేశానని అదే తరహాలో గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజాహిద్ ఖాన్,గడ్డం స్వామి, నిన్నెలా గట్టయ్య, చాంద్, మెహరాజ్, మసూద్ అలీ, చక్రధర్,దాగం సంతోష్ కుమార్, తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వృత్తి పట్ల అంకితభావం, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహ్మద్ సలీంకి సత్కారం



మధిర, డిసెంబర్ 7(వుదయం ప్రతినిధి) వృత్తి పట్ల అంకితభావం, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా గత మూడు దశాబ్దాలుగా పనిచేసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం నుండి నవంబర్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు మహ్మద్ సలీం టి ఎస్ యు టి ఎఫ్ నాయకులు కలసి పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఎ.వినోద రావు లు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి,ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది,ఈ సమాజానికి ఉత్తమ పౌరులను అందించి విలువైన సేవలందించారన్నారు.ఆంగ్ల భాష ఉపాధ్యాయులుగా సలీం హిందీ భాష ఉపాధ్యాయునిగా వారి సతీమణి షంషాద్ బేగం లు ఇరువురు ఉపాధ్యాయ వృత్తిలో విలువైన సేవలుఅందిస్తున్నారని కొనియాడారు.టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు,ఈ.వీరయ్య లు మాట్లాడుతూ సంఘ సభ్యునిగా ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు సంఘాన్ని అంటిపెట్టుకొని ఉన్నారన్నారు. సామాజిక స్పృహతో సంఘం నిర్వహించే అనేక కార్యక్రమాలకు ఆర్థికంగా, హార్దికంగా చేయూతనిచ్చారన్నారు. సంఘం పట్ల ప్రేమ,అభిమానంతో సంఘం పిలుపులు విజయవంతం చేయటం లో కీలక పాత్ర పోషించారన్నారు.ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ప్రాథమికోన్నత పాఠశాల జాలిమూడి ప్రధానోపాధ్యాయులు చిలక ఆనంద్ సునీల్ కుమార్, మండల నాయకులు మహ్మద్ రఫీ, కాజా సునిత, జిబిఎంఎస్ రాణి, డి కవిత, జి విజయలక్ష్మి, చెడే రాణి, మల్ల రాజు, లంక నాగేశ్వరరావు, షేక్ లాల్ అహ్మద్, వి కొండలరావు, బి రమేష్, డి మహేంద్ర కుమార్, పఠాన్ బాజిఖాన్, నిమ్మగడ్డ. గోపీచంద్, పెంటి రాంబాబు,గుర్రం శ్రీను తదితరులు ఉన్నారు.

## పల్లె పోరుకు ఊపందుకుంటున్న ప్రచారం




లక్షెట్టిపేట, డిసెంబర్ 7(వుదయం ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపి స్తుండడంతో పల్లెల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయా లంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. తాను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అనేక వాగ్దానాలు గుప్పిస్తు న్నారు.వ్యవసాయ పనుల కోసం పొద్దంతా రైతులు, మహిళలు ఇళ్లల్లో ఉండడం లేదు. దీంతో అభ్యర్థులు తెల్లవారు జాము ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు నిత్యం. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సర్పంచ్ అభ్యర్థులు పూర్తిగా ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు.. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు తమ మద్దతుదారుల తరుపున ప్రచారాలను ప్రజల మ ధ్యన గడుపుతూ వారి మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇంటింటా ప్రచా రం నిర్వహిస్తూ తమను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఓటర్లను వివరిస్తున్నారు. మధులతో ప్రచారం నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లను చేసుకుంటు న్నాడు. గ్రామాల్లో జట్ల జారీగా నాయ కులు, కార్యకర్తలు ఒక్కో ప్రాంతాన్ని ఎంచు కుంటూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో వివిధ పార్టీల మద్దతున్న భ్యర్థులు పోటీ పడుతున్నారు. ఒకరికి మించి మరొకరు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆక ట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. విమర్శలు, ప్రతిని మర్శలతో 10 గంటల పాటు ప్రజల మధ్య గడుపుతు న్నారు. ఉదయం 6 గంటలకే ప్రజల్లోకి వెళుతున్న నా యకులు రాత్రి పదింటికి గాని ఇళ్లు చేరడం లేదు. పం చాయతీ ఎన్నికలు ఈ నది 11,14,13 తేదీలో మూడు విడుతలుగాఉన్నాయి. మొదటి విడుత ప్రచారానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థులు ప్రచార హోరు పెంచారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కష్టపడుతూనే ఉన్నారు. అల్పాహారం ముదలుకొని రాత్రి భోజనం వరకు ప్రజల తోనే కానిస్తున్నారు. ప్రధాన పార్టీల మద్దతున్న అభ్యర్థుల మధ్య విపరీతమైన పోటీ ఉన్న కారణంగా గెలుసే లక్ష్యంగా ఎవరికి వారే ముమ్మర పోరాటం చేస్తున్నారు.మంచిర్యాల నియోజక వర్గంలోని మొదటి విడుత ఎన్నికలు జరుగుతున్న హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ మద్దతిస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. గ్రామాల్లోనూ విద్యావంతులైన యువత అధికంగా ఉండటంతో తమ గ్రామాలను అభివృద్ధి పయనంలో నడిపించేందుకు సరియైన అభ్యర్థినే సర్పంచ్ గా ఎన్నుకోవాలనే నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి



జన్నారం, డిసెంబర్ 7 (వుదయం విలేకరి) జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఏసిపి ప్రకాష్ పరిశీలించారు. ఆదివారం రోజున దేవునిగూడెం,కామన్ పల్లి,కవ్వాల్ గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అలాగే ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని తొలగించండి గత నెలలో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు



నారాయణపేట డిసెంబర్7( వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని శాంతినగర్ వీధిలో మున్సిపల్ ఖాళీ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని అ వార్డువాసులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై గత నెల 10వ తేదీన కలెక్టర్ కు,7వ తేదీన మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. నెలరోజులు గడుస్తున్నా అక్రమ నిర్మాణాన్ని అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు సెలవు దినం ఉండడంతో ఆదివారం నాడు వారు ఈ అక్రమ నిర్మాణ పనులను జోరుగా కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు.

## చౌడవరంలో జగన్నాథం దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



వేంసూర్ డిసెంబర్ 7 (వుదయం ప్రతినిధి )మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో సిద్దినబోయిన వీర్రాజు,అప్పారావు తండ్రి జగన్నాథం ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారితో పాటు గొర్ల సత్యనారాయణ రెడ్డి, లక్కనబోయిన నాగేశ్వరరావు, నల్లెబోయిన చిన్న కృష్ణ, నూనె హరిబాబు యాదవ్, కొత్తగుండ్ల మహేష్, కొప్పుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## చౌడవరం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నల్లి బోయిన అంజమ్మ



వేంసూర్ డిసెంబర్ 7 (వుదయ ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని చౌడవరంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్ల సత్యనారాయణ రెడ్డి గాయం రాంబాబు కార్యకర్తల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నల్లిబోయిన అంజమ్మ వార్డ్ నెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎర్రగుంట పాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ వేశారు. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చేస్తానని తెలిపారు.

## వైభవంగా లడక బజారు అయ్యప్ప మాలదారుల ఇరుముడులు



మధిర, డిసెంబర్ 7(వుదయం ప్రతినిధి) మధిర లడక బజార్ లో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆదివారం లడక్ బజార్ అయ్యప్ప భక్త బృంద మాలదారులు అయ్యప్ప స్వామి సన్నిధానమునకు వెళ్ళుటకు చెరుపల్లి శ్రీధర్ స్వామి( చిన్నారి) గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టించుకున్నారు. లడక్ బజార్ కి చెందిన 30మంది అయ్యప్ప మాల దీక్ష చేపట్టి 41 రోజులపాటు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో దీక్ష కొనసాగించి అయ్యప్ప సన్నిధానం శబరిమల మరియు పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రయాణమయ్యారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ కొనసాగిన ఇరుముడి కార్యక్రమంలో అయ్యప్ప మాలాదారుల బంధువులు,మిత్రులు భారీ ఎత్తున పాల్గొని ఇరుముడిలో బియ్యం వేసి స్వాములకు పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు అయ్యప్ప మాలదారులు వలిశెట్టి శ్రీనివాసరావు స్వామి, సంగు సత్యనారాయణ స్వామి,బోర్ర శ్రీనివాస్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారుమల్లు నందిని కారుని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు.మధిర,డిసెంబర్ 7(వుదయం. ప్రతినిధి): స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల, అధికారులు పోలీసులు వాహనాల తనిఖీ వేగవంతం చేశారు.ఆదివారం మల్లారం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించాలని ప్రచారం చేసేటందుకు మల్లారం వెళ్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని కారును ఎన్నికల అధికారులు ఆపి వాహనాన్ని తనిఖీ చేశారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం





నారాయణపేట డిసెంబర్7( వుదయం ప్రతినిధి)ప్రజల సమస్యలను తెలుసుకోవడం, పరిష్కరించడంలో భాగంగా నేడు సోమవారం 8వ తేదీన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు, పిర్యాదుదారులు ఫోన్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్ 0850 6281182 కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు ఫోన్ చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



వెల్దండ డిసెంబర్ 7 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ముటుపూరి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముటుపూరి కమలమ్మ నారాయణ దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో భగవద్గీత పారాయణ సమితి హరిచంద్ర ఆధ్వర్యంలో భక్త బృందం 18 పర్యాయాలు గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పఠించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మట్ట వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, శశి పాల్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులకు గీతా పారాయణ భక్త బృందానికి శాలువాలు కప్పి, భగవద్గీత బుక్కులను అందజేశారు.

# అతి తక్కువ రోజుల్లో వేగంగా బరువు తగ్గాలంటే అల్లం మరియు జీలకర్ర డికాషన్ తాగాల్సిందే



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): సాధారణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్ గా , అందంగా ఉండాలని కోరుకుంటారు. నాజూకైన ఫిగర్ తో అందమైన డ్రెస్సు వేసుకోవాలని సూచిస్తారు. కానీ అనుకోకుండా కొద్దికొద్దిగా శరీరంలో ఫ్యాట్ చేరడం జరిగితే ఆందోళన చెందుతారుడైట్ , వ్యాయమం, మరియు వర్కౌట్స్ అనేవి దినదిన చర్యకు చాలా ఉపయోగపడుతాయి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న ఉరుకులపరుగుల జీవితంలో ఇటు ఇంటిపని, అటు ఆఫీస్ పని బ్యాలెన్స్ చేసుకోకుంటే జిమ్ కు వెళ్ళాలంటే కొంచెం కష్టమే అవుతుంది. అలాగే ఉదయం వ్యాయామాలు చేయడం అంటే టైమ్ సరిపోడం లేదని సాకులు చెబుతుంటారు.అంతే కాదు, రోజువారి జీవితంలో డైట్ కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. బిజీ షెడ్యూల్స్ లో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో ఎక్స్ ట్రా ఫ్యాట్ చేరి మరింత ఎక్కువ లావు అవ్వడం జరగుతుంది.డైటరీ వెయిట్ లాస్ సప్లిమెంట్ తీసుకోవడం వల్ల కొన్ని సైడ్ ఉంటాయి. అందువల్ల ఎక్స్ ట్రా కిలోల బరువు తగ్గించుకోవడానికి న్యాచురల్ రెమెడీస్ ను అనుసరించడం మంచిది. ఈ న్యాచురల్ రెమెడీస్ లో జీలకర్ర, అల్లం కొన్ని అద్భుతాలను చేస్తాయి .ఈ రెండూ పదార్థాలు వంటగదిలో సులభంగా అందుబాటులో ఉంటాయి. వీటి ప్రయోజనాలు, వెలకట్టలేనివి, లెక్కపెట్టలేన్ని ఉన్నాయి. కానీ ఈ రెండింటి కాంబినేషన్ వల్ల కొద్ది రోజుల్లోనే బరువు తగ్గవచ్చు.జీలక్ర ప్రయోజనాలు :జీలకర్ర పసుపు పచ్చవర్ణంలో ఉంటుంది. పోపుదినుసుల్లో, మసాలా దినుసుల్లో ఇది ఒకటి. ఈ జీలకర్రలో ఔషధగుణాలు అధికంగా ఉన్నాయి. ఇంకా ఐరన్ క్యాల్షియంలు కూడా ఎక్కువ. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరంలో ట్యాక్సిన్ ను తొలగిస్తుంది. . కిడ్నీలు సరిగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇంకా..జీలక్ర ప్రయోజనాలు : 1.జీర్ణ శక్తిని పెంచుతుంది:జీలకర్రలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణ శక్తిపెంచుతుంది. హెమరాయిడ్స్ మరియు గ్యాస్ నివారిస్తుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. జీలక్ర ప్రయోజనాలు 2. వ్యాధినిరోధకతను పెంచుతుంది:జీలకర్రలో ఉండే విటమిన్స్ సి బ్లడ్ ప్రెజర్ లెవల్స్ ను తగ్గింస్తుంది, వ్యాధినిరోధకతను పెంచుతుంది. ఇన్ఫ్లమేషన్ తగ్గించి, ఒత్తిడి తగ్గిస్తుంది. 3. శ్వాస సంబంధిత సమస్యలను నివారిస్తుంది:4. చర్మ ఆరోగ్యానికి మెరుగుపరుస్తుంది:జీలకర్రలో ఉండే విటమిన్ ఇ యాంటీఏజింగ్, యాంటీఇన్ఫ్లమేటరీగా పనిచేస్తుంది. ఇది చర్మంలో స్కార్స్, మచ్చలు, మరియు మొటిమలను తొలగిస్తుంది. 5. నిద్రలేమి సమస్యను నివారిస్తుంది:జీలకర్ర జీర్ణక్రియను మెరుగుపరచడమే కాదు, మంతిమరుపు దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుంది. దాంతో నిద్రలేమి సమస్యలు కూడా తగ్గుతాయి. 6. యజీలకరలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి:జీలకర్ర కామన్ కోల్డ్, ఫ్లూ , బ్యాక్టీరియాతో వచ్చే వ్యాధులను నివారిస్తుంది. 7. డయాబెటిస్ ను నివారిస్తుంది. :జీలకర్ర లో కుమినాల్ డిహైడ్ అధికంగా ఉండటం వల్ల ఇది హైపోగ్లిసిమా తగ్గిస్తుంది. మరియు బ్లడ్ షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది. .8. క్యాన్సర్ నివారిస్తుంది:జీలకర్రలో విటమిన్ సి మరియు విటమిన్ ఎలు అధికంగా ఉండటం వల్ల వ్యాధినిరోధకతను పెంచి, యాక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గిస్తుంది. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.ఇవే కాకుండా ఇందులో ఉండే ఔషధగుణాలు మెటబాలిక్ రేటు పెంచి ఎక్స్ ట్రా కిలోల బరువు తగ్గిస్తుంది. బ్యాడ్ కొలెస్ట్రాల్ మరియు హార్ట్ డిసీజ్ రిస్క్ తగ్గిస్తుంది.. ఇక అల్లం గురించి తెలుసుకుందాం.. అల్లం ప్రయోజనాలు :పురాతన కాలం నుండి అల్లంను వంటలకే కాదు, ముఖ్యమైన ఔషధంగా ఆయుర్వేద మెడిసిన్ గా ఉపయోగిస్తున్నారు. అల్లంలో ఉండే న్యూట్రీషియన్స్ జీర్ణ శక్తిని పెంచుతుంది. వికారం తగ్గిస్తుంది. ఫ్లూ మరియు ఫీవర్ తగ్గిస్తుంది,కండరాల నొప్పి తగ్గిస్తుంది. వ్యాధులను నివారిస్తుంది.ఇంకా అల్లంలో యాంటీఇన్ఫ్లమేటీర గుణాలున్నాయి. ఇది ఓస్టియో ఆర్థ్రైటిస్ ను తగ్గిస్తుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ మరియు కొలెస్ట్రాల్ ను హార్ట్ హెల్త్ ను మెరుగుపరుస్తుంది.ముఖ్యంగా అల్లం మహిళకు ఎక్కువ ప్రయోజనాలను ఇస్తుంది. మెనుస్ట్రువ్ క్రాంప్స్ తగ్గిస్తుంది. రీసెంట్ గా జరిపిన పరిశోధనల్లో అల్లంలో యాంటీ క్యాన్సర్ గుణాలున్నట్లు కనుగొన్నారు. ఇది ప్యాంక్రియాటిక్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓవేరియన్ క్యాన్సర్ నివారిస్తుంది. చివరగా బ్రెయిన్ ఫంక్షన్ ను క్రమబద్ధం చేస్తుంది. మతిమరుపు తగ్గిస్తుంది.ఇవన్నీ కాకుండా అల్లం ఫ్యాట్ బర్న్ చేయడం లో గొప్పగా సహాయపడుతుంది. బెల్లీ చుట్టూ ఉన్న ఫ్యాట్ ను బర్న్ చేయడానికి సహాయపడుతుంది.రక్తప్రసరణ మెరుగుపరచడానికి ధమనులను విస్తరింపచేస్తుంది. శరీరంలో బాడీ హీట్ ను పెంచి 20 పర్సెంట్ ఫ్యాట్ ను కరిగిస్తుంది. అలాగే శరీరంను డిటాక్స్ ఫై చేస్తుంది. రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది.ఇప్పుడు బరువు తగ్గడానికి జీలకర్ర, అల్లం ఎలా ఉపయోగించాల తెలుసుకుందాం:జీలకర్ర లో ఉండే ఔషధగుణాలు, బాడీ ఫ్యాట్ ను తగ్గించాలంటే ? కావల్సిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ జీలకర్ర1-2 ఇన్చ్ అల్లం500 ఎం ఎల్ వాటర్? తయారుచేసే పద్ధతి:1. అరలీటర్ నీళ్ళలో ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర వేసి రాత్రంతా నీటిలో నానబెట్టాలి. 2. తర్వాతి రోజు ఉదయం జీలకర్రతో పాటు, నీళ్ళు కూడా స్టౌ మీద పెట్టి ఉడికించాలి. జీలకర్ర ఉడికే సమయంలో ఒక అంగుళం అల్లం కూడా బాగా మెత్తగా దంచి మరిగే నీటిలో వేయాలి. జీలకర్ర, అల్లం మిశ్రమాన్ని నీళ్ళలో బాగా ఉడకనివ్వాలి.

4. బాగా ఉడికిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి, ఈ డికాషన్ చల్లారనివ్వాలి. 5. ఇప్పుడు, ఒక గ్లాసులోనికి ఈ వాటర్ ను వడగట్టుకుని, ప్రతి రోజూ ఉదయం పరగడుపున తాగాలి.ఈ డికాషన్ ను పది రోజుల పాటు కంటిన్యూగా తాగితే తప్పనిసరిగా బెల్లీ ఫ్యాట్ ఇట్లే కరిగిపోతుంది.మరో పద్ధతి కూడా ఉంది, డిన్నర్ చేసే సమయంలో అల్లం, జీలకర్ర రెండూకలిపి తీసుకోవడచ్చు. అందుకు మీరు చేయాల్సిందల్లా..1-2 అంగుళం అల్లం2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం తీసుకోవాలి1 టీస్పూన్ జీలకర్ర పౌడర్క్యారెట్, బీన్స్, పచ్చిబఠానీలు వంటివి నాకు నచ్చిన వాటిని తీసుకోవాలి.హెల్తీ డిన్నర్ లో ఈ వెజిటేబుల్స్ అన్ని బాయిల్ చేసి, నీరు వడగట్టి, ఉడికించిన వెజిటేబుల్స్ మీద జీలకర్ర పొడి, నిమ్మరసం, అల్లం చిలకరించి మొత్తం మిశ్రమాన్ని బాగా మిక్స్ చేయాలి. దీన్ని డిన్నర్లో తీసుకుంటే వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుందికాబట్టి, అల్లం, జీలకర్రను ఉపయోగించి ఈ రెండు పద్దతులను కూడా క్రమం తప్పకుండా అనుసరిస్తే మీరు అనుకున్న వెయిట్ లాస్ లక్ష్యాన్ని చేరుకుంటారు, మంచి బాడీ షేప్ తో కనబడుతారు.

## మీరు గర్భవతిగా ఉన్నపుడు కడుపులో బిడ్డ రాత్రిపూట ఎందుకు కదులుతుందో తెలుసా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): కడుపుతో ఉన్నవారు లోపల వారి బిడ్డ కదలికలకు ఎప్పుడూ సంతోషపడుతూ ఉంటారు. ప్రతి శిశువు గర్భంలో ఉన్నప్పటికంటే, ప్రపంచంలోకి అడుగుపెట్టిన తరువాత చాలా భిన్నంగా మారుతుంది అనేది మనం గమనించాలి. మీరు ఏడు లేదా ఎనిమిదో నెలలో ఉన్నపుడు మీ శిశువు ప్రవర్తన, ఎంపిక నమూనాలను మీరు గమనించవచ్చని అమెరికన్ ప్రెగ్నెన్సీ అసోసియేషన్ వెల్లడించింది. సాధారణంగా, కదలిక అనేది ఏరోజు ఏ సమయంలో జరిగిన అది ఎంతో ఆనందంగా అనిపిస్తుంది.ఏడు నెలల గర్భధారణ సమయంలో మీ శిశువు సాధారణంగా ఎక్కువ సమయం నిద్రపోతూ ఉంటుంది. శిశువులు దాదాపు గంటకు 50 సార్లు కదులుతూ ఉంటె, 95% మగత నిద్రలో ఉంటారని నేటి సైకాలజీ చెప్పింది. నమూనా రోజువారీ మారుతూ ఉండవచ్చు, కానీ శిశువుకు జన్మనిచ్చే సమయానికి కదలికలు చాలా ఊహాజనితంగా ఉంటాయి.కొంతమంది శిశువులు రోజంతా చాలా ఉత్సాహంగా ఉంటారు అని అమెరికన్ ప్రెగ్నెన్సీ అసోసియేషన్ వారు సూచించారు. మీరు రాత్రి సమయంలో కదలికలను గమనించ గలరు గానీ పగటి సమయంలో ఎక్కువ గమనించలేరు. నెలలు గడవక ముందు లేదా మీరు స్థిరంగా ఉన్నపుడు కదలికలను అనుభవించలేరు. కొన్నిసార్లు మీ శిశువు ఎక్కిళ్ల రూపంలో చేసే చిన్ని కదలికలు మీరు గమనించక పోవచ్చు ఎందుకంటే మీరు ముందుగా కంగారుగా ఉంటారు కాబట్టి. కానీ శిశువు కదలికలు తీవ్రంగా ఉన్నపుడు లేదా శిశువు మిమ్మల్ని గట్టిగా తన్నినపుడు మీరు కదలికలను గమనిస్తారు.మీ శిశువు రాత్రులందు ఎక్కువ చలాకీగా ఎందుకు కనిపిస్తుందో వివరించడానికి ఒక కారణం ఉంది, ఏమిటంటే ఆ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండడం, అంటే ఆ సమయంలో ఎటువంటి పనీ చేయకుండా ఉండడం లేదా ఎటువంటి కదలికా లేకపోవడం వల్ల. పగలు, మీరు అటూ ఇటూ కదులుతూ ఉంటారు, మీ కదలికల వల్ల శిశువు దాదాపు నిద్రకు ఉపక్రమిస్తుంది. మీరు పడుకున్నపుడు, కదలికలు ఆగిపోతాయి, శిశువు తన చుట్టూ ఏమి జరుగుతుందా అని అటూ ఇటూ తిరగడం ప్రారంభిస్తుంది.అదికాకుండా, ఏడు నెలల గర్భధారణ సమయంలో ఫీటస్ శబ్దాలను గ్రహించడం ప్రారంభిస్తుంది, ప్రాధాన్యతలు చూపించడం ప్రారంభిస్తుంది. తల్లి గొంతును గుర్తించడం, ప్రాధాన్యతలు చూపించడం కూడా చేస్తుంది. మీ శిశువు చుట్టుపక్కల కొత్త గొంతును వింటే, మీ బిడ్డ మరింత ఉత్సాహంగా ఉంటుంది. మరోవైపు, సమయం కాని సమయంలో స్నాక్ లేదా స్నాక్ లో మీరు ఏమి తింటున్నారు అనేది కూడా మీ శిశువు గమనించడం అనేది మరో సామాన్య విషయం. మీ శిశువు ఆమ్నియోటిక్ ఫ్లూయిడ్ ద్వారా మీరు తినే పదార్థాల రుచులను కూడా గ్రహిస్తుంది. కఠినమైన రుచి ఉంటె, మీ బిడ్డ ఆ వాసనను గుర్తించడం నేర్చుకుంటుంది.మీ శిశువు రాత్రిళ్ళు ఎక్కువగా కదులుతూ ఉంటె ఏమీ బాధపడకండి, మధ్యరాత్రి సమయంలో కాసేపు నిదారుగా కూర్చోండి చాలు. మీ దైనందిన పనులను చేసుకోండి. మీ రోజువారీ కార్యక్రమాలతో పాటు మీ శిశువు స్పందిస్తుందా లేదా గమనించుకోండి.ఏవైనా తేడాలు ఉంటె గమనించండి. మీ ;శిశువు నిశ్శబ్దంగా ఉన్నాడని అనుకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదు. మీ బిడ్డ నిద్రపోయే విధానంలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలుసుకోవాలి. మీకు ఎప్పుడైనా భయంగా అనిపిస్తే, మీ వైద్యుని సంప్రదించి మాట్లాడడం మంచిది.

# కళ్ళ కింద ముడతలను తగ్గించుకోవడానికి 8 సహజ నివారణ పద్ధతులు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మచ్చలేని సౌందర్యాన్నే చాలా మంది కోరుకుంటారు. అయితే, కంటి కింద ముడతలు మీ ముఖవర్చస్సుని దెబ్బతీస్తాయి. అదృష్టవశాత్తు, కొన్ని సులభ పద్దతుల ద్వారా కంటి కింద ముడతల సమస్య నుంచి బయటపడవచ్చు. అవొకాడో, ఆలివ్, కొబ్బరి మరియు కాస్టర్ నూనెలు అలాగే పైనాపిల్, బొప్పాయి, ద్రాక్ష అవొకాడో వంటి పండ్లు అలాగే అలోవెరా, మెంతులు మరియు రోజ్ మేరీ వంటి హెర్బ్స్ వంటివి కంటి కింద ముడతలని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటిలో కొన్ని చర్మం దృఢత్వానికి ప్రధానమైన ఎలాస్టిన్ మరియు కొల్లాజిన్ ఉత్పత్తిని పెంపొందించడానికి ఉపయోగపడితే మరికొన్ని చర్మానికి అవసరమైనంత తేమని అందించడానికి ఉపయోగపడతాయి.అలాగే, మరికొన్ని చర్మ సౌందర్యానికి అవసరమైన ఏ, సీ, ఈ మరియు కే విటమిన్స్ ను అలాగే యాంటీఆక్సిడాంట్స్ ను కలిగి ఉంటాయి. తద్వారా ఫ్రీ రాడికల్ డేమేజ్ ను అడ్డుకుంటాయి. వీటిని వాడుతూనే మీరు కూడా కొన్ని జాగ్రత్తలను తీసుకోవాలి. స్మోకింగ్ ను మానేసి సన్ స్క్రీన్ను ఉపయోగించడం తప్పనిసరని గుర్తుంచుకోవాలి.కంటి కింద ముడతల గురించి మీరు అతిగా బాధపడే ముందు ఒక విషయాన్ని మీరు తెలుసుకోవాలి. ఈ ముడతలలో ఎక్కువ శాతం లాఫ్టర్ లైన్స్ అయి ఉంటాయి. ఇవన్నీ మీరు సంతోషంగా కొని తెచ్చుకున్నవేనని తెలుసుకుని ఆనందించండి. కంటి కింద ఉండే మరికొన్ని ముడతలు వయసు రీత్యా ఏర్పడినవి.

ఈ ప్రాంతంలో కొల్లాజెన్ అలాగే ఎలాస్టిన్ ఉత్పత్తి తక్కువగా ఉండటం వలన ముడతలు ఏర్పడతాయి. 20 దాటిన తరువాత చర్మం కొలాజిన్ మరియు ఎలాస్టిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. అందువలన చర్మం కొంచెం వదులుగా ముడతలుగా తయారవుతుంది. అలాగే, చర్మానికి తగిన తేమని అందించే గ్లైకోసామినోగ్లైకాన్స్ ఉత్పత్తి కూడా తగ్గిపోతుంది.బ్రాడ్ స్పెక్ట్రమ్ సన్ స్క్రీన్ ను వాడటం వలన హానికరమైన యూవీ రేస్ నుంచి మీ చర్మాన్ని మీరు సంరక్షించుకోవచ్చు. అలాగే తరచూ ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. స్మోకింగ్ కి దూరంగా ఉండాలి.కెమికల్స్ తో నిండిన అతి ఖరీదైన ఫ్యాన్సీ అండర్ ఐ క్రీమ్స్ ని వాడే బదులు ఈ 8 సహజ నివారణ పద్దతుల ద్వారా మీరు కంటి కింద ముడతలను తగ్గించుకోవచ్చు. 1. కాఫీ బీన్తాజాగా నూరిన కాఫీ బీన్స్ సువాసనలు ఎవరు ఆకర్షితులు కారు చెప్పండి? కాఫీ అనేది మీకు ఉత్సాహాన్ని అందించడంతో పాటు మీ చర్మానికి తగిన పోషణని అందిస్తుంది. కాఫీ ప్లాంట్ కు చెందిన ఫ్రూట్స్ (కాఫీ అరబిక)లో కలిగిన శక్తివంతమైన యాంటీఆక్సిడాంట్ మీ చర్మానికి ఫ్రీ రాడికల్స్ వలన కలిగిన డేమేజ్ ను తగ్గిస్తుంది. తద్వారా, ముడతలు, నల్లటి మచ్చలు, ఫైన్ లైన్స్ ను తొలగిస్తుంది. ఈ విధంగా మీ చర్మానికి సహజ నిగారింపుని కలిగిస్తుంది.ఆఎజ కాఫీ బీన్ ప్యాక్చక్కగా నూరిన కాఫీ బీన్ పౌడర్ ని వాడితే చర్మ సౌందర్యం దెబ్బతినదు. ఈ కాఫీ బీన్ పౌడర్ కి సమాన పరిమాణంలో కోకోని కలపండి. తగినంత తేనెని కూడా కలపండి. ఈ ప్యాక్ ని మీ ముఖంపై అలాగే మీ మెడపై అప్లై చేసి పదిహేను నిమిషాలపాటు అలాగే ఉంచండి. నార్మల్ వాటర్ తో ముఖాన్ని వాష్ చేసిన తరువాత మెత్తటి టవల్ తో మీ చర్మంపైన తడిని తుడవండి. 2. కొబ్బరి నూనెశరీరానికి అవసరమైనంత తేమని కొబ్బరి నూనె ద్వారా పొందవచ్చు. తద్వారా ముడతల సమస్య తగ్గుముఖం పడుతుంది. అవసరమైన యాంటీఆక్సిడాంట్స్ తో అలాగే ముఖ్యమైన విటమిన్స్ తో నిండిన కొబ్బరి నూనె మీ చర్మ సౌందర్యాన్ని కాపాడడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. తద్వారా చర్మానికి అవసరమైన తేనె అంది చర్మం నవయవ్వనంగా ప్రకాశిస్తుంది. కొబ్బరి నూనె యొక్క చర్మసంరక్షణ గుణాలను అందుకోవాలంటే మీరు కొబ్బరి నూనెతో మీ చర్మానికి తగిన మసాజ్ ని అందివ్వాలి. స్కిన్ పోర్స్ లోకి కొబ్బరి నూనె వెళ్లే విధంగా మసాజ్ చేయాలి. ఇలా చేస్తే చర్మంలో తేమ తగినంత ఉండటం వలన ముడతలకు అలాగే ఫైన్ లైన్స్ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.ఆఎజ కొబ్బరినూనె మరియు పసుపు మాస్క్ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె తీసుకుని అందులో ఒక చిటికెడు పసుపుని కలపండి.ఈ మిశ్రమాన్ని ముడతలపై అప్లై చేసి దాదాపు 20 నిమిషాల వరకు అలాగే ఉంచండి.ఆ తరువాత శుభ్రమైన నీటితో కడగండి.బాదం నూనె, యూకలిప్టస్ నూనె, చమోమైల్ లేదా కొబ్బరి నూనెలను వాడుకొని ముఖంపై అలాగే మెడపైనున్న ముడతలను తగ్గించుకోవచ్చు. 3. ఆలివ్ నూనె:ఆలివ్ నూనె కేవలం వంటలకు చక్కటి సువాసనలను అందచేయడానికి మాత్రమే కాదు మీ సౌందర్యానికి మెరుగులు దిద్దడానికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. ఐ బ్యాగ్స్ ని తగ్గించడంలో ఆలివ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది అనడంలో సందేహం లేదు. విటమిన్ ఈ మరియు కే లతో పాటు ప్రొటెక్టివ్ యాంటీఆక్సిడాంట్స్ ఆలివ్ నూనెలో పుష్కలంగా ఉండడం వలన ప్రీమెచ్యూర్ ఏజింగ్ సమస్యనుంచి మనల్ని మనం సంరక్షించుకోవచ్చు. కంటి కింద చర్మం తేమను త్వరగా కోల్పోతుంది. ఆలివ్ నూనె ని చర్మానికి అప్లై చేయడం వలన చర్మానికి అవసరమైనంత తేమ అంది చర్మం మృదువుగా కోమలంగా ఉంటుంది. మీ చర్మం యొక్క మృదుత్వాన్ని తిరిగి దక్కించుకోవడం కోసం కొన్ని చుక్కల నిమ్మరసాన్ని కూడా జతచేయండి.ఆఎజ ఆలివ్ ఆయిల్ ఫేస్ మసాజ్కొంత కొన్ని నిమిషాలపాటు ఆలా ఉంచండి.ఆ తరువాత శుభ్రమైన నీటితో కడగండి. మెత్తటి టవల్ తో తడిని తుడవండి.ఈ పద్దతిని తరచూ పాటించడం వలన ఆశించిన ఫలితాలు పొందగలరు.పెరుగు(యోగర్ట్)పెరుగు(యోగర్ట్) ఆరోగ్యకరమైన ఆహారమే కాదు అనేకరాల రూపాలలో మనకు డిజర్ట్స్ రూపంలో దర్శనమిస్తూ మన టేస్ట్ బడ్స్ ను సంతృప్తిపరచే ఆహారం కూడా. పెరుగుతో సలాడ్స్, స్మూతీస్, డిజర్ట్స్ వంటివి చేస్తారు. ఇలా ఎన్నో రకాలుగా పెరుగు మన ఆహారంలో భాగమైపోయింది. పెరుగులో లాక్టిక్ యాసిడ్ తో పాటు అల్ఫాహైడ్రాక్సీ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇవి చర్మం యొక్క మృతకణాలను తొలగించడంతో పాటు ఫైన్ లైన్స్ ని అలాగే ముడతలని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మీ స్కిన్ కేర్ రొటీన్ లో పెరుగుని గనక మీరు జతచేసినట్లైతే మీరు అద్భుతాలను గమనిస్తారు. పెరుగులోనున్న చర్మ సంరక్షణ గుణాలను స్వయంగా తెలుసుకుంటారు.ఆఎజ యోగర్ట్ ఫేస్ ప్యాక్ఒక టేబుల్ స్పూన్ యోగర్ట్ఒక టీస్పూన్ తేనెకొన్ని చుక్కల రోజ్ వాటర్ఈ పదార్థాలన్నిటినీ కలిపి ఒక మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేసుకుని 20 నిమిషాలపాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత శుభ్రమైన నీటితో కడగాలి.

ఈ ప్యాక్ వలన చర్మం కోమలంగా తయారవుతుంది. కంటి కింద ముడతలు తగ్గుముఖం పడతాయి. 5. గ్రేప్స్ద్రాక్షలో ఆరోగ్యానికి అవసరమైన గుణాలెన్నో ఉన్నాయి. అంతే కాదు, చర్మ సౌందర్యాన్ని పరిరక్షించే గుణాలు కూడా ద్రాక్షలో అనేకమున్నాయి. గింజలు ఉన్న ద్రాక్ష అయినా లేని ద్రాక్ష అయినా పోషక విలువలు మెండుగా ఉండే ఈ పండులో రెస్వెరట్రోల్ అనే యాంటీఆక్సిడాంట్ ఉంటుంది. ఇది కంటి కింద ముడతలను తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.ఆఎజ గ్రేప్ ఫేస్ మాస్క్అయిదు గ్రేప్స్ఒక టీస్పూన్ తేనె లేదా పెరుగుగ్రేప్స్ ని గుజ్జులా చేసుకుని అందులో తేనె లేదా పెరుగుని కలపండి. ముఖంపై ఈ మిశ్రమంతో మృదువుగా అప్లై చేసుకోండి. కాసేపటి తరువాత, గోరువెచ్చటి నీటిని తీసుకుని ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఇప్పుడు, గ్రేప్స్ కేవలం డిజర్ట్స్ కి లేదా వైన్ కి మాత్రమే పరిమితం కాదు కంటి కింద ముడతలని తగ్గించుకోవడానికి కూడా ఉపయోగపడతాయని తెలిసింది కదూ. 6. అలో వెరాఅలో వెరాలో సమర్థవంతమైన స్కిన్ రిపైర్ ప్రాపర్టీస్ కలవు. అందుకే, కంటి కింద ముడతలను తగ్గించడంలో అలోవెరా ప్రధాన పాత్ర పోషిస్తుంది. విటమిన్ సీ, ఈ మరియు బీటా కెరోటిన్ లు పుష్కలంగా కలిగిన అలో వేరే చర్మసౌందర్యాన్ని కాపాడడంలో అద్భుతమైన పనితనం చూపిస్తుంది. చర్మాన్ని మృదువుగా, కోమలంగా మార్చి తగిన నిగారింపుని



అందిస్తుంది అలోవెరా. అలోవెరాని నేరుగా చర్మంపై అప్లై చేయవచ్చు లేదా తేనెతోగాని పసుపుతో గాని కలిపి చర్మంపై అప్లై చేయవచ్చు. హైడ్రేషన్ ప్రాపర్టీస్ అలోవెరాలో పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, చర్మం పోగొట్టుకున్న దృఢత్వాన్ని తిరిగి పొందేందుకు అలోవెరా ఎంతగానో ఉపయోగపడుతుంది. తద్వారా అండర్ ఐ బ్యాగ్స్ ను అలాగే కంటి కింద ముడతలను తగ్గించుకోవచ్చు.ఆఎజ అలోవెరా ఫేస్ ప్యాక్2:1:4 నిష్పత్తిలో అలోవెరా, పెరుగు మరియు దోసకాయ రసాన్ని కలపాలి.ఈ మిశ్రమంతో చర్మంపై సర్క్యూలర్ మోషన్ లో 10 నిమిషాలపాటు మృదువుగా మసాజ్ చేయాలి.20 నిమిషాల తరువాత నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. 7. మిల్క్ పౌడర్మిల్క్ పౌడర్ లో సహజసిద్ధమైన ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ అయిన లాక్టిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది.

అందువలన, ఈ పదార్థం చర్మంపైనున్న మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. అంతే కాదు, చర్మం దృఢత్వానికి అవసరమైన కొలాజెన్ స్థాయిలను పెంపొందించే లక్షణం కూడా ఈ పదార్థంలో ఉంది. అందుకే, మిల్క్ పౌడర్ కేవలం ఎముకలను దృఢంగా ఉంచడంతో పాటు చర్మసంరక్షణకు కూడా ఉపయోగపడుతుంది.ఎజ మిల్క్ పౌడర్ ఫేస్ ప్యాక్ఒక టేబుల్ స్పూన్ మిల్క్ పౌడర్ఒక టీస్పూన్ తేనె లేదా రోజ్ వాటర్వీటన్నిటినీ ఒక బౌల్ లోకి తీసుకుని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడగాలి. కళ్ళ కింద ముడతలను తగ్గించుకోవడానికి 8 సహజ నివారణ పద్ధతులు 8. కుకుంబర్కుకుంబర్ అందించే చల్లదనాన్ని మీ కళ్ళు ఇష్టపడతాయి. యాంటీఆక్సిడాంట్ శాతం ఎక్కువగా ఉండడంచేత కుకుంబర్ మీ చర్మాన్ని దృఢంగా ఉంచడంతో పాటు కోమలంగా మృదువుగా కూడా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.ఆఎజ కుకుంబర్ మాస్క్కొంచెం పెరుగుతో కుకుంబర్ గుజ్జుని కలుపుకుని మిశ్రమంగా తయారుచేసుకోవాలి.ఈ గుజ్జును కళ్లు మూసుకుని కంటిపైన సున్నితంగా అప్లై చేసుకోవాలి.20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి.ఆ తరువాత చల్లటి నీటితో శుభ్రపరచాలి.ఈ పద్దతిని వారానికి ఒకటి లేదా రెండు సార్లు ప్రయత్నించాలి.

## నడుం నొప్పా.. ఇలా చేస్తే నో టెన్షన్..!

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): నడుం నొప్పి అనేది తరచుగా పనిచేసే మహిళల్లో ఒక సాధారణ సమస్య, అయితే, ఎక్కువ శాతం మంది మహిళలు నడుం నొప్పిని ఆదిలోనే నివారించకుండా.. నొప్పి శాతం పెరిగిన తరువాత జాగ్రత్తలు పాటిస్తుంటారని ఇటీవల పరిశోధనలో తేలింది. అయితే, కాల్షియం, విటమిన్ డి, నిద్ర లేకపోవడం, ఎముకలపై ప్రభావం చూపేలా నిద్రపోవడం వంటివి నడుం నొప్పికి కారణాలని వైద్యులు చెబుతున్నారు. అయితే, నడుం నొప్పే కదా..! అని ఉపేక్షించకుండా.. నొప్పి ప్రాథమిక స్థాయిలోనే ఉన్నప్పుడు నివారిస్తే ఎంతో మేలంటున్నారు వైద్యులు. 1. ఈ అలవాట్లు మానుకోవాల్సిందే..ఎక్కువ సమయం కూర్చోవడం, అలాగే, చాలాసేపు నిలబడి లేదా చెడు భంగిమలో పడుకోవడం వంటి అలవాట్లు వెన్నెముకలో ఒత్తిడికి దారితీస్తుంది.క్కువ బాధను కలుగచేస్తుంది. ఇందకు కారణం రక్త ప్రసరణ చేసే అవయవాలపై ఆ అలవాటు ప్రభావం చూపడమే. రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోతే నడుం నొప్పితోపాటు.. ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు అంటున్నారు. నిలబడి ఉండగా, మీరు మీ భుజాలను వేలాడదీయడం లేదా వంపు తిరగడం వంటి చర్యలను తప్పకుండా పాటించాలి. నడుం నొప్పితో బాధపడుతున్న వారు ఎర్గోనామికల్ కుర్చీలో నేరుగా కూర్చోవడం అలాగే.. పనిలో ఎక్కువ సమయం నిమగ్నం కావడాన్ని నివారించాలంటున్నారు వైద్యులు. 2. చల్లచల్లగా..నొప్పిని, వాపును తగ్గించడంలో ఐస్ను మించింది మరోటి లేదు. అందుకే కొన్ని ఐస్ ముక్కల్ని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి.. దాన్ని టవల్లో మూటకట్టాలి. దీంతో నొప్పి ఉన్న ప్రదేశంలో కనీసం పదిహేను నిమిషాల పాటు ఉంచాలి. ఇలా నొప్పి తగ్గేంత వరకూ అరగంటకోసారి చేస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల చాలా హాయిగా అనిపిస్తుంది. 3. బరువులు ఎత్తడం..మిమ్మల్ని ఇప్పటికే నడుం నొప్పి ఎక్కువగా బాధిస్తున్నట్లయితే.

ఏదైనా భారీ బరువులను ఎత్తకపోవడమే మంచిది. ఉ దాః -భారీ బకెట్లు, పిల్లలను ఎత్తుకోవడం, వెన్నెముకపై ప్రభావం చూపేలా భారీ బరువులను ఎత్తడం వంటివి మంచిది కాదని చెబుతున్నారు పరిశోధకులు. 4. ఎక్కువగా ఇవి తీసుకోండి..మీరు ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో తగినంత కాల్షియం ఉందా..? లేదా..? అన్నది ఒక్కసారి పరిశీలించండి. మీ ఆహారంలో విటమిన్ - డి పూర్తిగా ఉండేలా చూడండి. కాల్షియం కోసం చేప, గుడ్డు, విటమిన్ డి తీసుకోవడం కోసం పాలు, పెరుగు, ఆకుపచ్చ ఆకు కూరలు తీసుకోండి. మీ వెన్నెముకను బలోపేతం చేయడానికి మీ ఉదర కండరాలను బలపరచండి. ఇది మీరు ఉత్సాహంగా పనిచేసేందుకు సహాయపడుతుంది. 5. ఇంకా..నడుం నొప్పిని తగ్గించుకోవడానికి సహజసిద్ధమైన పద్ధతులతో పాటు శరీరంపై తక్కువ తీవ్రతను చూపే యోగా, ఈత.. వంటి సులభమైన వ్యాయామాలను చేయడం మంచిది. వారానికి కనీసం మూడు గంటల పాటు ఈ రకమైన వ్యాయామాలు చేయడం వల్ల నడుంనొప్పిని 20 శాతం వరకు తగ్గించుకోవచ్చని ఓ అధ్యయనంలో వెల్లడైంది.చూశారుగా.. నడుంనొప్పిని సహజసిద్ధంగా తగ్గించుకునేందుకు ఎలాంటి మార్గాలున్నాయో. మరి మీకెప్పుడైనా నడుంనొప్పి వేధిస్తున్నట్లయితే వీటిని పాటించి నొప్పి నుంచి ఉపశమనం పొందండి..!

# సినిమా

# జపాన్ అభిమానుల కోరిక నెరవేరింది



ప్రభాస్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' రెండు భాగాల్ని కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఇండియాలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఈ నెల 12న జపాన్ ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే జపాన్‌లో సందడి చేస్తూ.. అక్కడి అభిమానులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా జపాన్ అభిమానుల కోరిక ఇప్పుడు నెరవేరిందంటూ ఆయనకు ఓ లేఖ రాశారు రాజమౌళి. దీన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు ప్రభాస్. "జపాన్‌లో అభిమానులకు నువ్వంటే ఎంత ఇష్టమో ఇప్పటికే నీకు అర్థమై ఉంటుంది. నీకు వారి అభిమానం చూసి ఆనందబాష్పాలు వస్తాయని నాకు తెలుసు. నేను జపాన్‌కి నాలుగు సార్లు వెళ్లాను. వెళ్లిన ప్రతిసారీ అందరూ నన్ను 'ప్రభాస్ ఎప్పుడు వస్తారు?' అని ఒక్కటే ప్రశ్న అడిగేవారు. ఇన్ని రోజులకు నా బాహుబలి అక్కడ సందడి చేస్తున్నాడు. జపాన్‌లోని మా అభిమానుందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నా" అంటూ ఆ లేఖలో రాసుకొచ్చారు రాజమౌళి. ప్రస్తుతం ఈ లెటర్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది.


# పవర్ లిఫ్టింగ్‌లో మెడల్స్ సాధించిన నటి ప్రగతి




క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ప్రగతి. కొంత కాలం సినిమాలకు విరామం ప్రకటించిన ఆమె జిమ్‌లో కసరత్తులు చేస్తూ కనిపించారు. ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ సాధన చేయడమే కాదు, దేశ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలోనూ అదరగొట్టారు. టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాజా గేమ్స్‌లో ఓవరాల్‌గా సిల్వర్ మెడల్ సాధించగా, డెడ్ లిఫ్ట్‌నకు గోల్డ్ మెడల్ దక్కింది. ఇక బెంచ్, స్క్వాట్ లిఫ్టింగ్‌లో మరో రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ప్రగతి తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆమెను అభినందిస్తూ పలువురు శుభాకాంక్షలు చెబుతున్నారు. 49ఏళ్ల ప్రగతి వెండితెరపై ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో మెరిశారు. భార్యగా, తల్లిగా, సోదరిగా ఎన్నో చిత్రాల్లో సహాయపాత్రల్లో మెప్పించారు. ఏపీలోని నెల్లూరు జిల్లా ఉలవపాడులో జన్మించిన ఆమె డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. తమిళ దర్శకుడు కె.భాగ్యరాజా 'వీట్ల విశేషంగా' చిత్రంలో హీరోయిన్ అవకాశం అందుకున్నారు. ఆ తర్వాత తమిళ, మలయాళ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇక తెలుగు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణించారు. నటనతో పాటు ఫిట్‌నెస్‌కూ ప్రగతి ప్రాధాన్యమిచ్చేవారు. జిమ్‌లో కసరత్తులు చేయడం మొదలు పెట్టిన ఆమె, నెమ్మదిగా పవర్ లిఫ్టింగ్‌వైపు వెళ్లారు. ఈ ఏడాది హైదరాబాద్ జిల్లా స్థాయి, తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ గెల్చుకున్న ప్రగతి, కేరళలో జరిగిన నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లోనూ బంగారు పతకం సొంతం చేసుకున్నారు. 2023లో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించిన ప్రగతి.. గత రెండేళ్లుగా హైదరాబాద్, తెలంగాణ, ఏపీతో పాటు జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్‌లో వరుసగా గోల్డ్ మెడల్స్ గెల్చుకుంటూ సత్తా చాటారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మెరిశారు.

# 'అఖండ 2' వాయిదా.. 'ది రాజాసాబ్'పై రూమర్స్.. స్పందించిన నిర్మాత

బాలకృష్ణ హీరోగా నటించిన 'అఖండ 2' విడుదల చివరి క్షణంలో వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితి తనను బాధించిందంటూ నిర్మాత విశ్వ ప్రసాద్ తాజాగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తాను నిర్మిస్తున్న 'ది రాజాసాబ్' (The Rajasaab) రిలీజ్‌పై వచ్చిన రూమర్స్‌పైనా ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. "విడుదలకు సిద్ధమైన సినిమాలు కొన్ని గంటల ముందు వాయిదా పడుతుండటం దురదృష్టకరం. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు.. ఇలా ఎంతోమందిపై అది ప్రభావం చూపుతుంది. థర్డ్ పార్టీలు చివరి క్షణంలో సినిమా విడుదలకు అంతరాయం కలిగించకుండా చట్టపరమైన మార్గదర్శకాలు రూపొందించడం చాలా ముఖ్యం. 'ది రాజాసాబ్' రిలీజ్‌పై రూమర్స్ వచ్చాయి. ఈ సినిమా కోసం సేకరించిన పెట్టుబడులను మేం క్లియర్ చేశాం. వడ్డీని కూడా త్వరలోనే చెల్లిస్తాం. 'అఖండ 2'తోపాటు డిసెంబరులో విడుదల కానున్న చిత్రాలు, 2026 సంక్రాంతికి రానున్న 'ది రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి', 'జన నాయగన్', 'పరాశక్తి' తదితర సినిమాల కోసం ఎదురుచూస్తున్నా. అన్నీ విజయాలు అందుకోవాలని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రమే 'ది రాజాసాబ్'. ఈ మూవీ జనవరి 9న విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా బోయపాటి తెరకెక్కించిన 'అఖండ 2' ఈ నెల 5న విడుదల కావాల్సి ఉండగా.. ఆర్థిక పరమైన సమస్యల కారణంగా వాయిదా పడింది. ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట–గోపి ఆచంట నిర్మించారు. త్వరలోనే మరో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



# మలయాళ దర్శకుడితో సూర్య మూవీ.. ప్రారంభోత్సవ ఫొటోలు వైరల్

ఇప్పటికే రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న సూర్య మరో సినిమాని పట్టాలెక్కించారు. #సూర్య47 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ డైరెక్షన్‌లో సూర్య నటించనుండటం విశేషం. ఈ సినిమాలో నజ్రియా (Nazriya Nazim) హీరోయిన్. 'ప్రేమలు' ఫేమ్ నస్లేన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. 'రోమాంచమ్'తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని సొంతం చేసుకున్న జీతూ మాధవన్.. గతేడాది 'ఆవేశం'తో మరో హిట్ అందుకున్నారు. దీంతో, ఈ కొత్త మూవీపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం సూర్య నటిస్తున్న 'కరప్పు' విడుదలకు సిద్ధమవుతోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో త్రిష హీరోయిన్. మరోవైపు, తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య నటిస్తున్నారు. ఇది సూర్యకు 46వ సినిమా.



# మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాలి: దగ్గుబాటి రానా

మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాల్సిందేనని నటుడు రానా దగ్గుబాటి అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని పేర్కొన్నారు. ముంబయిలో ఒక ఈవెంట్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రొడక్ట్ క్వాలిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే దేనికైనా తాను ప్రచారం చేస్తానని మరో ప్రశ్నకు బదులిచ్చారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. అందులో రానా కూడా ఉన్నారు. సీఐడీ సిట్ విచారణకు ఆయన నవంబరులో హాజరయ్యారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్నాకే ప్రచారం చేసినట్లు విచారణ అనంతరం మీడియాకు తెలిపారు. ఈ పరిణామాలనుద్దేశించి ముంబయి ఈవెంట్‌లో ప్రశ్నించగా.. రానా రియాక్ట్ అయ్యారు. నిర్మాతగానూ రానా బిజీగా ఉన్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా ఆయన నిర్మించిన 'కాంత' నవంబరులో విడుదలైంది. అందులో ఓ కీలక పాత్ర కూడా పోషించారు. మరోవైపు, శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న 'పరాశక్తి'లో కీలక రోల్ ప్లే చేశారు. ఈ మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# ఆమిర్- లోకేశ్ మూవీ రద్దు అయినట్లు రూమర్స్.. స్పందించిన నటుడు

బాలీవుడ్ హీరో ఆమిర్‌ఖాన్ కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఓ సినిమా ఖరారైన సంగతి తెలిసిందే. కానీ, ఈ కాంబోలో సినిమా రద్దు అయినట్లు ఇటీవల రూమర్స్ వచ్చాయి. అదే కథను మరో నటుడితో తెరకెక్కించేందుకు లోకేశ్ సన్నాహాలు చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో వాటిపై ఆమిర్ స్పందించారు. తన తదుపరి సినిమా లోకేశ్‌తోనే అని స్పష్టం చేశారు. లోకేశ్ ఇటీవల తనతో ఫోన్‌లో మాట్లాడారని, త్వరలో ముంబయి వచ్చి పూర్తి స్క్రిప్ట్ వినిపిస్తానని చెప్పారని తెలిపారు. ఏడాదికో సినిమా చేసేందుకు ప్రయత్నిస్తున్నానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందుకే.. సమంత పక్కన కూర్చోవాలంటే సిగ్గేసింది: శోభారాజు తన వ్యక్తిగత జీవితంపై ఎదురైన ప్రశ్నలపైనా ఆమిర్ రియాక్ట్ అయ్యారు. తన మాజీ భార్యలు రీనా, కిరణ్ రావులను కొనియాడారు. వారిద్దరూ మంచి వ్యక్తులని, తామంతా ఒకే కుటుంబంలా ఉంటామని పేర్కొన్నారు. తాను 60 ఏళ్ల వయసులో మళ్లీ ప్రేమలో పడతానని అనుకోలేదని, అలాంటి పరిస్థితుల్లో గౌరీ స్ప్రాట్ లాంటి వ్యక్తి పరిచయమవ్వడం అదృష్టమన్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'కూలీ'లో ఆమిర్ నటించిన విషయం విదితమే. రజనీకాంత్– కమల్‌హాసన్‌లతో లోకేశ్ మల్టీస్టారర్ ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. మరోవైపు, 'ఖైదీ 2'ని ఎప్పుడో ప్రకటించారు. దీంతో, 'కూలీ' తర్వాత లోకేశ్ ఏ సినిమాని తెరకెక్కిస్తారోనన్న ప్రశ్నకు తాజాగా సమాధానం లభించింది. ఆమిర్‌తో సినిమా పవర్‌ఫుల్ యాక్షన్‌తో ఉంటుందని లోకేశ్ కొన్ని నెలల క్రితం తెలిపారు. అది కొన్నాళ్ల క్రితమే రాసిన కథ అని చెప్పారు. నటుడిగానూ లోకేశ్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఆయన హీరోగా తెరకెక్కుతున్న తొలి చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. ఈ చిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు.



# 'వన్ కంట్రీ - మెనీ సినిమాస్'.. గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ – మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయాల కల్పనపై చర్చించనున్నారు.



# కస్టమ్స్ సుంకాలనూ సరళీకరిస్తాం

దిల్లీ: జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆదాయపు పన్ను రేట్ల కోత అనంతరం మరో కీలక సంస్కరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కస్టమ్స్ సుంకాలను కూడా సరళీకరించనుంది. తమ ప్రభుత్వ తదుపరి అజెండా అదేనని ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 'కస్టమ్స్‌లో విస్తృత మార్పులు అవసరం. కస్టమ్స్ నిబంధనలను పాటించడాన్ని ఒక భారంగా ప్రజలు భావించకూడదంటే.. దాన్ని సరళీకరించాలి. మరింత పారదర్శకతనూ తీసుకురావాల'ని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా.. రాబోయే బడ్జెట్లో కస్టమ్స్ సరళీకరణపై ఒక ప్రకటన వెలువడొచ్చు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ప్రజల చేతిలో మరింత నగదు ఉండేలా చూడటం ద్వారా వినియోగాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌టీ, ఆదాయపు పన్ను రేట్లను ప్రభుత్వం తగ్గించిన సంగతి తెలిసిందే. 'గత రెండేళ్లుగా కస్టమ్స్ సుంకాలను తగ్గించుకుంటూ వస్తున్నాం. అయితే కొన్ని వస్తువుల విషయంలో సుంకాలు కాస్త ఎక్కువగా ఉన్నాయని మేం అనుకుంటున్నాం. వాటిని కూడా తగ్గిస్తాం. ఇప్పుడు నా ముందున్న అతిపెద్ద పని అదే' అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధి 7 శాతం లేదా అంతకుమించి నమోదు కావొచ్చనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.



# బయోకాన్‌లో బయోకాన్ బయోలాజిక్స్ విలీనం




బయోకాన్ బయోలాజిక్స్‌ను విలీనం చేసుకుంటున్నట్లు బయోటెక్నాలజీ దిగ్గజ సంస్థ బయోకాన్ తెలిపింది. ప్రతిపాదిత విలీన ప్రక్రియలో భాగంగా బయోకాన్ బయోలాజిక్స్‌లో సీరమ్ ఇన్‌స్టిట్యూట్ లైఫ్ సైన్సెస్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 2, యాక్టివ్ పైన్ ఎల్ఎల్‌పీకి చెందిన వాటాను బయోకాన్ కొనుగోలు చేయనుంది. బయోకాన్ బయోలాజిక్స్ విలువను 5.5 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.50,000 కోట్లు) పరిగణించి షేర్ల స్వాప్ ద్వారా ఈ వాటా కొనుగోలును పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు బయోకాన్ తెలిపింది. షేర్ల మార్పిడి నిష్పత్తి కింద ప్రతి 100 బయోకాన్ బయోలాజిక్స్ షేర్లకుగాను 70.28 బయోకాన్ షేర్లను రూ.405.78 ధర వద్ద జారీ చేయనున్నట్లు పేర్కొంది.

అలాగే బయోకాన్ బయోలాజిక్స్‌లో మైలాన్ ఇంక్ వద్ద ఉన్న మిగతా వాటాను కూడా 815 మి. డాలర్లతో (సుమారు రూ.7,300 కోట్లు) కొనుగోలు చేయనుంది. ఇందులో 400 మి.డాలర్లను (సుమారు రూ.3,600 కోట్లు) నగదు రూపేణా, 415 మి.డాలర్ల (రూ.3,700 కోట్లు)ను షేర్ల స్వాప్ ద్వారా మైలాన్‌కు చెల్లించనున్నట్లు బయోకాన్ తెలిపింది. ఈ విలీన ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు కిరణ్ మజుందార్‌షా నేతృత్వంలో గవర్నెన్స్ కౌన్సిల్‌తో పాటు, బయోకాన్ బయోలాజిక్స్ సీఈఓ, ఎండీ శ్రీహాస్ తాంబేనేతృత్వంలో ట్రాన్సిషన్, ఇంటిగ్రేషన్ మేనేజ్‌మెంట్ కమిటీని బయోకాన్ ఏర్పాటు చేస్తోంది. ఆదాయపరంగా ప్రపంచంలోని అతిపెద్ద 5 బయోసిమిలర్ సంస్థల్లో బయోకాన్ బయోలాజిక్స్ ఒకటి. బయోకాన్‌లో ఈ సంస్థ విలీనం 2026 మార్చి 31 కల్లా పూర్తయ్యే అవకాశం ఉంది. సంబంధిత అనుమతులన్నీ లభిస్తే బయోకాన్ బయోలాజిక్స్ విలీనానంతర బయోకాన్‌కు సీఈఓ, మేనేజింగ్ డైరెక్టరుగా తాంబే, ముఖ్య ఆర్థిక అధికారిగా కేదార్ ఉపాధ్యాయ్ బాధ్యతలు చేపడతారు. ప్రస్తుతం బయోకాన్‌కు సీఈఓ, ఎండీగా ఉన్న సిద్ధార్థ మిత్తల్ బయోకాన్ గ్రూపులోనే ఏదేని నాయకత్వ హోదా బాధ్యతలకు బదిలీ అవుతారని బయోకాన్ వెల్లడించింది.

## బిజినెస్

# రష్యా విపణిలోకి పతంజలి ఉత్పత్తులు

బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి గ్రూపు రష్యా విపణిలోకి అడుగుపెట్టబోతోంది. ఇందుకుగాను ఆ దేశ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఆరోగ్యం, సంరక్షణ, వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించడం, నైపుణ్య మానవ వనరుల బదిలీ, పరిశోధన సంబంధిత కార్యకలాపాలు లాంటి లక్ష్యాలు ఈ ఒప్పందంలో భాగంగా ఉన్నాయి.




ఎంఓయూపై పతంజలి గ్రూపు తరపున బాబా రామ్‌దేవ్, ఇండో-రష్యా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్, రష్యా మంత్రి సెర్గీ చెర్మిన్ సంతకాలు చేశారు. పతంజలి ఆయుర్వేద్, పతంజలి ఫుడ్స్ ద్వారా ఆయుర్వేదిక్, ఎఫ్ఎమ్‌సీజీ ఉత్పత్తులను పతంజలి గ్రూపు విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాతో ప్రారంభించి సుమారు 200 దేశాలకు పతంజలికి చెందిన వెల్‌నెస్ సేవలను విస్తరించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని రామ్‌దేవ్ తెలిపారు. ఈ ఎంఓయూ కింద భారత్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్లను రష్యాలో, రష్యా బ్రాండ్లను భారత్‌లో ప్రమోట్ చేస్తారు.

## ఈపీసీ రంగంలో 2.5 కోట్ల ఉద్యోగాలు

దేశీయ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) రంగంలో 2030 నాటికి 2.5 కోట్లకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని సీఐఈఎల్ హెచ్‌ఆర్ రూపొందించిన 'ఈపీసీ సెక్టార్ టాలెంట్ స్టడీ 2025' నివేదిక వెల్లడించింది. దేశంలో మౌలిక సదుపాయాల వృద్ధి విస్తరిస్తుండటం ఇందుకు మద్దతు ఇస్తుందని పేర్కొంది.



దేశంలో ఉద్యోగాల సృష్టిలో అత్యంత శక్తిమంతమైన రంగాల్లో ఈపీసీ కూడా ఒకటిగా నిలుస్తుందని తెలిపింది. నివేదిక ప్రకారం..2020 నుంచి ఈ రంగంలో నియామక గిరాకీ బలంగా ఉండటంతో 51 శాతం వృద్ధి నమోదైంది. దేశ ఈపీసీ రంగంలోని సంఘటిత, అసంఘటిత రంగాల్లో 8.5 కోట్ల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. ఇందులో అగ్రశ్రేణి సంస్థలు నియమించే ఈపీసీ శ్రామిక శక్తిలో సుమారు 70-80 లక్షల మంది నిపుణులు ఉన్నారు. 'దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి విస్తరిస్తున్న కొద్దీ నియామకాల్లో పెరుగుదల కొనసాగుతుంది. 2030 నాటికి ఈపీసీ రంగం 2.5 కోట్లకు పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. ప్రతి సంవత్సరం లక్షలాది మంది కార్మిక సమూహంలోకి ప్రవేశిస్తున్నందున, ఈ రంగం భారత శ్రామిక శక్తిలో గణనీయమైన వాటాను కొనసాగిస్తూనే ఉంటుంద'ని సీఐఈఎల్ హెచ్‌ఆర్ ఎండీ, సీఈఓ ఆదిత్య నారాయణ్ మిశ్రా వెల్లడించారు. 'ఈపీసీ సెక్టార్ మార్కెట్ అవుట్‌లుక్ 2025 అధ్యయనం' అనేది నిర్మాణాత్మక విధానంపై ఆధారపడి చేశారు. 2024 జులై నుంచి 2025 ఆగస్టు వరకు ప్రముఖ జాబ్ పోర్టళ్లలో 2,27,000 ఉద్యోగ పోస్టింగ్‌ల నుంచి నియామక గిరాకీ ఆధారంగా ఈ నివేదికను సీఐఈఎల్ హెచ్‌ఆర్ రూపొందించింది. కృత్రిమ మేధ (ఏఐ)తో ఈపీసీ ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని అధ్యయనం స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ సైట్లలో ఏఐ వల్ల ఇంకా సామర్థ్యం పెరుగుతుందని, ప్రణాళిక-ఇంజినీరింగ్ వర్క్‌ఫ్లోలను బలోపేతం చేస్తుందని తెలిపింది. ఏఐ.. సరఫరా చైన్ నిర్వహణను మెరుగుపరుస్తుందే కానీ శ్రామిక శక్తి గిరాకీని తగ్గించదని వివరించింది. పెద్ద పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఈపీసీ ఉద్యోగాలకు ప్రథమ శ్రేణి నగరాల నుంచే 80 శాతం గిరాకీ ఉంది. ముంబయి 23 శాతంతో అగ్ర స్థానంలో ఉండగా, దిల్లీ 22 శాతంతో రెండో స్థానంలో ఉంది. మిగిలిన 20 శాతం ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి వస్తోంది. లఖ్‌నవూ, జయపుర, కోయంబత్తూర్, విశాఖపట్నంలో ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ నిర్వహణ, ఫీల్డ్ ఆపరేషన్స్ ఉద్యోగాలకు గిరాకీ బాగా ఉంది. రోడ్లు, రహదారుల విభాగంలో అత్యధికంగా 26 శాతం నియామక గిరాకీ ఉంది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో 15 శాతం, రెన్యువబుల్స్‌లో 14 శాతం గిరాకీ కనిపించింది.

# అప్పుడు స్పెషలిస్ట్ కోచ్ కావాలన్నారు: ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్‌పై గంభీర్ అసహనం

దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ వైట్‌వాష్‌కు గురైన భారత్ వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. దీంతో గత కొన్నిరోజులుగా ఎదుర్కొంటున్న విమర్శలకు సంబంధించి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు భారీ ఊరట లభించినట్లైంది. టెస్టు సిరీస్ ఓటమి తర్వాత గంభీర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఒకదశలో అతడిని పక్కన పెట్టాలనే డిమాండ్లూ వినిపించాయి. తొలి టెస్టులో విజయం సాధించే అవకాశం గంభీర్ వల్లే చేజారిందన్నవారూ లేకపోలేదు. ఇప్పుడు ఆ ప్రశ్నలకు గంభీర్ సమాధానం ఇచ్చాడు. తొలి టెస్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ బ్యాటింగ్ చేయలేకపోవడం వల్లే తాము ఓడిపోయామని.. ఈ విషయాన్ని ఎవరూ ప్రస్తావించలేదని వ్యాఖ్యానించాడు. "ఫలితాలు అనుకున్న విధంగా రానప్పుడు బయట చాలా చర్చ జరుగుతుంది. అందులో ఎలాంటి అనుమానం లేదు. కానీ, నాకు ఆశ్చర్యం కలిగించే విషయం ఏంటంటే.. ఏ మీడియాలోనూ, ఎవరూ కూడా మేం తొలి టెస్టులో ఎలా ఓడిపోయామనే విషయాన్ని మాత్రం రాయ లేదు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా రెండు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ మ్యాచ్‌లో అదే వ్యత్యాసం కనిపించింది. కానీ, నాకు ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో ఓటమికి సాకులు చెప్పడం రాదు. అలాగని మీరు నిజాలను ప్రపంచానికి తెలియజేయవద్దని అర్థం కాదు" అని గంభీర్ తెలిపాడు. "జట్టు మార్పు దశలో ఉన్నప్పుడు, సారథే మ్యాచ్‌కు అందుబాటులో లేనప్పుడు ఇలాంటివన్నీ ఎదురవుతాయి. గిల్ అప్పటికే అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కానీ, అతడి సేవలు జట్టుకు అందుబాటులో లేకుండాపోయాయి. కానీ, ఎవరూ దీని గురించి మాట్లాడలేదు. అందరూ పిచ్ గురించి మాట్లాడారు. క్రికెట్ గురించి తెలియని వారూ వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమాని ఒకరు ఏకంగా కోచింగ్ వ్యవస్థనే విభజించాలని మాట్లాడారు. ఎవరైనా సరే తమ పరిధిలో ఉండటం ముఖ్యం" అని గంభీర్ ఘాటుగా స్పందించాడు. రెండో టెస్టులో భారత్ ఓటమి అనంతరం దిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ కోచింగ్ సిబ్బందిపై విమర్శలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. టీమ్ఇండియా టెస్టు జట్టుకు స్పెషలిస్ట్ కోచ్‌ఉండటంపై బీసీసీఐ ఆలోచన చేయాలన్నట్లుగా పేర్కొన్నారు.



## ఎలాంటి దురుద్దేశంతో ఆ కామెంట్ చేయలేదు: దక్షిణాఫ్రికా కోచ్

గువాహటిలో భారత్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా దక్షిణాఫ్రికా కోచ్ షుక్రి కాన్రాడ్ (Shukri Conrad) 'గ్రోవెల్' (సాష్టాంగపడటం) అనే పదం వాడటం టీమ్ఇండియా అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. అయితే, తాను ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని భారత్‌తో వన్డే సిరీస్ (IND vs SA) ముగిసిన అనంతరం షుక్రి వివరణ ఇచ్చాడు. ఆ పదాలను ఉపయోగించినందుకు చింతిస్తున్నట్లు పేర్కొన్నాడు. 'ఎలాంటి దురుద్దేశంతో ఆ కామెంట్ చేయలేదు. ఎవరిని కించపర్చాలనేది నా లక్ష్యం కాదు. నేను తెలివిగా వ్యవహరించి మంచి పదం ఎంచుకోవాల్సింది. భారత ఆటగాళ్లు ఎక్కువ సమయం ఫీల్డింగ్ కోసం మైదానంలో గడపాలన్నది నా ఉద్దేశ్యం. కానీ, ప్రజలు దీనిని తప్పుగా అర్థం చేసుకున్నారు. భవిష్యత్‌లో నా భాష విషయంలో జాగ్రత్తగా ఉంటాను. ఎందుకంటే ప్రతిదానికీ ఏదొక సందర్భం ముడిపడి ఉంటుంది. నా వ్యాఖ్యలతో వన్డే సిరీస్ ఆసక్తికరంగా మారింది. అంతేకాదు భారత్ సిరీస్‌ను సొంతం చేసుకోవడంతో టీ20 సిరీస్ మరింత ఆసక్తికరంగా మారుతుంది' అని షుక్రి వివరించాడు. అప్పుడు స్పెషలిస్ట్ కోచ్ కావాలన్నారు: ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్‌పై గంభీర్ అసహనం భారత్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా వైట్‌వాష్ చేసిన సంగతి తెలిసిందే. గువాహటిలో జరిగిన రెండో మ్యాచ్‌లో సఫారీలు భారీ విజయం సాధించారు. ఫాలో ఆన్ ఇవ్వకుండానే బ్యాటింగ్ చేయడంపై విలేకర్ల సమావేశంలో కోచ్ షుక్రి స్పందించాడు. భారత ఆటగాళ్లను ఎక్కువ సమయం మైదానంలోనే ఉండేలా చేయాలని భావించామని.. వారు మ్యాచ్ విజయం కోసం చివరి వరకూ వెంపర్లాడేలా ఉండేలా చేసేందుకే ఇన్నింగ్స్‌ను త్వరగా డిక్లేర్డ్ చేయలేదని వ్యాఖ్యానించాడు. అప్పుడు ఆ వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ఈ వ్యాఖ్యలపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. విజయం కోసం ఆడటంలో తప్పులేదని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని తెలిపాడు. ఇప్పుడు వన్డే సిరీస్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంతో షుక్రికి భారత్ సరైన గుణపాఠం చెప్పిందని సోషల్ మీడియా వేదికగా అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.




## క్రీడలు

# ఆల్‌రౌండర్‌గా హర్షిత్ రాణా..!

టీమ్ఇండియా యువ పేసర్ హర్షిత్ రాణా రానున్న రోజుల్లో బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా మారే అవకాశముంది. అతడిని ఆల్‌రౌండర్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని భారత హెడ్ కోచ్ గంభీర్ వెల్లడించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌లో ప్రభావం చూపించే సత్తా అతడికి ఉందని విశ్వాసం వ్యక్తం చేశాడు. వైజాగ్‌లో సౌతాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో భారత్ విజయం సాధించిన అనంతరం గంభీర్ విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. తక్కువ అనుభవం ఉన్నప్పటికీ పేసర్లు హర్షిత్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ బాగా రాణిస్తున్నారని ప్రశంసించాడు. 'సరైన బ్యాలెన్సింగ్ జట్టును నిర్మించడంపై ఫోకస్ పెట్టాం. అందుకే హర్షిత్ లాంటి వ్యక్తిని ఆల్‌రౌండర్‌గా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నాం. అతడు ఎనిమిదో స్థానంలో రాణించగలడు. ఆ విధంగా మనం సమతుల్యమైన జట్టును కనుగొనాలి. ఎందుకంటే భవిష్యత్‌లో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లినప్పుడు మనకు ముగ్గురు సరైన సీమర్‌లు అవసరం అవుతారు. హర్షిత్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా కొనసాగించగలిగితే.. అది మాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది. అయితే, అతడు ఆల్‌రౌండర్‌గా మారడానికి ఇంకా చాలా రోజులు పడుతుందని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో ప్రసిద్ధ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణించారు. వీరికి పెద్దగా అనుభవం లేదు. ముఖ్యంగా వన్డేల్లో. వీరు కనీసం 15 వన్డేలు కూడా ఆడలేదు. కానీ, అద్భుతమైన ప్రదర్శన చేశారు' అని గంభీర్ వివరించాడు. గత నెలలో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ రెండో మ్యాచ్‌లో హర్షిత్ 33 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. అడిలైడ్‌లో ఆసీస్‌తో రెండో వన్డేలో 18 బంతుల్లో 24 రన్స్ చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో హర్షిత్ 14 మ్యాచ్‌ల్లో 31.18 సగటుతో 499 రన్స్ చేశాడు. ఇందులో ఓ సెంచరీ, రెండు అర్ధ శతకాలున్నాయి. 2023 దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ తరపున ఆడిన ఈ కుర్రాడు.. నార్త్ ఈస్ట్ జోన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో (122; 86 బంతుల్లో 12 ఫోర్లు, 9 సిక్సలు) చెలరేగాడు.




# యాషెస్ సిరీస్.. ఆస్ట్రేలియాకు వరుసగా రెండో విజయం

సొంతగడ్డపై జరుగుతున్న యాషెస్ 2025 సిరీస్‌లో ఆస్ట్రేలియా అదరగొడుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తో సత్తాచాటి వరుసగా రెండో విజయం సాధించింది. గబ్బా వేదికగా జరిగిన రెండో టెస్టులో కంగారూలు 8 వికెట్ల తేడాతో ఇంగ్లిష్ జట్టును మట్టికరిపించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో 134/6తో నాలుగో రోజు, ఆదివారం ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. 241 పరుగులకు ఆలౌటైంది. బెన్ స్టోక్స్ (50), విల్ జాక్స్ (41) ఏడో వికెట్‌కు 96 పరుగులు జోడించారు. నీసర్ (5/42) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. స్టార్క్ 2, బోలాండ్, డగెట్ ఒక వికెట్ తీశారు. 65 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 10 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్టీవ్ స్మిత్ (23★; 9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్ (22), జేక్ వెదర్‌రాల్డ్ (17★) రన్స్ చేశారు.



ఎలాంటి దురుద్దేశంతో ఆ కామెంట్ చేయలేదు: దక్షిణాఫ్రికా కోచ్తొ లి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 334 ఆలౌట్ అయింది. జో రూట్ (138), జాక్ క్రాలీ (76) మాత్రమే పెద్ద స్కోర్లు చేశారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆసీస్ బ్యాటర్లలో జేక్ వెదర్‌రాల్డ్ (72), లబుషేన్ (65), స్టీవ్ స్మిత్ (61), కామెరూన్ గ్రీన్ (45), అలెక్స్ కేరీ (63), మిచెల్ స్టార్క్ (77) సమష్టిగా రాణించడంతో 511 పరుగులు చేసింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలకు 177 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో మూడో మ్యాచ్ డిసెంబరు 17 నుంచి అడిలైడ్‌లో మొదలుకానుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.